

RNI NO. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY
నిజం మా విజన్
తెలుగు దినపత్రిక

17 వ వసంతంలోకి దిగ్విజయంగా..



**అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను...**

తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణ పత్రిక"కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు :8341110143 - 8919586239



కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 200 | ఎడిటర్ : బి. వెంకటేశం | శుక్రవారం,అక్టోబర్,25,2024 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-


## కాళేశ్వరం ఆలోచన
# కేసీఆర్‌దే..!

- సీఎం సమీక్షకు పిలిచే వరకు మాకేం తెలియదు
- లొకేషన్ ఆధారంగా డీపీఆర్ లో మార్పులు...



- కమిషన్ ఎదుట ఈఎన్సీ నల్లా వెంకటేశ్వర్లు - నిరాధార వ్యాఖ్యలు చేయొద్దన్న కమిషన్ - డీపీఆర్ తయారీపైనే ప్రశ్నల వర్షం

**హైదరాబాద్,అక్టోబర్ 24:** కాళేశ్వరం ప్రాజెక్టు డీపీఆర్ పై ఈఎన్సీ నల్లా వెంకటేశ్వర్లు కమిషన్ ప్రశ్నించింది. నిజాలు మాత్రమే చెప్పాలని, డాక్యుమెంట్లను ఆధారంగా చూపాలని హెచ్చరిస్తూ ప్రశ్నల వర్షం కురిపించింది. కమిషన్ ముందు నిరాధార వ్యాఖ్యలు చేస్తే చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించింది. కాళేశ్వరం డీపీఆర్ తయారీ నిర్ణయం ఎవరు ఎప్పుడు తీసుకున్నారని అడగగా.. 2016లో అప్పటి ముఖ్యమంత్రి రివ్యూ ఏర్పాటు చేశారని, ఆయన ఆధ్వర్యంలో నిర్ణయం జరిగిందని చెప్పారు. కాళేశ్వరం ఆలోచన గత ముఖ్యమంత్రి కేసీఆర్ దేనని చెప్పారు. ఆయన రివ్యూకు పిలిచే వరకు తమకు ఎలాంటి సమాచారం లేదన్నారు. కేంద్ర జలవనరుల సంఘం ఆమోదం తర్వాత మార్పులు జరిగాయా.. అని ప్రశ్నించగా. సైట్ కండిషన్ ఆధారంగా మార్పులు జరిగాయని వివరించారు. ఎవరు మోడిఫికేషన్ చేశారన్న కమిషన్ ప్రశ్నకు.. హై పవర్ కమిటీ ఆదేశాల మేరకు చేశామని చెప్పారు. మూడు బ్యారేజీల నిర్మాణ స్థలాన్ని వ్యాప్కోస్ సూచించిందన్నారు. ప్రభుత్వం, అధికారుల ప్రమేయం లేకుండానే వ్యాప్కోస్ ఎలా సూచిస్తుందని కమిషన్ ప్రశ్నించిందికాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో లోపాలున్నాయని తాము ముందే గుర్తించామని ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ (ఓఅండ్ఎం) ఈఎన్సీ బి.నాగేందర్ రావు తెలిపారు. ఆ లోపాల గురించి మూడు బ్యారేజీల పర్యవేక్షణ బాధ్యతలు చూస్తున్న రామగుండం ఈఎన్సీకి తెలియజేశామని చెప్పారు. ఈ మేరకు కాళేశ్వరం కమిషన్ కు వెల్లడించారు. కాళేశ్వరంలో జరిగిన అవకతవకలపై ఓపెన్? కోర్టు విచారణ జరుపుతున్న జ్యుడీషియల్ కమిషన్..బుధవారం ఓఅండ్ఎం ఈఎన్సీ నాగేందర్‌రావు, క్వాలిటీ కంట్రోల్ రిటైర్డ్ సీఈ అజయ్ కుమార్, ఎస్ఈ సర్దార్ ఓంకార్ సింగ్ ను విచారించింది. మేడిగడ్డ సహా ఇతర బ్యారేజీలు, ప్రాజెక్టుల ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ బాధ్యత ఫీల్డ్ ఈఎన్సీలు/సీఈలదేనని నాగేందర్ రావు తెలిపారు. "మూడు బ్యారేజీలను పర్యవేక్షించే రామగుండం ఈఎన్సీ వాటిల్లోని లోపాలను ఏనాడూ ఓఅండ్ఎం విభాగం దృష్టికి తేలేదు. మా విభాగంఅధికారులే బ్యారేజీలను పరిశీలించి సమస్యలు ఉన్నట్టు గుర్తించారు. ఇన్‌స్పెక్షన్‌నోట్స్‌కూడా రామగుండం ఈఎన్సీకి అందజేశాం.

## తీవ్ర తుపానుగా మారిన దానా..




**హైదరాబాద్,అక్టోబర్,24, తెలంగాణ పత్రిక:** వాయువ్య బంగాళాఖాతంలో దానా తీవ్ర తుపానుగా మారింది. గడిచిన 6 గంటల్లో గంటకు 12 కిలోమీటర్ల వేగంతో కదులుతోంది. పరదీప్‌కు 260 కిలోమీటర్లు, ధమ్రాకు 290 కిలోమీటర్ల దూరంలో తీవ్ర తుపాను కేంద్రీ కృతమైంది. అర్ధరాత్రి నుంచి రేపు తెల్లవారు జాము లోపు తీరం దాటే అవకాశం ఉంది. ధమ్రా సమీపంలో తీరం దాటే అవకాశముందని వాతావర ణశాఖ తెలిపింది. దీని ప్రభావంతో ఉత్తరాంధ్రలో వాతావరణం మేఘావృతమై ఉంది. శ్రీకాకుళం, విజ యనగరం, విశాఖ జిల్లాల్లో భారీ వర్షా లు కురుస్తాయని తెలిపింది. మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని ఏపీ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ సూచిం చింది. తీవ్రతుపాను ప్రభావంతో ని తీర ప్రాంతం వెంట ఈదురుగాలులు వీస్తున్నాయి.

## బోథ్‌లో పెద్దపులి కలకలం..

అటవీ ప్రాంత్రాన్ని జల్లడపడుతున్న సిబ్బంది



**ఆదిలాబాద్,అక్టోబర్,24, తెలంగాణ పత్రిక:** ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలంలో పెద్దపులి సంచారం కలకలం సృష్టిస్తున్నది. రెండు రోజుల క్రితం మండలంలోని చింతలబోరి గ్రామశివారులో అటవీ సిబ్బందికి కనిపించిన పులి.. మళ్లీ బుధవారం ఉదయం 6 గంటలకు చింతలగూడ పరిసరాల్లో ఓ మహిళ కంటపడింది. దీంతో భయాందోళనలకు గురైన ఆమె స్థానికులకు సమాచారమిచ్చింది. గ్రామస్థులు వెళ్లి చూడగా అది అప్పటికే పత్తి చేనులో నుంచి అటవీ ప్రాంతంలోకి వెళ్లింది. కొంతసేపటి తర్వాత కొండ ప్రాంతంలోని పొలం వద్ద కట్టేసిన ఎద్దులు పులిని చూసి తాళ్లు తెంపుకొని గ్రామానికి పరుగు తీశాయి. ఈ నేపథ్యంలో అటవీ సిబ్బంది పులి జాడను కనిపెట్టే పనిలో పడ్డారు. సుమారు 20 మంది బేస్‌క్యాంపు సిబ్బంది పులిని పట్టుకు నేందుకు అటవీ ప్రాంతాన్ని జల్లెడ పడుతున్నారు.

## ప్రభుత్వం పై నమ్మకం ఉంది




సీఎంతో భేటీ అనంతరం ఉద్యోగ జేఏసీ నేతలు

**హైదరాబాద్,అక్టోబర్,24, తెలంగాణ పత్రిక:** రేవంత్ రెడ్డి ప్రభుత్వం మా సమస్యలను పరిష్కరిస్తుందనే నమ్మకం మాకు ఉందని, బదిలీలు, సర్వీసు అంశాలను పరిష్కరిస్తామని సీఎం హామీ ఇచ్చారని తెలంగాణ ఉద్యోగ జేఏసీ ప్రతినిధులు అన్నారు. గురువారం బంజారాహిల్స్ ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ లో టీజీవో ఉద్యోగుల జేఏసీ ప్రతినిధి బృందంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం అయ్యారు. ప్రభుత్వ సలహాదారు కే.కేశవరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, జేఏసీ ప్రతినిధులు హాజరైన ఈ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి దాదాపు 3 గంటల పాటు ఉద్యోగ సంఘాలతో చర్చించారు. ఈ భేటీ అనంతరం మీడియాతో మాట్లాడిన జేఏసీ నేతలు.. తమ సమస్యలను సీఎం క్షుణ్ణంగా విన్నారని ఆర్థికేతర సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని, ఆర్థిక సంబంధమైన సమస్యలను ఆర్థిక శాఖ మంత్రితో చర్చించి నిర్ణయం వెల్లడిస్తామని చెప్పారన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా డీఏ విషయంలో ఆర్థిక మంత్రితో చర్చించి రేపు సాయంత్రం వరకు ప్రకటన చేస్తామన్నారని తెలిపారు. ట్రాన్స్‌ఫర్లు, ప్రమోషన్ల విషయంలోనూ సీఎం సానుకూలంగా స్పందించారన్నారు. మా డిమాండ్ల సాధనలో ఇది మొదటి మెట్టు అన్నారు. 317 జీవో అం శంపై ప్రస్తుతం సబ్ కమిటీ పని చేస్తున్నందునా జేఏసీ నేతలతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామని చెప్పారన్నారు. ఆర్థిక పరమైన అంశాలపై ఓ కమిటీని వేయబోతున్నట్లు చెప్పారన్నారు.

## సింగరేణి కార్మికులకు దీపావళి బోనస్..

**రూ.358 కోట్లు విడుదలకు భట్టి ఆదేశాలు**



**హైదరాబాద్,అక్టోబర్ 24, తెలంగాణ పత్రిక:** దీపావళి కానుకగా సింగరేణి కార్మికులకు బోనస్‌ను శుక్రవారమే చెల్లిస్తున్నామని తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సచివా లయంలో ప్రకటించారు. దీని కోసం సింగరేణి సంస్థ రూ.358 కోట్లను విడుదల చేయాలని సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్‌ను



ఆదేశించారు. రాష్ట్ర సచివాలయంలో సింగరేణిపై జరిగిన సమీక్షలో డిప్యూటీ సీఎం భట్టి ఆదేశాలు జారీ చేశారు. గత ఏడాది చెల్లించిన దీపావళి బోనస్ కన్నా ఇది రూ.50 కోట్లు అధికం కావడం విశేషం.

## చెల్లిపై ప్రేమతో జగన్ షేర్లు బదిలీ చేశారనేది పచ్చి అబద్ధం: షర్మిల



**హైదరాబాద్,అక్టోబర్ 24, తెలంగాణ పత్రిక:** చెల్లిపై ప్రేమతో జగన్ షేర్లు బదిలీ చేశారనేది పచ్చి అబద్ధమని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. జగన్ బెయిల్ రద్దుకు కుట్ర అనడం శతాబ్దపు పెద్ద జోక్ అని వ్యాఖ్యానించారు. ఆస్తుల వ్యవహారంలో ఆమె.. జగన్‌కు పలు ప్రశ్నలు సంధించారు. "ఆస్తులపై ప్రేమతో రక్త సంబంధం, అనుబంధాలను మార్చారు. కుటుంబ విషయాలను రోడ్డు మీదకు తీసుకువచ్చారు. అది చాలదన్నట్లు ఇప్పుడు కోర్టుల వరకు తీసుకెళ్లారు. ఆస్తులను లాక్కోవడానికి కారణంగా చెబుతున్నారు

## అమరావతి రైల్వే లైన్‌కి కేంద్ర మంత్రివర్గం ఆమోదం..



**అమరావతి,అక్టోబర్,24, తెలంగాణ పత్రిక:** అమరావతి రైల్వే లైన్‌కి కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. 57 కిలోమీటర్ల పొడవున కొత్త రైల్వే లైన్ నిర్మాణం చేపట్టనున్నట్లు ప్రకటిం చింది. రూ. 2,245 కోట్లతో రైల్వే లైన్ నిర్మాణం చేస్తుంది. ఎర్రుపాలెం నుంచి అమరావతి మీదుగా నంబూరు వరకు కొత్త లైన్‌ను కేంద్రం శ్రీకారం చుట్టింది. కొత్తగా కృష్ణ నదిపై 3 కిలో మీటర్ల మేర బ్రిడ్జి ని ర్మాణం చేపట్టనుంది. అమరావతి రైల్వే లైన్‌కి కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. 57 కిలోమీటర్ల పొడవున కొత్త రైల్వే లైన్ నిర్మాణం చేపట్టనున్నట్లు ప్రకటించింది. రూ. 2,245 కోట్లతో రైల్వే లైన్ నిర్మాణం చేస్తుంది.

## ఎంఎల్ఏ ల పార్టీ ఫిరాయింపుల కేసు విచారణ వాయిదా

**హైదరాబాద్,అక్టోబర్,24, తెలంగాణ పత్రిక:** ఎంఎల్ఏల పార్టీ ఫిరాయింపుల కేసులో సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పుపై డివిజన్ బెంచ్ లో దాఖలైన పిటిషన్ పై గురువారం హైకోర్టు విచారణ జరిపింది. కాగా వాదనలు వినిపించేందుకు అడ్వకేట్ జనరల్ గడువును కోరారు. ఈ కేసు విచారణను కోర్టు వచ్చే నెల 4వ తేదీకి వాయిదా వేసింది. తమ పార్టీ ద్వారా గెలిచిన దానం నాగేందర్, కడియం శ్రీహరి,తెల్లం వెంకట్రా వులు కాంగ్రెస్ లోకి పార్టీ ఫిరాయింపు జరిపా రని, వారిపై అనర్హత వేటు వేసేలా స్పీకర్ కు ఆదేశాలు జారీ



చేయాలని కోరుతూ బిఆర్ఎస్ ఎంఎల్ఏ పాడి కౌశిక్ రెడ్డి, కెపి. వివేకానంద హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.



## చర్చలకు ఉండే శక్తి ఇదే..

- చైనాతో గస్తీ ఒప్పందంపై రాజ్‌నాథ్ సింగ్

**న్యూఢిల్లీ,అక్టోబర్ 24:** వాస్తవాధీన రేఖ (ఎల్ఏసీ) వెంబడి గత నాలుగేళ్లుగా కొనసాగుతున్న ఉద్రిక్తతలకు ముగింపు పలుకుతూ భారత్- చైనాల మధ్య ఇటీవల కీలక గస్తీ ఒప్పందం కుదిరిన సంగతి తెలిసిందే. ఈ ఒప్పందంపై కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పందించారు. ఈ సందర్భంగా చర్చలకు ఉండే శక్తి ప్రాముఖ్యతను వివరించారు. "పరస్పర భద్రత సూత్రం ఆధారంగా ఇరుదేశాల మధ్య సరిహద్దు పరిస్థితులను పునరుద్ధరించేందుకు ఇరుదేశాల మధ్య ఒప్పందం కుదిరింది. పెట్రోలింగ్, కీలక ప్రాంతాల్లో వ్యవహరించాల్సిన తీరుపై ఒప్పందంలో స్పష్టంగా ఉంది.

## ఒక్కరోజే 70కి పైగా విమానాలకు బాంబు బెదిరింపులు..!



**న్యూఢిల్లీ,అక్టోబర్ 24:** దేశీయ సంస్థల విమానాలకు వరుసగా బాంబు బెదిరింపులు రావడం కలకలం రేపుతోంది. ఒకవైపు కేంద్రం హెచ్చరికలు చేస్తున్నప్పటికీ.. తాజాగా పదుల సంఖ్యలో విమానాలకు ఈ నకిలీ బెదిరింపులు రావడం ఆందోళన రేకెత్తిస్తోంది. గురువారం ఒక్కరోజే 70కిపైగా విమానాలకు ఈ పరిస్థితి ఎదురైనట్లు సమాచారం.

# నిర్మల్ పోలీస్.. మీ పోలీస్..

## పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలలో భాగంగా కొనసాగుతున్న ఒపెన్ హౌస్ కార్యక్రమాలు





**నిర్మల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్-24 తెలంగాణ పత్రిక:-** పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా జిల్లా కేంద్రంలోని నిర్మల్ రూరల్ పోలీస్ స్టేషన్ ఆవరణలో జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ ఆదేశాల మేరకు డిఎస్పీ గంగారెడ్డి నేతృత్వంలో గురువారం ఏర్పాటు ఒపెన్ హౌస్ కార్యక్రమంలో ప్రిన్స్ హై స్కూల్ మరియు విజయ హై స్కూల్ కు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. అందులో భాగంగా విద్యార్థిని, విద్యార్థులకు పోలీస్ శాఖలో వినియోగిస్తున్న ఆయుధాలు, బాంబు డిస్పోజల్ సామాగ్రి, పోలీస్ జాగిలాల ప్రదర్శనతో పాటు వాటి వినియోగం గురించి కూడా వివరించడం జరిగింది. అలగే షి టీమ్, ట్రాపిక్, సైబర్ క్రైమ్, ఆంటీ నార్కోటిక్ డ్రగ్ విభాగాల పని తీరుపై అవగాహన కల్పించడం జరిగింది. పోలీస్ ప్రజలకు అందిస్తున్న సేవలు, అత్యవసర సమయాలలో విద్యార్థులు వినియోగించాల్సిన డయల్-100 గురించి వివరించారు. ఈ సందర్భంగా డిఎస్పీ గంగా రెడ్డి మాట్లాడుతూ పోలీస్ అమరవీరులను స్మరించుకుంటూ చేస్తున్న ఈ కార్యక్రమాల ద్వారా పోలీస్ శాఖ పనితీరు ప్రజలకు, విద్యార్థినీ, విద్యార్థులకు తెలిసే విధంగా ప్రదర్శన చూపించడం జరుగుతుందని అన్నారు. 100 డైల్ కాల్ వ్యవస్థ మానిటరింగ్ పోలీస్ కంట్రోల్ రూం నుండి జరిగే విధానాన్ని విద్యార్థులకు వివరించారు. ఒక్కొక్క విభాగంలో సిబ్బంది చేసే విధులు, పోలీస్ స్టేషన్ లకు అందించే కమ్యూనికేషన్ సిస్టమ్ పనితీరు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ గంగారెడ్డితో పాటు నిర్మల్ గ్రామీణ ఇన్స్పెక్టర్ రామకృష్ణ, ఎస్ఐ లింబాద్రి, నిర్మల్ గ్రామీణ పోలీస్ స్టేషన్ సిబ్బంది, ఆయుధ నిపుణులు, పాఠశాలల విద్యార్థులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కు రాహుల్ ఠాక్రె శాలువాలతో ఘన సన్మానం

## -దీగ్రస్ నియోజకవర్గ రాజకీయ పరిణామాలపై నాయకులతో సమాలోచనలు
## -వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి





**వనపర్తి జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక అక్టోబర్ 24** మహారాష్ట్ర రాష్ట్రంలోని దీగ్రస్ నియోజకవర్గంలో జరగబోయే ఎమ్మెల్యే ఎన్నికల ప్రక్రియపై,అక్కటి రాజకీయ పరిస్థితులపై గురువారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో సమాలోచనలు చేశారు.దీగ్రస్ నియోజకవర్గ ఎన్నికల ఇన్చార్జిగా ఎంపికైన ఆయన గత రెండు రోజులుగా నియోజకవర్గ రాజకీయాలపై ఆరా తీస్తు పూర్తి సమాచారాన్ని సేకరిస్తున్నారు.ఈ సందర్భంగా నియోజకవర్గానికి వచ్చిన ఆయనకు మాణిక్ రావు ఠాక్రే కుమారుడు రాహుల్ ఠాక్రె శాలువాలతో సన్మానించి స్వాగతం పలికారు అనంతరం తధార్వా నియోజకవర్గం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన స్థానిక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులతో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులతో ఎన్.ఎస్.యు.ఐ అధ్యక్షులతో సమావేశమయ్యారు. రానున్న ఎమ్మెల్యే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించేందుకు పూర్తిస్థాయిలో ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎమ్మెల్యే వారికి సూచించారు.

# సోషల్ మీడియా సమావేశానికి హాజరైన నాయకులు



**చేర్యాల, అక్టోబర్ 24, (తెలంగాణ పత్రిక):** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సోషల్ మీడియా సమావేశం గురువారం గాంధీభవన్లో జరిగింది. చేర్యాల, జనగామ నుండి సోషల్ మీడియా కన్వీనర్లు సమావేశంకు హాజరయ్యారు. ఈ సందర్భంగా జనగామ సోషల్ మీడియా కన్వీనర్ దాసరి క్రాంతి, చేర్యాల మండల కన్వీనర్ అందే నానిబాబులు మాట్లాడుతూ ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఏఐసీసీ సోషల్ మీడియా, డిజిటల్ మీడియా కన్వీనర్ సుప్రియ శ్రీనేట్, రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర సోషల్ మీడియా అధ్యక్షుడు మన్నె సతీష్ కుమార్ లు హాజరు అయినట్లు తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల ముందుకు తీసుకెళ్లాలని కన్వీనర్లకు సూచించినట్లు వారు తెలిపారు. కష్టపడ్డ ప్రతి ఒక్కరిని గుర్తిస్తామని వారు అన్నారని తమ వంతు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గాంధీభవన్లో జనగామ డీసీసీ అధ్యక్షులు కొమ్మూరు ప్రతాపరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసినట్లు తెలిపారు. ఈ సమావేశానికి జనగామ కో కోఆర్డినేటర్ యాచారం పరుశురాములు, కొమురవెల్లి మండల కన్వీనర్ చింతల రమేష్, జనగామ మండల కన్వీనర్ రెడ్డబోయిన మహేష్, మహమ్మద్ నవాజ్, భూమని బాలరాజు తదితరులు హాజరయ్యారు.

# గురవయ్య మరణం పార్టీకి తీరని లోటు

## బిఆర్ఎస్ నాయకులు బెజవాడ శ్రావణ్



**నడిగూడెం అక్టోబర్ 24 (తెలంగాణ పత్రిక) :** బండారు గురవయ్య మరణం బిఆర్ఎస్ పార్టీ కి తీరని లోటు అని కోదాడ నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు బెజవాడ శ్రావణ్ అన్నారు. మండలంలోని శ్రీరంగాపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బండారు గురవయ్య ఇటీవల కాలంలో మరణించడం జరిగింది. గురవయ్య కుటుంబాన్ని పరామర్శించేందుకు కోదాడ నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు బెజవాడ శ్రావణ్ వారి స్వగృహానికి విచ్చేసి ఆయన కుటుంబాన్ని పరామర్శించి 20వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురవయ్య పార్టీ కోసం నిరంతరం శ్రమించేవాడని పార్టీ ఓ బలమైన కార్యకర్తను కోల్పోయిందని పార్టీలో చాలా చురుగ్గా పాల్గొనే వాడని వారి సేవలను గుర్తు చేసుకున్నారు ఆయన కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని కుటుంబ సభ్యులు మనోధైర్యాన్ని కోల్పోవద్దని వారికి ధైర్యాన్ని చెప్పి వారి పిల్లల చదువుకు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ వార్డ్ కౌన్సిలర్ బెజవాడ శిరీష బత్తుల ఉపేందర్ మాజీ సర్పంచ్ లంజపల్లి నాగేశ్వరావు వల్లాపురం బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు నూకపంగు ఈదయ్య రెడ్డిమల్ల శ్రీను సైదులు శ్రీను రాజు బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వీరారెడ్డి కాలనీలో ముంపు సమస్య పరిష్కారం,కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేకర్



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్, అక్టోబర్ 24( తెలంగాణ పత్రిక** )చిన్న వర్షం వచ్చినా వీరారెడ్డి నగర్ కాలనీ పూర్తిగా మోకాళ్లలోతు నీళ్లు నిలిచి ఉంటున్నాయి. వర్షం వచ్చినప్పుడు అల్లా ఇక్కడ కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు ఇళ్లల్లోకి నీళ్లు వస్తున్నాయి. ఈ సమస్య పరిష్కరించడానికి సుమారు పదిలక్షల రూపాయల వ్యయంతో ఒకటిన్నర అడుగుల వర్షపు నీటి పైప్లైన్ పనులను చేపట్టడం జరిగింది. కార్పొరేటర్ ఈరోజు జరుగుతున్న పనులను పర్యవేక్షించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రేటర్ బిఆర్ఎస్ నాయకులు సాయి జన్ శేకర్ వర్క్ స్పెక్టర్ విజయకుమార్ కాలనీవాసులు దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు,

# రాజకీయాల్లో ఉంటే మా భూమిని కాపాడుకోవద్దు..?

## ఇతర భూములు కబ్జా చేయడం ఇసుక దందా చేయడం అతని పని..?



జగిత్యాల గ్రామీణం అక్టోబర్ 24(తెలంగాణ పత్రిక): జగిత్యాల అర్బన్ మండలం తిప్పన్నపేట గ్రామ శివారులో మా ముగ్గురి తాతలకు కలిపి 327 సర్వే నెంబర్ లో 27 గుంటల భూమి ఉండగా ఇద్దరి వారసులు 18 గుంటల భూమిని సూర్య గ్లోబల్ స్కూల్ యజమాన్యానికి గతంలో అమ్ముకున్నారు,మిగిలిన 9 గుంటలు మా తండ్రి కి సంబంధించినది.గతంలో 327/ఇ సర్వేనెంబర్ గలఇట్టి భూమి విషయంలో మా పై కోర్టులో కేసు కూడా వేశారు, కేసు కోర్టు కొట్టి వేసింది. మాభూమి 327/ఊ లో ఉంది. ఈనెల 18వ తేదీన వెంకట్రాజం మా భూమి లోకి వచ్చి సీసీ కెమెరాలు బిగించి భూమిని చదును చేయడానికి ప్రయత్నించాడు. రాజకీయంగా నన్ను ఇబ్బందులకు గురి చేయడానికి ప్రయత్నిస్తున్నాడు రాజకీయాల్లో ఉన్నంత మాత్రాన మాభూమిని వదులుకోలేను కదా.దీనికి ఎలాంటి రాజకీయ సంబంధం లేదు మాఆస్తిని కాపాడుకునే క్రమంలో మా భూమిని అతడు చదును చేస్తుంటే అడ్డుకోవడం జరిగింది అతడు నాపై కర్రతో దాడి చేశాడు అని 1వ వాడు కౌన్సిలర్ కూసరి అనిల్ కుమార్ తెలిపారు.

**ఇతరుల భూములు కబ్జా చేయడం ఇసుక దందా అతని పని...?**

జగిత్యాల రూరల్ తిప్పన్నపేట గ్రామంలో కూసరి అనిల్ 9గుంటల స్థలంలో బండారి వెంకటరాజం చదును చేసుకున్న సమయంలో అక్కడికి వచ్చిన మాపై వేంకటరాజం అతని మనుషులతో విచక్షణ రహితంగా దాడి చేశారని మా భూమి కోసం మేము వస్తె మీరు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అనుచరులు అని దీనిని రాజకీయ రంగు పూలిమి రాజకీయంతో సంబంధంలేని వ్యక్తులను ఇందులో చేర్చి మాకు అన్యాయం చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.. బండారి వెంకటరాజం ఇసుక మాఫియా చేస్తూ అడ్డు వచ్చిన వారిపై దురుసుగా ప్రవర్తించడం ఇతరుల స్థలాలను కబ్జాలు చేయడమే పనిగా పెట్టుకున్నాడు.. మా డాక్యుమెంట్లు పూర్తిగా చూసి మాకు న్యాయం కూసరి అనిల్ కుమార్ కుటుంబ సభ్యులు కోరారు.

# పోలీస్ అమరవీరుల సంస్కరణ దినోత్సవ ఉత్సవాలు






**నస్పూర్, అక్టోబర్ 24, తెలంగాణ పత్రిక:** పోలీస్ అమరవీరుల సంస్కరణ దినోత్సవ సందర్భంగా శ్రీరాంపూర్ సి ఐ వేణు చందర్, ఎస్సై సంతోష్ ఆధ్వర్యంలో (40) మంది కృష్ణ కాలనీ ఆటో కార్మికులతో రక్తదాన కారిక్రమం జైపూర్ ఎస్ టి పి పి డిస్పెన్సరీ ఆవరణలో పోలీస్ అమరవీరుల దినోత్సవ వారోత్సవాల సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా కృష్ణ కాలనీ ఆటో నాయకులు, ఆటో కార్మికులు పాల్గొని రక్తదానం చేయడం జరిగింది. దేశ రక్షణ భద్రత కోసం, ప్రజల శాంతి భద్రతల రక్షణ కోసం, రాత్రనక పగలనక, ఎండనక వాననక, అహర్నిశలు శ్రమించి ప్రాణ త్యాగాలు చేసిన పోలీసు అమరవీరులకు జోహార్ తెలియజేస్తూ.... నస్పూర్ ఆటో యూనియన్ అధ్యక్షుడు రాగిడి రాజు మాట్లాడుతూ.. ఇలాంటి రక్తదాన శిబిరాలు నిర్వహించడం వలన ఎంతోమంది కి ప్రాణదానం చేసినట్లు అవుతుందని అన్ని దానాల కెల్లా రక్తదానం చాలా గొప్పదని యువకులందరూ ఇటువంటి సేవా కార్యక్రమంలో పాల్గొనాలని కోరినారు. ఈ కార్యక్రమంలో కృష్ణ కాలనీ ఆటో యూనియన్ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

# దళిత వాడలో డంపింగ్ యార్డ్ తొలగేదెప్పుడు



**ముస్తాబాద్,అక్టోబర్ 24 (తెలంగాణ పత్రిక)** రోజు రోజుకు పెరుగుతున్న మండలం నుంచి వచ్చే చెత్త కొన్ని టన్నుల చెత్త రోజుకు డంపింగ్ యార్డ్ కు తరలిస్తూ పేద ప్రజలకు గండంగా మారింది అని యాడ్ పరిసరాల చుట్టూ నివసిస్తూ ఉన్న ప్రజలు తెలిపారు.కనీస మింటెనెన్స్ లేక స్థానిక ప్రజలు దుర్వాసనతో ఇబ్బందులకు గురవుతున్నారు.వాటర్ పొల్యూషన్,యార్డ్ పరిసరాలలో నివసించే ప్రజలు దుర్వాసన కారణంగా శ్వాస పీల్చుకోలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.వ్యర్థాల నిర్వహణ లోపాలతో తమ బతకులు ఆగమైపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.డంపింగ్ యార్డ్ సమస్య రోజురోజుకు డేంజర్ గా మారుతుంది.దుర్వాసన మరింత ఎక్కువైంది.ఆ వాసనతో ఇక్కడ ఉండే పరిస్థితి లేకుండా పోయిందని డంపింగ్ యార్డ్ చుట్టుపక్కల ప్రజలు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.డంపింగ్ యార్డ్ తో కుక్కలు దోమల ఈగల బెడద పెరిగి రోగాల బారిన పడుతున్నామని తెలిపారు.ఇకనైనా తమ బతుకులు ఆగం కాకుండా,తమ ఆరోగ్యాలను పరిరక్షించాలని, ప్రభుత్వ స్పందించి డంపింగ్ యార్డ్ ను వేరే ప్రాంతానికి తరలించాలని డంపింగ్ యార్డ్ పరిసరాల చుట్టూ ఉన్న ప్రజలు వాపోతున్నారు.

# యువత చదువుతో పాటు క్రీడలో రాణించాలి

## మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వేపూరి తిరుపతమ్మ సుధీర్



**నడిగూడెం అక్టోబర్ 24 (తెలంగాణ పత్రిక) :** యువత చదువుతోపాటు క్రీడల్లో ముందు ఉండాలని కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి వేపూరి తిరుపతమ్మ సుధీర్ అన్నారు గురువారం మండల కేంద్రానికి చెందిన వేకల సాయి ఈనెల 30న తమిళనాడులో జరగబోయే సౌత్ జోన్ కబడ్డీ పోటీలో ఎంపికైన సందర్భంగా క్రీడాకారున్ని సన్మానించి అభినందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల ద్వారా అనేక ఉపయోగాలు ఉన్నాయని శారీరకంగా మానసికంగా దృఢంగా ఆనందంగా ఉంటారని ఆయన తెలిపారు చదువుతోపాటు క్రీడలలో మెలుకువలు నేర్చుకొని ఉన్నత శిఖరాలు చేరుకొని చదువు చెప్పిన గురువులకు తల్లిదండ్రులకు గ్రామానికి మండలానికి రాష్ట్రానికి దేశానికి మంచి పేరు తీసుకురావాలన్నారు ఆయన వెంట వ్యాయామ ఉపాధ్యాయులు నాగేశ్వరరావు ప్రకాష్ యువకులు కరుణాకర్ శ్రీరామ్ హరీష్ బన్నీ సతీష్ శ్రీకాంత్ మహేష్ ప్రూటీ తదితరులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణకై సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

## - ఎస్సై అశోక్







**నిర్మల్ జిల్లా లోకేశ్వరం అక్టోబర్ 24 (తెలంగాణ పత్రిక):** నేరాల నియంత్రణ కోసం గ్రామాల్లోని ప్రధాన కూడల్లతో పాటు దేవాలయాలు, మసీదుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని లోకేశ్వరం ఎస్సై అశోక్ అన్నారు. గురువారం స్థానిక పోలీసు స్టేషన్లో మత పెద్దలతో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లోని మసీదుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. వీటి వల్ల మసీదుల్లో గానీ, పరిసర ప్రాంతంలో గానీ ఏదైనా దొంగతనం జరిగినా లేక ఎవరైనా అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడినా నిండుతులని పట్టుకోవటంలో సీసీ కెమెరాలు పోలీసులకు ఎంతగానో తోడ్పడతాయని తెలిపారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు అందరూ సహకరించాలని కోరారు. శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ విధిగా పాటుపడాలని తెలిపారు. అనంతరం ఎస్సై సూచనలకు మత పెద్దలు సానుకూలంగా స్పందించి, షాలువాతో ఘనంగా సన్మానించారు.

తెలంగాణ పత్రిక

## సంపాదకీయం

### ఏది ధర్మం..? దేనికి రక్షణ..?

చట్టం విరుద్ధం కానంత వరకు ఎవరేమి చేయాలో, ఎవరేం తినాలో చెప్పడానికి వేరొకరికి ఏమి హక్కు ఉంటుంది? కొద్దిరోజుల వ్యవధిలో హర్యానాలో వరసగా జరిగిన రెండు విచక్షణా రహిత హత్యలు ఆ మౌలిక ప్రశ్ననే మరోమారు ముందుకు తెచ్చాయి. ధర్మం పేరిట విద్వేషాన్ని నింపుకొని, చట్టాన్ని చేతుల్లోకి తీసుకొంటున్న స్వయం ప్రకటిత గోరక్షకులతో దేశానికున్న ముప్పును గుర్తుచేశాయి. పన్నెండో తరగతి చదువుతున్న 19 ఏళ్ళ టీనేజ్ కుర్రాడు ఆర్యన్ మిశ్రా హర్యానాలోని ఆగస్ట్ 24న మిత్రులతో కలసి కారులో వస్తుండగా, గోమాంసం రవాణా చేస్తున్నాడనే అనుమానంతో సాయుధ మూకలు 50 కిలోమీటర్ల దూరం ఛేజ్ చేసి మరీ, ఫరీదాబాద్ వద్ద అతణ్ణి కాల్చి చంపిన ఘటన అమానుషం.అలాగే, గొడ్డుమాంసం తింటున్నాడనే అనుమానంతో ఆగస్ట్ 27న చర్ఖీ దాద్రీ వద్ద 26 ఏళ్ళ వలస కార్మికుడు సబీర్ మాలిక్‌ను కొందరు సోకాల్డ్ ధర్మపరిరక్షకులు కొట్టి చంపిన తీరు నిర్ఘాంతపరుస్తోంది. సాక్షాత్తూ హర్యానా సీఎం సైతం 'సెంటిమెంట్లు దెబ్బతింటే, ఎవరినైనా ఎలా ఆపగల'మంటూ బాధ్యతారహితంగా వ్యాఖ్యానించడం దీనికి పరాకాష్ఠ. ఇలాంటి పాలక వర్గాల భావజాలం కారణంగానే దాదాపు దశాబ్ద కాలంగా దేశంలో గోరక్షణ పేరిట హింస సాధారణమైపోయింది. సోమవారం మహారాష్ట్రలో ఓ రైలులో పశుమాంసం తీసుకెళు తున్న ఓ వృద్ధుడిపై మూకదాడి అందుకు మచ్చుతునక. అయితే, తాజా దాడులు మైనారిటీలపై హింస పెచ్చరిల్లుతున్న వైనాన్ని పట్టిచూపడమే కాక, ఈ మతపరమైన అసహనంపై విస్తృత చర్చను లేవనెత్తాయి. ఫరీదాబాద్ ఘటనలో చనిపోయింది అమాయక హిందువంటూ రచ్చ చేస్తున్న వాళ్ళు ఆ పోయిన ప్రాణాలు ముస్లిమ్‌వైనా ఇలాగే స్పందిస్తారా అన్నది ధర్మసందేహం. అప్పుడే ఇలా స్పందించి ఉంటే, దేశంలో అసలు గోరక్షణ పేరిట పరిస్థితులు ఇంత దూరం వచ్చేవి కావేమో! ప్రధాని మోదీ సైతం పశువుల వ్యాపారులపై, పశు మాంసం తినేవారిపై దాడులను గతంలో ఖండించక పోలేదు. కానీ, నోరొకటి మాట్లాడుతుంటే నొసలొకటి చెబుతున్నట్టుగా... అధికార బీజేపీ ఊదరగొ డుతున్న హిందూ జాతీయవాదం గోరక్షణ పేరిట దాడుల్ని పెంచిపోషించిందన్నది నిష్ఠురసత్యం. ఆర్యన్ ఘటనపై నిరసనలు వెల్లువెత్తే సరికి, ప్రభుత్వం సైతం దిద్దుబాటు చర్యలకు దిగకతప్పలేదు. ఛాందసవాద గోరక్షకుల జాబితా సిద్ధం చేస్తున్నట్టు పోలీసులు గురువారం ప్రకటించారు. గతంలోకి వెళితే, 2012- 2018 మధ్య కాలంలో గోరక్షణ పేరిట దేశవ్యాప్తంగా 120 దాకా హింసాత్మక ఘటనలు నమోదయ్యాయి. ఆ హింసలో 45 మంది ప్రాణాలు కోల్పోయారు. అప్పుడు కూడా అత్యధిక ఘటనలు ఉత్తర ప్రదేశ్‌లోనే జరగడం గమనార్హం. గడచిన ఏడెనిమిదేళ్ళుగా ఉత్తర ప్రదేశ్‌లోనే కాక హర్యానా, బిహార్, రాజస్థాన్, జార?ండ్ తదితర అనేక ఉత్తరాది రాష్ట్రాల్లో గోసంర క్షకుల పేరిట హింస పెచ్చరిల్లుతూ వస్తోంది. ఈ 'గోరక్షక ముఠాల' దాడులు భారత రాజ్యాంగ మౌలిక సూత్రాలనే దెబ్బతీస్తున్నాయి. నిజానికి, 19వ శతాబ్దం ద్వితీయార్ధం నుంచే మన దేశంలో గోహత్యపై చర్చ, అడపాదడపా హింస సాగుతూనే వచ్చాయి. 'హిందువేతరులపై హిందూ ధర్మాన్ని రుద్ద కూడద'ని దేశ విభజన సందర్భంగా సాక్షాత్తూ గాంధీ సైతం నొక్కిచెప్పాల్సి వచ్చింది. భారతదేశం లౌకికవాద గణతంత్ర రాజ్యమనే స్ఫూర్తిని నిలబెట్టడం కోసం రాజ్యాంగ ముసాయిదా రూపకల్పన సంఘం సైతం గోరక్షణను తమ డ్రాఫ్టులో చేర్చలేదు. గోరక్షణను ప్రాథ మిక హక్కుగా చేర్చాలన్న వాదనను తోసిపుచ్చి, దాన్ని ఆదేశిక సూత్రాల్లోనే చేర్చారని చరిత్ర. భారత ప్రజాస్వామ్య సౌధాన్ని నిర్మించిన మన పెద్దలు వివేకంతో వ్యవహరించి, మెజారిటీ ప్రజల ఒత్తిడికి తలొగ్గలేదు. భావోద్వేగభరిత ధార్మిక అంశాల కన్నా దేశంలోని లౌకికవాద చట్టాన్ని సమున్నతమని చేతలతో చాటారు. హిందూ ధర్మంలో గోవును పవిత్రమైనదిగా పూజిస్తాం. తప్పు లేదు. మరి, అదే ధర్మం మనిషిలో దేవుణ్ణి చూడమన్న మాటను గౌరవించవద్దా? దాదాపు 24 రాష్ట్రాల్లో గోవుల అక్రమ అమ్మకం, వధను నిషేధిస్తూ రకరకాల నియంత్రణలున్నాయి. కానీ, వీటిని అడ్డం పెట్టుకొని కొన్ని అతివాద బృందాలు చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని, హత్యలకు పాల్పడడం, మతపరమైన భావోద్వేగాలను రెచ్చగొట్టి, విద్వేషాలు పెంచడం సహిద్దామా? భరిద్దామా? ఈ రకమైన హిందూ జాతీయవాదంతో దేశం ఎటు పోతుంది? దేశంలోని 20 కోట్ల పైగా ముస్లిమ్‌లను వేరుగా చూస్తూ, ఈ సమాజంలో తాము మరింత మైనారిటీలుగా మిగిలిపోయామనే భావన కల్పించడం సామాజిక సమైక్యతను దెబ్బతీయదా? అది పొరుగున పొంచిన శత్రువులకు ఊతం కాదా? సంఘమం టేనేవిభిన్న వర్గాలు, భావాలు, సంస్కృతులు, అలవాట్ల సమ్మే ళనమనే ప్రాథమిక అంశాన్ని అందరూ గుర్తెరిగేలా చేయా లి. వైమనస్యాలు పెంచి సామరస్యాన్ని దెబ్బతీస్తే మొదటికే మోసం. అందులోనూ మూగజీవాల్ని అడ్డం పెట్టుకొని ప్రదర్శిస్తున్న మతోన్మాదం రాజకీయ ప్రేరేపి తమైనది కావడం పెను ప్రమాదఘంటిక. రాజ్యాంగ నైతికతకే విఘా తం కలిగిస్తున్న ఈ చర్యలతో చివరకు సత్ పౌరులనూ, అమాయకులనూ హింసించడం మరింత విషాదం. సుప్రీమ్ కోర్ట్ సైతం ఈ రకమైన హింసను సహించరాదని పదే పదే ఆదేశించినా, పాలకవర్గ రాజకీయాలకు ఆశ్రితులైన దోషులు తప్పించుకుంటూనే ఉన్నారు. స్థానిక నేతలుగా ఎదిగి, చట్టసభల్లో స్థానం సంపాదించు కొని, ప్రజాస్వామ్య విలువల్ని పరిహాసప్రాయం చేస్తున్నారు. పశువుల్ని కాపాడే మిషతో మనిషే మృగంగా మారుతున్న ఈ ధోరణికి ఇకనైనా పాలకులు అడ్డుకట్ట వేయాలి. తాత్కాలిక రాజకీయ ప్రయోజ నాలకై దీన్ని ఇలాగే వదిలిస్తే ఆఖరికి ఆవుల రక్షణ పేరిట ఆటవిక రాజ్యం నెలకొంటుంది.

# నేరాల నియంత్రణకే పోలీస్ కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం



**మందమర్రి, అక్టోబర్ 24 (తెలంగాణ పత్రిక):-** నేరాలను నియంత్రించేందుకే పోలీసుల ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని మందమర్రి సిఐ కే శశిధర్ రెడ్డి తెలిపారు. రామగుండం కమీషనర్ ఎం శ్రీనివాస్ ఐపిఎస్ ఐజి, మంచిర్యాల ఏసిపి ఏ భాస్కర్ ఐపీఎస్, బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్ ఆదేశాల మేరకు గురువారం పట్టణంలోని 3వ వార్డు చైతన్య నగర్ (ఫిల్టర్ బెడ్) ఏరియాలో పోలీస్ కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మందమర్రి సిఐ కే శశిధర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజల రక్షణ, భద్రత పోలీసుల బాధ్యత అని, సమీపంలో ఎవరైనా కొత్త వ్యక్తులు నివాసం ఉన్న, సంచరించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ముఖ్యంగా యువత చెడు అలవాట్లకు ముఖ్యంగా గంజాయి, మద్యం, డ్రగ్స్ లకు బానిసలుగా మారి, తమ జీవితాలను పాడు చేసుకోకూడదని, చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడకూడదన్నారు. ఈ సందర్భంగా గంజాయి ఇతర మత్తు పదార్థాలు ఉండే అనుమానాస్పద ప్రదేశాలలో తనిఖీలు నిర్వహించారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని లేదా డయల్ 100 కాల్ చేయాలని సూచించారు. ఇటీవల కాలంలో సైబర్ నేరాలు అధికమయ్యాయని మోసగాళ్ల ఫోన్ కాల్స్, సందేశాలు, వాట్సప్ లింకులు, కాల్స్ ల పట్ల అప్రమత్తంగా ఉండి, స్పందించకూడదని తెలిపారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉ ఒడి తప్పనిసరిగా హెల్మెట్ ధరించి, వాహనం నడపాలని సూచించారు. గ్రామంలో మరింత రక్షణ కొరకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని, సీసీ కెమెరాలు ఏర్పాటుకు పోలీసుల సహకారం ఉ ంటుందని, భద్రతాపరమైన అంశాలలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలు పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్నారు. సైబర్ నేరాలు, బాల కార్మిక వ్యవస్థ, ఫోక్సో కేసుల నమోదు, శిక్షలు, రోడ్డు ప్రమాదల నివారణ, ఆత్మహత్యలు, లైంగిక వేధింపులు, గంజాయి వంటి సమాజాన్ని పట్టి పీడిస్తున్న దురాచారాలపై అదేవిధంగా వివిధ చట్టాలపై ప్రజలను



చైతన్యం చేస్తూ, షీ టీం, డయల్ 100 గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సరైన ధృవపత్రాలు లేని 38 ద్విచక్ర వాహనాలు గుర్తించి, వాటిని స్వాధీనం చేసుకోవడం జరిగిందని, అదేవిధంగా ఏరియాలో అక్రమంగా మద్యం అమ్మకాలు నిర్వహిస్తున్న వారి నుండి మద్యం స్వాధీనం చేసుకొని, కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్, కాసీపేట ఎస్ఐ వి ప్రవీణ్ కుమార్, దేవపూర్ ఎస్ఐ ఆంజనేయులు, పట్టణ ఏఎస్ఐ నూనె శ్రీనివాస్, సర్కిల్ పరిధిలోని పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మరణించిన కుటుంబానికి ( 5) లిఐదువేల రూపాయలు ఆర్థిక సహాయం చేసి

## తిరుపతయ్య కు మాజీ %BRS% నాయకులు తోట రామారావు ఘనంగా నివాళులర్పించారు

**(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా అక్టోబర్ 24):ు-** స్థానిక ఖమ్మం లో 47 డివిజన్ మంచి కంటి నగర్లో వేముల తిరుపతయ్య (40)స%శీ%" గుండెపోటుతో మరణించడం జరిగింది. భార్య రేణుక కుమార్తె పూజిత, కుమారుడు జస్వంత్, ఉన్నారు గత రాత్రి గుండెపోటుతో మరణించడం జరిగింది. మరణించిన కుటుంబానికి బి.ఆర్.ఎస్ మాజీ నాయకులు తోట రామారావు ఆ కుటుంబానికి 5 లక్షల ఆర్థిక సహాయం చేసి భౌతికగాయానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది ఈ సందర్భంగా తోట రామారావు గారు మాట్లాడుతూ గతంలో వరద వచ్చిన దగ్గర నుండి ఈరోజు వరకు సుమారు 18 మంది చనిపోవడం జరిగిందని వారు వరదలు వచ్చిన కారణంగా వారు చనిపోవడం జరిగిందని ఎందుకంటే ప్రభుత్వం తరపున వారికి రావలసిన ఆర్థిక సహాయము ఇంతవరకు చేరలేదని అన్నారు మరణించిన 18 కుటుంబ వారికి ఒక్కొక్క ఇంటికి ఐదు లక్షలు చొప్పున నష్టపరిహారం ప్రభుత్వం వెంటనే చెల్లించాలని ఈ సందర్భంగా తోటరామారావు గారు డిమాండ్ చేశారు వరద వచ్చిన దగ్గర నుండి 47 48 49 డివిజన్ ప్రజలకు దగ్గరుండి తనకు తోచినంత ఆర్థిక సాయం అందించడంలో ముందు వరుసలో ఉ న్నానని అన్నారు. నిత్యవసర సరుకులు కూరగాయలు పండ్లు దుప్పట్లు వైద్య సదుపాయం కూడా చేయించానని అన్నారు ఈ మూడు డివిజన్లో పట్టించుకోలేదని ఈ సందర్భంగా వారు అన్నారు ఆ 18 కుటుంబాలకు ఆర్థిక సహాయం చేసి వెంటనే ఆర్ది ఆదుకోవాలని ఈ సందర్భంగా కోరారు ఈ కార్యక్రమంలో ఘంటసాల గోపాల్ ఎలక మధు రెడ్డి గుంజ వెంకట్ పోరీల గోపి గుంజ లింగమ్మ గుంజా వెంకటమ్మ తమ్మిశెట్టి రాములు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు





## తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించాలి...

**గౌరవరపు డేవిడ్ రాజు**

**(తెలంగాణ పత్రిక ఖమ్మం వైరా, అక్టోబర్ 23)**వైరాలో గురువారం తెలంగాణ ఉద్యమకారుల సంఘం (టీ యు యస్) నాయకుల రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఆ సంఘం నాయకుడు గౌరవరపు డేవిడ్ రాజు మాట్లాడుతూ, తెలంగాణ సాధన కోసం మలిదశ ఉ ద్యమంలో 2021 నుండి ఎన్ని ఇబ్బందులు ఎదురైనా తెలంగాణ వచ్చేవరకు పోరాడామని చెప్పారు పోలీసు నిర్బంధాలను ఎదుర్కొంటూ తెలంగాణ సాధన కోసం పనిచేశామని నాటి ఉద్యమ స్మృతులను వివరించారు. కేసీఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాత ఆయన 10 ఏళ్ల కాలంలో తెలంగాణ ఉద్యమకారులను పట్టించుకోలేదని, తెలంగాణ ఉద్యమం వల్ల నిర్బంధాలు,పోలీసు కేసులు, జైలు జీవితాలను గడిపామని, ఆర్థికంగా నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు మేనిఫెస్టోలో చెప్పిన విధంగా ఉద్యమకారులకు 250 గజాల స్థలంతో పాటు ఇంటి నిర్మాణానికి 10 లక్షలు ఇవ్వాలని,



అదేవిధంగా నెలకు 25 వేలు పెన్షన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం భవిష్యత్తు కార్యచరణ గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు యస్ కే. పాషా, కంకణాల అర్జున్ రావు, పూర్ణ కంటి రామారావు, ఓర్సు శ్రీనివాసరావు, సూర్యదేవర సంగమేశ్వర ప్రసాద్, మిట్టపల్లి రాఘవరావు, ఎస్ కె. లాల్ మియా, ఎలదండి బాబు, కుదురుపాక దరగయ్య, మోదుగు ఆశీర్వాదం, నల్లగట్ల బాబు తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే ర జీఎం మరియు ఉన్నతాధికారులతో సమావేశమైన

### ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి !





(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా అక్టోబర్ 24) రైల్వే జీఎం, ఉన్నతాధికారుతో సమావేశమైన ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి. ఉభయ ఖమ్మం జిల్లాలకు సబంధించి పలు అంశాలపై ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బాధ్యులు డీకే. అరుణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యాభ్యాసాన్ని కఠోర దీక్షగా భావిస్తే ఉన్నత స్థాయికి ఎదుగుతారు......జువారి సిమెంట్ ప్లాంట్ హెడ్

**హుజూర్ నగర్ రూరల్/ మేళ్ళ చెరువు/ అక్టోబర్ 24( తెలంగాణ పత్రిక ప్రతినిధి):**నేటి విద్యార్థులు తమ విద్యాభాసాన్ని కఠోర దీక్షగా భావించి దానిపైన దృష్టి సారిస్తే అది మంచి స్థాయికి తీసుకు వెళు తుందని ,అలాగే విద్య ద్వారానే వ్యక్తి వికాసం ఏర్పడుతుందని జువారి సిమెంట్ లిమిటెడ్ ప్లాంట్ హెడ్ జి.ఎన్. బి. రావు అన్నారు . గురువారం మేళ్ళచెరువు మండలం రామాపురం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు కంప్యూటర్, ప్రింటర్ ను సి.ఎస్. ఆర్ నిదుల క్రింద ముఖ్య అతిథిగా పాల్గొని అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో జరిగిన సమావేశంలో నేటి విద్య ప్రాముఖ్యత గురించి వివరించారు. నేటి పోటీ విద్యా వ్యవస్థలో విద్యార్థులకు సరైన వసతి సదుపాయాల కల్పన భాధ్యత సి.యస్. ఆర్ కార్యక్రమం ద్వారా తమ కంపెనీ తీసుకుని విద్యాలయాకు సరైన తోడ్పాటు అందిస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయిలు బి.రాములు మాట్లాడుతూ... తమ పాఠశాల విద్యార్థులకు ఎంతో కాలంగా సరైన వసతి సదుపాయాలను సమకూరుస్తున్న జువారి




పరిశ్రమ ఇలాగే తమ పాఠశాలను ఆదర్శ పాఠశాలగా అభివృద్ధి చేసే కృషిలో సహకరించాలని ఫ్యాక్టరీ వారికి విన్నవించారు. ఈ కార్యక్రమంలో జువారీ సిమెంట్ కంపెనీ తరపున ప్లాంట్ హెడ్ జి.ఎన్. బి రావు, హెచ్. ఆర్. హెడ్ పద్మా సింగ్ పాటిల్, సి.ఎస్. ఆర్ సీనియర్ మేనేజరు కరణం లుగేంద్ర పిళ్ళై , గెజిటెడ్ ప్రధానోపాధ్యాయిలు బి. రాములు , సీనియర్ ఉపాధ్యాయిలు మధు, ఇతర ఉపాధ్యాయిలు పాల్గొన్నారు. కార్యక్రమ అనంతరం విద్యార్థి విద్యార్థినులు పరిశ్రమ ప్రతినిధులకు ధన్యవాదములు తెలిపారు.

## భీంగల్ పట్టణంలో ఆకట్టుకున్న అంబేద్కర్ నాటిక ప్రదర్శన



**నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) అక్టోబర్ 24**అంబేద్కర్ జీవితం పై భీమ్ గల్ లో గురువారం నిర్వహించిన నాటక ప్రదర్శన ఆకట్టుకుంది.మాలల సంక్షేమ ఐక్యవేదిక ఆధ్వర్యంలో హైదరాబాద్ కు చెందిన అభ్యుదయ ఆర్ట్స్అకాడమీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జీవితచరిత్రను సంఘం శరణం గచ్ఛామి పేరిట ప్రదర్శించారు.అంబేద్కర్ బాల్యం,విద్యాభ్యాసం,వివాహం, నిమ్నజాతుల హక్కుల కోసం చేసిన పోరాటాలు,రాజ్యాంగ రచనతో పాటు దేశ సేవలను ఈ నాటకంలో ప్రదర్శించారు. సమావేశంలో వ్యక్తలు మాట్లాడుతూ ఇప్పటి వరకు అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ అంబేడ్కర్ జీవిత చరిత్ర నాటికను 678 ప్రదర్శనలుఇచ్చిందన్నారు.ఈ కార్యక్రమంలో దళిత,బహుజన నాయకులు, మండల మాల సంక్షేమ ఐక్య వేదిక నాయకులు పాల్గొన్నారు.

## ఎంబిబిఎస్ లో సీటు సాధించిన విద్యార్థి శ్రీజ కు ఘన సన్మానం

**- బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు**

**పెబ్బేరు,అక్టోబర్ 24 (తెలంగాణ పత్రిక)**పెబ్బేరు పట్టణ కేంద్రానికి చెందిన సుగుణ ఆనంద్ ల కూతురు శ్రీజ ఎంబిబిఎస్ లో సీట్ సాధించడంతో వారి స్వగృహానికి వెళ్లి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు వనం రాములు, కర్రెస్వామి ఆధ్వర్యంలో పూలమాల శాలువలతో సత్కరించడం జరిగింది.ఈ సందర్భంగా విద్యార్థి శ్రీజ మాట్లాడుతూ కేసిఆర్ కొత్తగా ఏర్పాటు చేసిన మెడికల్ కాలేజ్ ల వల్లే నేను ఎంబిబిఎస్ లో సీటు సాధించాను,అందుకే నేను నాఫ్యామిలీ కెసిఆర్ కి ఋణపడి ఉంటామని ధన్యవాదాలు తెలియజేశారు.ఎం బి బి ఎస్ పూర్తి చేసుకొని భవిష్యత్ లో పెబ్బేరు మండల ప్రజలకు సేవ చేయాలని ఉన్న ఊరు కు కన్నతల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని కోరారు. కార్యక్రమం లో పెద్దింటి వెంకటేష్, ఎద్దుల సాయినాథ్ , రాజశేఖర్, వీరాస్వామి, వడ్డె రమేష్ మోగులన్న,మధు యాదగిరి కొండల్ లు పాల్గొన్నారు.



## ఉచితంగా గాలికుంటు టీకాలు పంపిణీ



**తెలంగాణ పత్రిక కోటగిరి అక్టోబర్ 24.**కోటగిరి మండల పరిధిలోని ఎత్తోండ గ్రామంలో ఆవు,గేదె జాతి పశువులకు రాష్ట్ర ప్రభుత్వం ఉ చితంగా గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం సందర్భంగా పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యుడు డాక్టర్ సురేష్ కుమార్,మంజుల, విఎల్ఓ. సుధీర్ గౌడ్ ,గోపాల మిత్రలు రియాజ్,రాము,తుకారాం, సాయిలు, పశు పెంపకందారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాల తనిఖీ

**- డిఐఈఓ రవికుమార్**




తెలంగాణ పత్రిక కోటగిరి అక్టోబర్ 24. కోటగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాలను జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి రవికుమార్ ఆకస్మికంగా కళాశాలను తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం యువతకు నైపుణ్యతతో కూడిన శిక్షణ, ఉపాధి కోసం ప్రవేశ పెట్టిన నూతన కోర్సులను డిఐఈఓ అధ్యాపకులకు విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. నిజామాబాద్ జిల్లాలోని బిచ్కుంద కళాశాలలో ఐటిఐ కోర్సును ప్రవేశ పెట్టినట్లు తెలిపారు. నిరుద్యోగ యువతకు తెలపాలని అధ్యాపకులు తెలియజేశారు. కళాశాల విద్యార్థులకు సిలబస్ త్వరగా పూర్తి చేయాలని , ప్రాక్టికల్స్ ను క్రమం తప్పకుండా విద్యార్థిని విద్యార్థులకు నిర్వహించాలని కళాశాల అధ్యాపకులకు సూచించారు. ఆయన వెంట కళాశాల ప్రిన్సిపాల్ ఖైసర్ పాషా , అధ్యాపకులు ప్రమోద్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు ఉన్నారు.

# ప్రమాదాలకు పొంచి ఉన్న బోడాయి కుంట రోడ్డు

**- రోడ్డుపై గ్రావెల్ పోయకుండా నాసిరకం రేగడి మట్టి పోసి చేతులు దులుపుకున్న బోడాయి కుంట కార్యదర్శి**



తెలంగాణ పత్రిక: అక్టోబర్ 24: ఆళ్లపల్లి: మండల కేంద్రంలోని బోడాయి కుంట గ్రామపంచాయతీ మర్కోడు నుండి బోడాయికుంట వెళ్లే దారి పై గ్రావెల్ పోయకుండా నాసిరకమైన రేగడి మట్టి పోసి చేతులు దులుపుకున్న బోడాయి కుంట కార్యదర్శి. ఈ సందర్భంగా వివరాల్లోకి వెళితే నడిమ గూడెం నుంచి బోడాయికుంట వెళ్లే రహదారి పై గ్రావెల్ పోయకుండా రేగడి మట్టి పోసి చేతులు దులుపుకున్న కార్యదర్శి. బోడాయికుంట గ్రామ ప్రజలు రోడ్డుపై ఎన్ని ట్రిప్పులు పోశారు ఎంత డబ్బు తీశారని మాకు వివరాలు తెలపాలని తెలియజేశారు విచ్చలవిడిగా డబ్బులు ఖర్చు పెడితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు సర్పంచులు అధికారంలో లేరని మీ ఇష్ట అనుసారంగా పనికిరాని పనులకు ఖర్చులు పెడతామంటే బాగుండదని తెలిపారు. ఇప్పుడైనా మండల అధికారులు రోడ్డుపై పోసిన రేగడి మట్టిని పూర్తిగా తీయించి గ్రావెల్ పోయించి వాహనదారులకు ప్రజలకు ప్రమాదాలు జరగకుండా చూడాలని తెలిపారు. అధికారులు మత్తు వదిలి ప్రజలకు పనికొచ్చే పనులు చేయాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

# డిచ్ పల్లి జాతీయ రహదారి మీద బైఠాయించిన కేటీఆర్



నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) అక్టోబర్ 24 బిఆర్ యస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ డిచ్ పల్లి మండలంలోని జాతీయ రహదారి మీద గురువారం బైఠాయించారు.ఆయన ఎడో బెటాలియన్ కానిస్టేబుల్ కుటుంబాలతో కలిసి ఆయన ఆందోళనలో పాల్గొన్నారు.ఆదిలాబాద్ కు కారు పార్టీ సమావేశాలలో పాల్గొనడానికి వెళ్తున్న కేటీఆర్ డిచ్ పల్లి వద్ద జాతీయ రహదారి మీద బెటాలియన్ పోలీసు కుటుంబాలు రాస్తా రోకో చేశారు.దీనితో ఆయన కూడా వారితో పాటు ఆందోళనకు దిగి వారితో సమావేశం అయ్యారు.తమ ఆవేదన వెళ్లగక్కారు.అయితే గురువారం తెలంగాణల వ్యాప్తంగా బెటాలియన్ పోలీసుల భార్యలు రోడ్డెక్కారు.ఆయా బెటాలియన్ ల ఎదుట పోలీసుల భార్యలు గురువారం ధర్నా నిర్వహించారు. పలు ప్రాంతాల్లో పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసుల భార్యలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.వారి డ్యూటీకి చేస్తున్న పనికి సంబంధం లేదని ఆరోపణలు చేశారు. రాష్ట్రంలో ఒకే పోలీసు విధానం ఉండాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం శాంతి భద్రతలు కాపాడే పోలీస్ వ్యవస్థలో ఏక్ పోలీస్ విధానాన్ని అనుసరించడం లేదని ఆవేదన చెందుతున్నారు.శాంతి భద్రతల కోసం రిజర్వ్ పోలీస్ఫోర్స్ కానిస్టేబుళ్లు వెట్టిచాకిరీ చేస్తున్నా..వారి కుటుంబాల ఇబ్బందులను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని వాపోయారు.విధి నిర్వహణ పేరుతో ప్రభుత్వం వారిని కుటుంబాలకు దూరం చేస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. కాగా,ఒకే పోలీస్ విధానం ఉండాలనే అంశంపై రాష్ట్ర వ్యాప్తంగా ఇటీవల కాలంలో ధర్నాలు,నిరసనలు చేస్తున్నారు.

# నిరుపేదలకు,ప్రజలకు వరం సీఎంఆర్ఎఫ్ చెక్కులు

**- ముస్తాబాద్ మండల అధ్యక్షులు ఏళ్ళ బాల్ రెడ్డి గారి చేతులమీదుగా సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ**



ముస్తాబాద్ అక్టోబర్ 24 (తెలంగాణ పత్రిక)నిరుపేద కుటుంబాలకు కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందించి వారికి అండగా ఉండడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్న కాంగ్రెస్ నాయకులు. పేద ప్రజలకు ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉండి ఆదుకుంటామని గజ్జెల రాజు గారు అన్నారు. 28 చెక్కులకు గాను 15 లక్షల రూపాయలు అందించడం జరిగింది. సీఎం రేవంత్ రెడ్డి,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జీ కేకే మహేందర్ రెడ్డి మరియు మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి, గజ్జెల రాజుకి కృతజ్ఞతలు తెలిపినా లబ్ధిదారులు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మండల నాయకులు గ్రామస్థాయి నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

# పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన తంబూరి దయాకర్ రెడ్డి



– మధిర ముదిగొండ, తెలంగాణ పత్రిక న్యూస్‌లి:–మండల పరిధిలోని న్యూలక్ష్మీపురం గ్రామంలో ఉష్యశ్రీ పత్తి మిల్లులో నేలకొండపల్లి మార్కెట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని ( సిసిఐ) రాష్ట్ర రెవెన్యూ మంత్రి పోంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ కార్యాలయం ఇన్చార్జి తంబూరి దయాకర్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ ఈ పత్తి కొనుగోలు కేంద్రాన్ని (సిసిఐ) రైతులందరూ వినియోగించుకోవాలని అయన కోరారు. రైతులు దళారులు జోలికి వెళ్లకుండా ఉషాశ్రీ పత్తి మిల్లులో ఏర్పాటు చేసిన సిసిఐలో రైతులు తన పత్తిని విక్రయించుకోవచ్చునన్నారు. సిసిఐ అధికారులు, వ్యవసాయ అధికారులు, పత్తి మిల్లు యాజమాన్యం రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా వారికి సహకరించాలన్ని కొరారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ సీతారాములు, వ్యవసాయ శాఖ అధికారులు, మండల నాయకులు దేవరపల్లి అనంతరెడ్డి, వాకా వెంకటేష్ రెడ్డి, జూలకంటి సంజీవరెడ్డి, కొమ్ము ఉపేందర్, వాచేపల్లి కన్నయ్య, కందుల రంగారావు, యస్డి రఫీ, బసవరాజు, రాజుకొండ రామారావు, తోటమల్ల ఉదయ్ రాజ్, పాదర్తి రాంప్రసాద్, మీగడ శ్రీనివాసరావు, పంజాల రాజేష్, సతీష్, చంద్రయ్య, కట్టకూరు ఉమారావు, మందారపు శ్రీనివాసరావు, చిలకల రామకృష్ణ, రాఘవ, సంభయ్య, శంకరయ్య, ధనియాకుల వీరస్వామి, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# మైలార్దేవ్ పల్లిలో నిర్మాణాలను కూల్చి వేసిన రెవెన్యూ సిబ్బంది



రాజేంద్రనగర్ ప్రతినిధి, అక్టోబర్ 24, (తెలంగాణ పత్రిక)..రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ మండలం మైలార్ దేవ్ పల్లి టీఎన్జీవోస్ కాలనీలో ప్రభుత్వ భూమి లో చేపట్టిన అక్రమ నిర్మాణాలను రెవెన్యూ అధికారులు కూల్చి వేశారు. అక్రమ నిర్మాణాన్ని కులుస్తుండగా స్థానికులు ప్లాట్ నిర్వాహకులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. అయినా పోలీసులు బందోబస్తుతో వారిని అదుపులోకి తీసుకొని నిర్మాణాన్ని కూల్చివేస్తుండగా బాధితులు జేసీబీ పై రాళ్ల దాడి చేశారు. దీంతో పరిస్థితి తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. రూ. 60 లక్షలు డబ్బులు పెట్టి ప్లాట్ కొన్నామని ఇప్పుడు కూలిస్తే ఎలా అంటూ బాధితులు కన్నీరుమున్నీరయ్యారు. రెవెన్యూ అధికారులు పక్షపాత ధోరణితో వ్యవహరిస్తున్నారని ప్రభుత్వ భూమిలో ఇక్కడ పదుల సంఖ్యలో అక్రమ నిర్మాణాలు ఉన్న కావాలని ఒకటి కూల్చి మిగిలినవన్నీ వదిలేయడం లో ఆంతర్యం ఏమిటి అని స్థానికులు వాపోతున్నారు. రెవెన్యూ అధికారులు పక్షపాత ధోరణితో వ్యవహరించకుండా ప్రభుత్వ భూమిలో నిర్మించిన అక్రమ నిర్మాణాలను నేలమట్టం చేసి, ప్రభుత్వ భూమిని తప్పుడు పత్రాలతో రిజిస్ట్రేషన్ చేయించిన వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని స్థానికులు కోరుతున్నారు. ప్రభుత్వ భూమి అయితే తమకు రిజిస్ట్రేషన్ ఎలా చేశారన్నారని మండిపడ్డారు. కొన్న ఫ్లాట్ లో కాంపౌండ్ వాల్ నిర్మాణం చేస్తుంటే రెవెన్యూ అధికారులు ప్రభుత్వ భూమి అని కూల్చడం ఏమిటి అన్నారు. ఇక్కడ ఉన్న భూమి ఎంత ప్రభుత్వ భూమి అని రెవెన్యూ అధికారులు చెబుతున్నారు కానీ పక్కనే అనేకమైన నిర్మాణాలు ఉన్నాయని వాటి జోలికి పోకుండా కేవలం మా నిర్మాణాలనే కూల్చడంలో ఆంతర్యం ఏమిటి అన్నారు. మాకు ప్లాట్ అమ్మిన వారికి ఫోన్ చేస్తే మాకు సంబంధం లేదు మీరు ఏమైనా చేసుకోండి అంటున్నారని, ఇప్పుడు మమ్మల్ని ఆదుకునే వారు ఎవరు అని వాపోయారు.రాజేంద్రనగర్ తహసీల్దార్ రాములు మాట్లాడుతూ.. రాజేంద్రనగర్ మండలం మైలార్ దేవ్ పల్లి గ్రామంలో 156 సర్వేనెంబర్ దాదాపు 433 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. దీనిలో టీఎన్జీవోస్ కు మిగతా వేరే సంస్థలకు భూమిని కేటాయించడం జరిగిందని మిగిలిన భూమిలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని ఫిర్యాదు రావడంతో కూల్చి వేయడం జరిగిందన్నారు. కూల్చడానికి వెళ్లిన జేసిబీపై రాళ్ల దాడి కూడా చేశారని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశామన్నారు. ప్రభుత్వ భూమిని ఎవరు ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపట్టిన చర్యలు తప్పవన్నారు. వాళ్లకు రిజిస్ట్రేషన్ అయినట్లు పత్రాలు చూపిస్తున్నారని దానిపై కూడా విచారించి చర్యలు తీసుకుంటామన్నారు."

# చంద్రుగొండ మాల మహానాడు ఆధ్వర్యంలో పాదయాత్ర బ్రోచర్ విడుదల

**- బిజెపి దేశానికే ప్రమాదకరం : మాల మహానాడు జిల్లా అధ్యక్షులు పూల రవీందర్.**



చంద్రుగొండ మండలం అక్టోబర్ 24 %ళి% తెలంగాణ పత్రిక%రి%భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం చంద్రుగొండ మండలం లో గురువారం ఉదయం 8 గంటలకు మాలమహానాడు జిల్లా అధ్యక్షులు పూల రవీందర్ , చంద్రుగొండ మాల మహానాడు మండల అధ్యక్షులు బడుగు శంకర్ నివాసంలో రివ్యూ మీటింగ్ నిర్వహించారు.పూల రవీందర్ మాట్లాడుతూ అనువాద ముసుగులో భారత రాజ్యాంగాన్ని రద్దు చేయడం కోసం కులాల మధ్య చిచ్చు పెడుతున్న బిజెపికి తగిన గుణపాఠం చెప్పాలని ఆయన అన్నారు.ఈ సందర్భంగా చంద్రుగొండ మాల మహానాడు ఆధ్వర్యంలో త్వరలో జరిగే పాదయాత్ర బ్రోచర్ ను రిలీజ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో చంద్రుగొండ మాల మహానాడు మండల అధ్యక్షులు బడుగు శంకర్,దాసరి రామారావు,తంబల్ల మంగయ్య,తలారి నాగరాజు,బడుగు రాములు,దాసరి బాబు,ఇలంగి బాలకృష్ణ,బడుగు గణేషు,నందునూరి వినోద్,బడుగు రమేష్,బేతి గోపికృష్ణ,పానెం పాపారావు,తలారి మధు,బడుగు నాగేశ్వరరావు,బేతి వంశీకృష్ణ,భేతి నాగబాబు,బడుగు రాములు,దాసరి క్రాంతి,బేతి నరసింహారావు,రాయి వంశీ, జాన్,బడుగు సీతారాములు,నందునూరి సత్యనారయణ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 26న బీసీల రిజర్వేషన్ హక్కులకోసం "చలో ఢిల్లీ



చందుర్తి మండలం తెలంగాణ పత్రిక. అక్టోబర్ 24బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య చేపట్టిన ఛలో ఢిల్లీ ఈ నెల 26 న జంతర్ మంతర్ వేదిక గా విజయవంతం చేయాలని, రాజన్న సిరిసిల్లా జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు మ్యాకల పర్శరాములు, పిలుపునిచ్చారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ లో బీసీ బిల్లును ప్రవేశపెట్టి బీసీ లకు చట్ట సభల్లో 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరారు.మరియు బీసీ ఉద్యోగులకు పదోన్నతుల్లో రిజర్వేషన్ కల్పించాలని కోరారు. జనగనన కుల గనన చేపట్టాలని కోరారు. పేద్ద ఎత్తున కార్యక్రమన్ని విజయవంతం చేయాలని చెప్పుకొచ్చారు.

# హలో మాదిగ.. చలో జగిత్యాల...

**- ఈనెల 27న మాదిగల ధర్మయుద్ధ మహాసభ**

**- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ రాక**



కొడిమ్యాల మండలం తెలంగాణ పత్రిక– అక్టోబర్ 24కొడిమ్యాల మండలం నాచుపల్లి గ్రామంలో గురువారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బండారి నరేష్ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.నరేష్ మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ రాష్ట్రంలో అమలు చేయడంలో నిర్లక్ష్యం చేస్తున్న సిఎం రేవంత్ రెడ్డి వైఖరి నిరసనగా ఈ నెల 27న జగిత్యాలలో మాదిగల ధర్మయుద్ధ మహా సభ నిర్వహిస్తున్నమ్మన్నారు.ఈ నెల 27న కార్యక్రమంకు మంద కృష్ణ మాదిగ వస్తున్నారని, సభ్యులు అధిక సంఖ్యలో హాజరై, సభను విజయవంతం చేయాలని మాదిగలకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బండారి నరేష్ మాదిగ, తైదల భీమయ్య కొత్తూరి మహేష్ కొత్తూరు ప్రేమ్ కుమార్ కొత్తూరు విజయ్. ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ లో జరిగే రైతు ధర్నా కు కేటీఆర్ తో బయలుదేరిన బిఆర్ఎస్ నాయకులు





తెలంగాణ పత్రిక ప్రతినిధి కామారెడ్డి జిల్లా అక్టోబర్ 24. కామారెడ్డి జిల్లా రాజాంపేట మండలం పోందుర్తి చౌరస్తా వద్ద బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ కి ఘన స్వాగతం పలికిన బిఆర్ఎస్ పార్టీ కామారెడ్డి జిల్లా అద్యక్షలు యంకె ముజిబోద్దిన్ మరియు నాయకులు కార్యకర్తలు అదిలాబాద్ జిల్లా కేంద్రంలోని రాంలీలా మైదానంలో జరిగే రైతు ధర్నాలో పాల్గొనేందుకు భారీ ఎత్తున కామారెడ్డి ఎల్లారెడ్డి, నియోజకవర్గాల నుండి, ఆదిలాబాద్ లో జరిగే రైతు ధర్నా కార్యక్రమానికి కేటీఆర్ తో బయలుదేరిన కామారెడ్డి బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు బయలుదేరారు.

# రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి - ఆర్డీఓ

**- కనకపూర్ లోని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులతో సమావేశంలో ఆర్డీఓ కోమల్ రెడ్డి**



నిర్మల్ జిల్లా లోకేశ్వరం అక్టోబర్ 24 (తెలంగాణ పత్రిక): లోకేశ్వరం మండలంలోని కనకపూర్ గ్రామంలో ఐకేపీ,డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం భైంసా ఆర్డీఓ కోమల్ రెడ్డి పరిశీలించారు. రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించారా? లేదా? అనే వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మిల్లర్లు, సెంటర్ నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ... అధికారులు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ కొనుగోలు చేయాలన్నారు. కేంద్రాల్లో తరుగు, తేమ శాతం పేరిట కోత విధించకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. రైస్ మిల్లర్లు సైతం రైతులను ఇబ్బందులు పెట్టవద్దని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో సమస్యలు ఉంటే రైతులు తమ దృష్టికి తీసుకొస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలని, ప్యాడీ క్లీనర్లు, టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. హమాలీలు, రైతుల కోసం తాగునీరు, విశ్రాంతి తీసుకునేందుకు నీడ, వసతి కల్పించాలన్నారు. ఒకవేళ వర్షం వస్తే ధాన్యం తడవకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు కొనుగోలు కేంద్రాలతోపాటు రైస్ మిల్లర్లకు నాణ్యమైన గన్నీ సంచులు అందించాలని సూచించారు. రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్ మోతీరామ్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ బాలకిషన్, ఐకేపీ సిబ్బంది, మిల్లర్లు, రైతులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# ధాన్యం కొనుగోలులో కోతలు విధిస్తే సహించేది లేదు



**- ఎమ్మెల్యేగా ఉన్నంతకాలం రైతులకు అన్యాయం జరగనివ్వను**

**- అధికారులు దృష్టి సారించాలి**

**- పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణా రావు.**

పెద్దపల్లి ప్రతినిధి,అక్టోబర్-24 (తెలంగాణ పత్రిక):పెద్దపల్లి పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ లో గురువారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక మార్కెట్ కమిటీ చైర్మన్ ఈర్ల స్వరూప, మార్కెట్ అధికారులు,స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ,నేను ఎమ్మెల్యేగా ఉన్నంతకాలం ధాన్యం కోతలు అనే పదానికీ తావు ఇవ్వనని స్పష్టం చేశారు. ప్రస్తుత సీజన్ వడ్లను కొనుగోలు సందర్భంగా ఎక్కడైనా కటింగ్ చేస్తే తాను అక్కడికి వచ్చి వాలతానని, సన్న రకాల ధాన్యానికి క్వింటాలకు రూ.500 బోనస్ చెల్లించడం జరుగుతుందన్నారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వడ్ల కటింగ్ పేరున కట్ చేస్తే ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. సన్న రకం వడ్ల విషయంలో ఎలాంటి సందేహాలకు తావివ్వకూడదని, పరిమితం లేకుండా ఎన్ని క్వింటాళ్ల సన్న వడ్లు అమ్మినప్పటికీ అమ్మిన మొత్తానికి వారికి బోనస్ చెల్లించడం జరుగుతుందని స్పష్టం చేశారు. గతంలో రుణమాఫీ చేయని బీఆర్ఎస్ పార్టీ నేతలు రైతుల్లో కావాలని అపోహలు సృష్టిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పాలనలో రైతులకు ఏమాత్రం అన్యాయం జరగకుండా సంబంధిత అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని, రైతు ప్రభుత్వంగా పాలన సాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు ఏమాత్రం అన్యాయం జరిగిన తాను ముందుండి రైతుల పక్షాన నిలబడతానని భరోసా ఇచ్చారు.అనంతరం ఎమ్మెల్యే విజయరమణ రావు తెలంగాణ రాష్ట్ర పశుసంవ

# గ్రంథాలయ చైర్మన్ ను సన్మానించిన గౌడ సంఘ నాయకులు



సుల్తానాబాద్,అక్టోబర్-24 (తెలంగాణ పత్రిక): పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా నియమించబడిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంతటి అన్నయ్య గౌడ్ ను గౌడ సంఘం నాయకులు పడాల సతీష్ గౌడ్ అద్వర్యం లో సన్మానించి శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సతీష్ గౌడ్ తో పాటు గౌడ సంఘం సీనియర్ నాయకులు సురేష్ గౌడ్,బండారి సునీల్ గౌడ్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్నయ్య గౌడ్ మాట్లాడుతూ, గీత కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# బీజేపీ పై బురదజల్లే ప్రయత్నం మానుకోండి...

**- కాంగ్రెస్ పార్టీ నాయకులకు హితవు పలికిన మండల బీజేపీ నాయకులు**

**- బీజేపీ నుంచి కాంగ్రెస్లోకి చేరికలు అవాస్తవం**

**- అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ సుమన్**



నిర్మల్ జిల్లా లోకేశ్వరం అక్టోబర్ 24(తెలంగాణ పత్రిక): ఇటీవల లోకేశ్వరం మండలంలోని కనకాపూర్ గ్రామానికి చెందిన కొందరు యువకులు పార్టీ మారటాన్ని ఉద్దేశించి బిజెపి మండల నాయకులు గురువారం సమావేశం నిర్వహించి తీవ్రంగా ఖండించారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బీజేపీ మండల అధ్యక్షులు జైసాగర్ రావు ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్బంగా అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ సుమన్ కుమార్ మాట్లాడుతూ.. వారం క్రితం కొందరు యువకులు బీజేపీ నుండి కాంగ్రెస్లో చేరినట్టు మండల కాంగ్రెస్ నాయకులు దుష్ప్రచారం చేయడం జరిగిందని వాస్తవ విషయం ఏమిటంటే కనకాపూర్ గ్రామం నుండి కాంగ్రెస్ లోకి వెళ్లిన యువకులలో ఒకరు మాత్రమే బీజేపీకి సంబందించిన వ్యక్తి అని అతను కూడా మొదటి నుంచీ పార్టీ కార్యక్రమాలలో క్రీయాశీలకంగా పాల్గొన్న దాఖలాలు లేవని అలాంటి ఒక వ్యక్తిని అడ్డం పెట్టుకొని బిజెపి కార్యకర్తలు పదిమంది కాంగ్రెస్లోకి వచ్చారని పార్టీ మారారని వారు కావాలని బిజెపి మీద బురద జల్లుతూ భారతీయ జనతా పార్టీ పైన వ్యతిరేక ప్రచారం చేయడం సరైన తీరు కాదని నిరసిస్తూ అలాంటి వ్యతిరేక చర్యలు కాంగ్రెస్ నాయకులు మానుకోవాలని తీవ్రంగా ఖండించడం జరిగింది. అదేవిదంగా కాంగ్రెస్ అంటేనే అవినీతికి కుంభకోణాలకు కుటుంబ పార్టీకి మారుపేరు అని అన్నారు. అలాంటి కాంగ్రెస్ పార్టీ ఇటీవల సికింద్రాబాద్లోని కుమ్మరిగూడెంలోని దుర్గాదేవి యొక్క మరో రూపమైన ముత్యాలమ్మ విగ్రహాన్ని ఒక మతోన్మాది ధ్వంసం చేసినా కూడా ఇప్పటివరకు అలాంటి వారి మీద చర్యలు తీసుకోకపోవడం దేనికి నిదర్శమని ప్రశ్నించారు. హిందువుల మీద హిందూ దేవాలయాల మీద మతోన్మాదుల దాడిని నిరసిస్తూ ఇలాంటి చర్యలకు మళ్లీ పాల్పడితే హిందువులంతా ఐక్యంగా గట్టిగా సమాధానం చెప్తారని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఇకనైనా కాంగ్రెస్ నాయకులు బీజేపీ పై బురదజల్లడం మానుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నల్ల రమేష్, సభ్యత్వ కన్వీనర్ సుష్మా రెడ్డి నాయకులు రాజశేఖర్, కనకాపూర్ భాజపా నాయకుడు సంజీవ్ మరియు సంతోష్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే వెలిచాల జగపతిరావు విగ్రహం ఏర్పాటుకు స్థలం కేటాయించాలి

**- మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేసిన నాయకులు**



చొప్పదండి, తెలంగాణ పత్రిక, అక్టోబర్24 ప్రముఖ తెలంగాణ ఉద్యమకారులు, సీనియర్ కాంగ్రెస్ నేత మాజీ ఎమ్మెల్యే దివంగత వెలిచాల జగపతిరావు విగ్రహం ఏర్పాటు కోసం కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో స్థలం కేటాయించి అనుమతి ఇవ్వాలని మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పాయ్ కి గురువారం నగర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సరిల్ల రతన్ రాజు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ప్రతినిధులు వినతి పత్రం అందజేశారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో దివంగత నేత జగపతి రావు విగ్రహం ఏర్పాటు చేసేందుకు స్థలం కేటాయించి అనుమతి ఇవ్వాలని కోరారు. వెలిచాల జగపతి రావు గారు, 1972 నుంచి 1977 వరకు జగిత్యాల నియోజకవర్గం నుండి శాసనసభ్యులుగా, మరియు 1978 నుండి 1984 వరకు శాసనమండలి సభ్యులుగా పనిచేశారని తెలిపారు.1989 నుండి 1994 వరకు కరీంనగర్ నియోజకవర్గం నుంచి మరోసారి శాసనసభ్యుడిగా పనిచేశారని వివరించారు. ఆయన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడిగా ఎంతో మంచి పేరు సంపాదించారని పేర్కొన్నారు. కరీంనగర్ ప్రజలు ఆయన్ను ప్రజాబంధుగా గౌరవించారని, పేదల కోసం నిరంతరం పరితపించిన మహా నేత జగపతిరావు అని వివరించారు. కరీంనగర్ నియోజకవర్గ అభివృద్ధికి పెద్దపీట వేశారని తెలిపారు. ఆయన అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలు ప్రజల అభివృద్ధికి ఎంతో దోహదపడ్డాయని వినతి పత్రంలో పేర్కొన్నారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఏదేని యోగ్యమైన ప్రదేశంలో కరీంనగర్ ప్రజలకు అత్యుత్తమ సేవలందించిన మహా నాయకులు జగపతిరావు విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు అనుమతి ఇవ్వాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు మున్సిపల్ కమిషనర్ కు విజ్ఞప్తి చేశారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు గండి రాజేశ్వర్, మాజీ నగర ప్రధాన కార్యదర్శి సరిళ్ళ రతన్ రాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గండి శ్యామ్, పులి నరసింగం, కాసారపు కిరణ్, గండి గణేష్, పెద్ది రవి తదిరులు ఉన్నారు.

# లావోస్ లో డాటా ఎంట్రీ అని చెప్పి మోసం చేసిన ఏజెంట్

**- జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసిన యువకులు**



జగిత్యాల పట్టణం అక్టోబర్24(తెలంగాణ పత్రిక)చాలా మంది స్థానికంగా ఉపాధి దొరక్క విదేశాలకు వెళ్తుంటారు. ముఖ్యంగా తెలంగాణ నుంచి ఎక్కువగా గల్ఫ్ దేశాలతో పాటు పలు దేశాలకు ఉపాధి కోసం వెళ్తారు. ఈ క్రమంలోనే కొంత మంది ఏజెంట్ల చేతిలో మోసపోతారు. ఇలానే ఓ ఏజెంట్ చేతిలో మోసపోయిన యువకులు ఎట్టకేలకు స్వదేశం చేరుకున్నారు. లావోస్లో డేటా ఎంట్రీ ఉద్యోగాలు ఇప్పిస్తానని చెప్పి నలుగురు యువకుల నుంచి వంశీ అనే ఏజెంట్ రూ.2 లక్షల చొప్పున వసూలు చేశాడు. అనంతరం వారిని లావోస్ లోని ఓ కంపెనీలో బిట్ కాయిన్ సెల్స్ అండ్ ప్రమోటింగ్ పేరుతో పనిలో పెట్టాడు. అయితే, అక్కడున్న బాస్ ఆన్లైన్లో క్లయింట్స్తో చాట్ చేసి వాళ్ల బ్యాంక్ అకౌంట్స్ను జీరో చేయడమే వారి జాబ్ అని చెప్పారు. దీంతో అవాక్కైన యువకులు అక్కడి నుంచి ఎలాగైనా బయట పడాలని నిర్ణయించుకున్నారు. మూడు, నాలుగు రోజుల పాటు భోజనం లేక పస్తులు ఉన్నామని బాధిత యువకులు పేర్కొన్నారు. ఎట్టకేలకు ఏపీకి చెందిన ఓ వ్యక్తి సాయంతో ఈ నెల 7 వ తేదీన హైదరాబాద్ నగరానికి చేరుకున్నారు. అయితే, ఉద్యోగాల పేరుతో తమను మోసం చేసిన ఏజెంట్ వంశీపై కఠిన చర్యలు తీసుకోవాలని జగిత్యాల జిల్లా ఎస్పీకి బాధిత యువకులు ఫిర్యాదు చేశారు.

# పౌష్టిక ఆహారంపై అవగాహన కార్యక్రమం



తెలంగాణ పత్రిక: పానుగల్ మండలం ప్రతినిధి పాన్ గల్ మండలం తెల్లరాళ్లపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఆయుష్ మాన్ ఆరోగ్యమందిర్ వైద్యాధికారి తారశశాంక్ అనీమియా ముక్త్ భారత్ పత్రికను విడుదల చేశారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులకు రక్తహీనత, వ్యక్తిగత పరిశుభ్రత, తరచూగా చేతులు శుభ్రంగా కడుకోవడం, పౌష్టిక ఆహారం గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, హెల్త్ అసిస్టెంట్ సంతోషిదేవి, పంచాయతీ సెక్రెటరీ నీలిమ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మెడికవర్ ఆస్పత్రిలో అరుదైన శస్త్రచికిత్స



నిజామాబాద్ టౌన్ ( తెలంగాణ పత్రిక ) అక్టోబర్ 24... నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని మెడికవర్ ఆస్పత్రిలో ఓ మహిళకు ల్యాప్రోస్కోపి ద్వారా ఎలాంటి కోతలు లేకుండా కుడి వైపు కిడ్నీని తొలగించారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో యురాలజిస్ట్, ఎండ్రాలజిస్ట్, లేజర్ సర్జన్ సతీష్ మాట్లాడుతూ నగరంలోని ఆటోనగర్ కు చెందిన మహిళ తరచూ నడుమునొప్పి, ఇన్ఫెక్షన్, జ్వరంతో ఇబ్బంది పడగా పరీక్షలు చేయించామని, అందులో కుడివైపు కిడ్నీ పూర్తిగా పాడైందన్నారు. దీంతో ఆ యువతికి లాప్రోస్కోపి ద్వారా ఎలాంటి కోతలు లేకుండా కుడివైపు కిడ్నీని తొలగించామన్నారు. కార్యక్రమంలో అనస్తీషియా వైద్యులు వను, ఆస్పత్రి ఇన్చార్జి స్వామి, డీఎంఎస్ యాజ్ఞ, మార్కెటింగ్ హెడ్ వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# రాంసాగర్ గ్రామానికి బస్ సౌకర్యం కల్పించాలని వినతిపత్రం అందజేసిన గ్రామస్తులు



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, అక్టోబర్ 24, తెలంగాణ పత్రిక: సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలంలోని రాంసాగర్ గ్రామానికి బస్ సౌకర్యం కల్పించాలని కోరుతూ గురువారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ డిపో మేనేజర్ కు గ్రామస్తులు వినతి పత్రం అందజేషేర్. ఈ సందర్భంగా రాంసాగర్ గ్రామ ప్రజలు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ డిపో మేనేజర్ కి బస్ సర్వీస్ రూటు వివరాలు వివరించచారు. ఉదయం గజ్వేల్ నుండి బయల్దేరి ప్రజ్ఞాపూర్, గణేష్ పల్లి, జగదేవపూర్, గొల్లపల్లి, మునిగడప, వట్టిపల్లి, చాట్లపల్లి, నర్సాపూర్, కొండపోచమ్మ దేవాలయం, పోసాన్ పల్లి, ఐనాపూర్, కొమురవెల్లి, రాంసాగర్, కడవేర్గు, చేర్యాల వరకు... తిరిగి యధావిధిగా ఆయా గ్రామాల మీదుగా కడవేర్గు, రాంసాగర్, కొమురవెల్లి, ఐనాపూర్, పోసాన్ పల్లి, జగదేవపూర్, ప్రజ్ఞాపూర్, గౌరారం, తుర్కపల్లి, శామీర్ పేట, అల్వాల్, జేబీఎస్, సికింద్రాబాద్ స్టేషన్ వరకు లేదా మహాత్మా గాంధీ బస్టాండ్ వరకు ఈ బస్ సర్వీసును ఉదయం సాయంత్రం వేళల్లో నడిపించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన గజ్వేల్ ప్రజ్ఞాపూర్ డిపో మేనేజర్ వివిధ గ్రామాల ప్రజల అవసరాల దృశ్య, విద్యార్థినీ విద్యార్థుల పైచదువుల నిమిత్తం, వర్తక, వాణిజ్య, వ్యాపారుల కొరకు, మెరుగైన వైద్యం కోసం, వృద్ధులు, మహిళల ప్రయాణికుల కొరకు ఈ బస్ సర్వీస్ ను నడిపించాలని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ డిపో మేనేజర్ కు వినతి పత్రం అందజేశారు.ఆయా గ్రామాలకు రూట్ సర్వే చేసి త్వరలో తీపి కబురు అందిస్తామని బస్ ను నడిపిస్తామని హామీ ఇచ్చారని ఇవ్వడం పట్ల రాంసార్ గ్రామ ప్రజలు గజ్వేల్ డిపో మేనేజర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాడూరి రమేష్, తిప్పారం కనకయ్య, తాడూరి రాజలింగం, పాకనాటి కొండల్, తాడూరి మహేందర్, నన్నేసాబ్, రాంసాగర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# సంప్రదాయ పంటల సాగుతో పాటు పండ్ల తోటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలి

**-జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

తెలంగాణ పత్రిక ప్రతినిధి కామారెడ్డి జిల్లా అక్టోబర్ 24.గురువారం రోజున మాచారెడ్డీ మండల కేంద్రంలోని డ్రాగాన్ పండ్లతోట, కొత్త పల్లి గ్రామంలోని నర్సరీ, సోమార్ పేట్ లోని వరి ధాన్యం కేంద్రం, మాచారెడీ లోని సారీ సెంటర్, లక్ష్మీ రావుల పల్లి లోని డైరీ ఫాం లను కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, తక్కువ నీటి వినియోగం, తక్కువ పెట్టుబడి, తక్కువ కాలంలో ఎక్కువ సంపాదన కలిగిన డ్రాగన్ ఫ్రూట్స్ సాగు పై రైతులను ప్రమోట్ చేయాలని సూచించారు. కేవలం 45 రోజుల్లోనే పంట దిగుబడి వస్తుందని అన్నారు, తన ఎకరం పొలంలో పండిస్తున్న పంటను 2 టన్నుల డ్రాగన్ ఫ్రూట్ ను ఇప్పటి వరకు అమ్మి 3 లక్షల రూపాయలు సంపాదించామని లబ్ధిదారు యాసీన తెలిపారు. మహిళా సంఘం నుండి 3 లక్షల రూపాయలు రుణం తీసుకుని డ్రాగన్ ఫ్రూట్ సాగుచేయడం జరుగుతున్నదని తెలిపారు. ఒకసారి పంటను వేస్తే 20 సంవత్సరాల పాటు పంట వస్తుందని తెలిపారు. అనంతరం కొత్తపల్లి లోని పట్టు పురుగుల యూనిట్ ను కలెక్టర్ పరిశీలించారు. అదే గ్రామంలో నాలుగు ఎకరాల భూమిలో కూరగాయలు, పండ్లు, చేపల పెంపకం చేపడుతున్న బోడ శ్రీకాంత్ తన తల్లి పేరున మహిళా సంఘం నుండి లక్ష రూపాయలు రుణం తీసుకుని పంటల సాగు చేసున్ననని తెలిపారు. సంవత్సరానికి సుమారు 5 నుండి ఆరు లక్షల రూపాయలు సంపాదిస్తున్నమని , తన కుటుంబ సభ్యులే పనులు చేస్తున్నారని కలెక్టర్ కు తెలిపారు. అనంతరం సోమార్ పేట్ లో ఐ.కే. పి. వారిచే వరి ధాన్యం కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి ధాన్యాన్ని పరిశీలించారు. వరి ధాన్యాన్ని ఆర బెట్టి కేంద్రానికి తీసుకు వచ్చే విధంగా రైతులకు తెలియజేయాలని అన్నారు . గోదాం నిర్మాణానికి మహిళా సంఘానికి భూమి కేటాయించాలని గ్రామస్తులు కోరారు. అనంతరం మాచా రెడ్డి గ్రామంలో మహిళా సంఘం నుండి, బ్యాంక్ లింకేజ్ క్రింద 3.75 లక్షల రుణం తీసుకొని సారీ సెంటర్, చెప్పుల దుకాణం నడిపిస్తున్న తస్లీమా బేగం దుకాణాన్ని కలెక్టర్ సందర్శించి వ్యాపారం గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం లక్ష్మీ రావుల పల్లె గ్రామంలోని తుమ్మ రవళి మహిళా సంఘం నుండి రుణం తీసుకొని పాల ఉత్పత్తి, వ్యాపారం ప్రారంభించిన వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రతీ రోజూ 12 లీటర్ల పాలు తీస్తున్న మని, ప్రతీ పది రోజులకు రు. 7500/- సంపాదిస్తున్న మని తెలిపారు.బ్యాంకు లింకేజ్ క్రింద తీసుకున్న రుణాలను సద్వినియోగం చేసుకోవాలని, ఆదాయ మార్గాలు ఎంచుకొని ఆ దిశగా వ్యాపారాలు నిర్వహించుకుని ఆర్థిక అభివృద్ధి చెందాలని అన్నారు. ఈ కార్యక్రమాలలో ఆర్డీఓ రంగనాథ్ రావు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, జిల్లా పంచాయతీ అధికారి, మండల స్పెషల్ అధికారి శ్రీనివాస్ రావు, డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ మేనేజర్ రమేష్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ రాజేందర్, సహాయ పౌరసరఫరాల అధికారి నరసింహ రావు , తహసీల్దార్ శ్వేత, ఎంపీడీఓ , తదితరులు పాల్గొన్నారు.



## మృతుల కుటుంబాలకు ఆర్థికసహాయం అందజేత



మృతుల కుటుంబాలకు ఆర్థికసహాయం అందించిన మండల భవన నిర్మాణ కార్మిక సంఘం ప్రతినిధులు

సిద్దిపేట/ చిన్నకోదూరు, అక్టోబర్ 24 (తెలంగాణ పత్రిక): ఇటీవల సిద్దిపేట జిల్లా చిన్నకోదూర్ మండల కేంద్రంలో భవన నిర్మాణ కార్మికులు వేములవాడ రాజేశం మేస్త్రి, రాగిరి రామస్వామి మేస్త్రిలు మరణించారు. గురువారం వారి కుటుంబ సభ్యులను మండల భవన నిర్మాణ కార్మిక సంఘం ప్రతినిధులు పరామర్శించి వారికి రూ.10వేల చొప్పున 20వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు చెరుకు నారాయణ మాట్లాడుతూ ప్రతి పవన నిర్మాణ కార్మికులకు సంఘం అండగా ఉంటుందని తెలిపారు. సంఘ సభ్యులు మరణించినట్లయితే గ్రామ సంఘం తరపున రూ.20వేలు, మండల సంఘం తరపున రూ.10వేలు వారి కుటుంబ సభ్యులకు అందజేయడం క్రమంగా జరుగుతోందన్నారు. మృతుల కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. కార్మిక శాఖ ద్వారా అందాల్సిన బెనిఫిట్స్ మృతుల కుటుంబాలకు అందించాలని కోరారు. కార్మికులందరం ఐకమత్యంతో ఒకరికొకరు చేయూతనిస్తు ముందుకు సాగుతున్నామని తెలిపారు. చిన్నకోదూరు మండల గ్రామాల భవన నిర్మాణ కార్మిక యూనియన్ కుటుంబాలకు అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సంఘం ప్రతినిధులు ఉడుత ఐలయ్య, కొలుపుల రాజు, కే పరశు రాములు, రాజు, బి.లింగం, పి రమేష్, కామ లింగయ్య, నరసయ్య, రాజేశం, రాజమల్లు చిన్నకోదూరు గ్రామ సంఘం అధ్యక్షులు రాగిరి కనకయ్య, చిగురు వెంకటి, డి.కనకయ్య, రాజమల్లు, రేపాక రాజు, బత్తుల రమేష్, మెట్ల లింగం, కుచ్చుల ఎల్లం, కామ నీలయ్య, కనుగుల తిరుపతి, మచ్చ రాజమల్లు, వద్దూరి నరసింహులు, చౌడారం చిన్న మల్లయ్య, రాజయ్య, మండల కమిటీ సభ్యులు, 19 గ్రామాల అధ్యక్షులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కార్మికులకు వెంటనే జీవన భృతి ఇవ్వాలి

తెలంగాణ పత్రిక ప్రతినిధి కామారెడ్డి జిల్లా అక్టోబర్ 24.సీ పి ఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి పి రామకృష్ణసి పి ఐ (ఎంఎల్) మాస్ లైన్ కామారెడ్డి జిల్లా నాయకుల ముఖ్య సమావేశం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి పి రామకృష్ణ మాట్లాడుతూకాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా వ్యవసాయ కార్మికులకు జీవన భృతి ఇస్తామని అంతే కాకుండా సాగు చేసుకుంటున్నా ప్రతి రైతుకు 15వేల రూపాయలు రైతు భరోసా అలాగే పది రకాల పంటలకు క్వింటాలుకు 500 చొప్పున బోనస్ ఇస్తామని ప్రకటించారు గెలిచేదాక ఓడ మల్లన్న గెలిచిన తర్వాత బోడి మల్లన్న అనే చందంగా వీళ్ళ వాగ్దానాలు ఉన్నాయని అన్నారు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ నేటికీ 50% కూడా పూర్తి కాలేదని అనేక గొర్రెలు పెడుతుందని ఎలాంటి షరతులు లేకుండా ప్రతి రైతుకు వెంటనే బ్యాంకు ఖాతాలో జమ చేయాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు ఈ ఖరీఫ్ సీజన్ కు రైతు భరోసా ఇవ్వమని ప్రకటించడం రైతుల్ని మోసం చేయడమేనని ఆవేదన వ్యక్తం చేశారు వెంటనే రైతు భరోసా ఖరీఫ్ పంటలకు మరియు రవి సీజన్ కు ఎకరాల 15 వేల రూపాయలు రైతు ఖాతాలో జమ చేయాలని ఆయన అన్నారు గాయత్రి షుగర్ ఫ్యాక్టరీ యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలికామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండలంలో ఉన్నటువంటి గాయత్రి షుగర్ ఫ్యాక్టరీ యాజమాన్యం రైతులకు తెలియకుండా రైతుల పేరిట తీసుకున్న 20 కోట్ల వరకు రుణాలు ఏవైతే ఉన్నాయో ఆ రుణాలను రైతులకు చెల్లించని ఆ యజమాన్యంపై ప్రభుత్వం విచారణ జరిపి చర్యలు తీసుకొని మోసపోయిన రైతులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. లేకపోతే రైతులను మొత్తాన్ని ఏకం చేసి గాయత్రి షుగర్ ఫ్యాక్టరీని ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఏ ప్రకాష్ కిషోర్ పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు జి సురేష్ యువజన సంఘం రాష్ట్ర నాయకులు అనేష్ తదితరులు పాల్గొన్నారు.



## ప్యాడి క్లీనింగ్ మిషన్స్, గన్ని బ్యాగులు,టార్పలిన్లను అందుబాటులో ఉంచాలి



**- జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**

జగిత్యాల రూరల్ అక్టోబర్24(తెలంగాణ పత్రిక)జగిత్యాల రూరల్ మండలంలోని పోరండ్ల గ్రామం,గుల్లపేట గ్రామంలో ఐకేపీ ఫ్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా త్రాగునీటి వసతి కల్పించాలని సూచించారు. ఆధార్ పట్టా పాస్ బుక్ వంటి వివరాలను కేంద్రంలో పెట్టాలని సూచించారు. అనంతరం ఆరబోసిన ధాన్యం యొక్క తేమ శాతాన్ని పరిశీలించారు. కొనుగోలు కేంద్రంలో సరిపడా ప్యాడి క్లీనింగ్ మిషిన్స్ అందుబాటులో ఉంచాలని, గన్ని బ్యాగులు, టార్పలిన్లను అందుబాటులో ఉంచుకోవాలని, వర్షాకాలం అయినందున వర్షం పడే అవకాశం ఉన్నందున ఐకేపీ సెంటర్లలో ధాన్యం తడవకుండా ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. రైతులు ఆరబెట్టిన వరి ధాన్యాన్ని క్లీనింగ్ చేసి కొనుగోలు చేయాలని తెలిపారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లను చేయాలని అధికారులను ఆదేశించారు.అనంతరం ప్యాడి క్లినర్ మిషన్ పని తీరును కలెక్టర్ పరిశీలించి అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో, ఆర్డిఓ, శ్రీనివాస్ ,అడిషనల్ డి ఆర్ డి ఏ మధన్ మోహన్, డి ఎస్ ఓ డి ఎం , ఎమ్మార్వో ,ఎంపీడీవో, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యాన్ని గుర్తించడంలో ధాన్యం కేంద్రాల ఇంచార్జ్ తప్పనిసరి

- ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జ్ లు తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలి
- ఏదేనా సెంటర్ నుంచి తప్పుగా ధాన్యాన్ని లోడ్ చేసినట్లు తెలితే కఠినమైన చర్యలు తప్పవు
- డిజిటల్ గ్రేయిన్ కాలిబర్ మీటర్ ను తీసుకొని ధాన్యాన్ని గుర్తించడం నేర్చుకోవాలి
- వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక అక్టోబర్ 24 వనపర్తి జిల్లాలో సన్న రకం వరి ధాన్యాన్ని గుర్తించడంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జ్ లు తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. గురువారం నాగవరంలోని రైతువేదికలో పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో పీపీసీ నిర్వాహకులకు సన్న రకం వరి ధాన్యం గుర్తించడం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సన్న రకం వరి ధాన్యాన్ని గుర్తించడంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జ్ లు తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని సూచించారు.ఈ సారి ప్రభుత్వం సన్నాలకు రూ.500 బోనస్ కల్పిస్తున్న నేపథ్యంలో ధాన్యాన్ని గుర్తించడంలో అప్రమత్తంగా ఉండాలన్నారు.ప్రతి ఒక్కరూ డిజిటల్ గ్రేయిన్ కాలిబర్ మీటర్ ను తీసుకొని ధాన్యాన్ని గుర్తించడం నేర్చుకోవాలని చెప్పారు.ఏదేనా



సెంటర్ నుంచి తప్పుగా ధాన్యాన్ని లోడ్ చేసినట్లు తెలితే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.అసలైన సన్నాలు వేసిన రైతులు నష్టపోకుండా జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. ఏమైనా సందేహాలు ఉంటే వెంటనే ఏఈఓ లను సంప్రదించలన్నారు.వర్ష సమాచారంపై అప్రమత్తంగా ఉండి ధాన్యం తడవకుండా ఏర్పాట్లు చేయాలని పీపీసీ ఇంచార్జ్ లకు కలెక్టర్ ఆదేశించారు.

### రేషన్ దుకాణం ఆకస్మిక తనిఖీ...

వనపర్తి జిల్లా కేంద్రంలోని కేడిఆర్ నగర్ లో ఉన్న 16వ నంబర్ రేషన్ దుకాణాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది.రేషన్ దుకాణం లో సరుకులకు సంబందించిన రిజిస్టర్లు, బయోమెట్రిక్ సమయానికి లేకపోవడం పై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

### ఈవీఎం గోదాం సాధారణ తనిఖీ...

ఎమ్మార్వో కార్యాలయం వద్ద ఉన్న ఈవీఎం గోదాంలో కలెక్టర్



సాధారణ తనిఖీ చేశారు.ప్రతీనెల చేసే తనిఖీల్లో భాగంగా ఆయన రెవెన్యూ అధికారులతో కలిసి సందర్శించారు.ఈ సమావేశంలో పౌర సరఫరాల శాఖ డిఎం ఇర్ఫాన్,డిసీఓ ప్రసాద రావు, డిసీఎస్ఓ కాశీ విశ్వనాథ్, డిఆర్డిఓ పీడీ ఉమాదేవి,జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్, ఆర్డివో పద్మావతి,తహసీల్దార్ రమేష్ రెడ్డి,ఏఈఓ లు,వ్యవసాయ శాఖ సిబ్బంది,వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జ్ లు,ఐకేపీ, పీఏసీఎస్,మెప్మా సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏకలవ్య కార్పొరేషన్ ను వెంటనే ఏర్పాటు చేయాలి

**- బి వై కే ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కండెల వెంకటేశ్వర్లు డిమాండ్**

జగిత్యాల పట్టణం అక్టోబర్24(తెలంగాణ పత్రిక)భారత ఎరుకల కులవృత్తిల అభివృద్ధి సేవా సంఘము జిల్లా కమిటీ బి వై కే ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కండెల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎన్నికల ముందు ఆదివాసి ఎరుకల తెగ అభివృద్ధి కొరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ఏకలవ్య కార్పొరేషన్ జీవో నీ అమలు పరిచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారంగా 500 కోట్ల బడ్జెట్ కేటాయించి ఏకలవ్య కార్పొరేషన్ పాలక మండలని ఏర్పాటు చెయ్యాలనీ అదేవిధంగా ప్రత్యేక ,ఎస్టి కమిషన్ ను ఏర్పాటు చేసి కమిషన్ పదవి ఎరుకల తెగకు ఇవ్వాలి అని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎరుకల కుల వృత్తుల



అభివృద్ధి సేవ సంగం జిల్లా అధ్యక్షులు జగన్నాథం దుర్గయ్య,జిల్లా నాయకులు, మండల నాయకులు కండేల గంగాధర్,జగన్నాథ్ వీరయ్య, జగన్నాథ్ సమ్మయ్య,దాసరి పోచయ్య, కుల నాయకులు పాల్గొన్నారు.

# సాధారణ ప్రసవాల కోసం వైద్యులు కృషి చేయాలి

**- ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్**

రాయికల్ అక్టోబర్ 24(తెలంగాణ ప్రతిక):రాయికల్ పట్టణ ప్రభుత్వ ఆసుపత్రిలో ఆసుపత్రి అభివృద్ధి సొసైటీ కమిటీ సమావేశం లో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పాల్గొన్నారు.అనంతరం 317 జీవో ద్వారా తమకు అన్యాయం జరిగింది అని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ వినతి పత్రాన్ని అందజేశారు.నర్సింగ్ నిబ్బంది,సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్య



పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన వైద్యమందించడానికి ప్రభుత్వం కృషి చేస్తుంది .జిల్లా కేంద్రం లో మెడికల్ కాలేజి,సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటు తో నాణ్యమైన వైద్యం అందుబాటులోకి రానుంది.జగిత్యాల నియోజకవర్గం లో నాణ్యమైన వైద్య సేవలు అందించడానికి తన వంతుగా కృషి చేస్తా సాధారణ ప్రసవాల కోసం వైద్యులు కృషి చేయాలి.ఒపి,ఐపి సేవలు కూడా బాగున్నాయి.ఆసుపత్రి సేవలు సంతృప్తికరంగా ఉన్నాయి.ఆసుపత్రి ని విస్తరించాల్సిన అవసరం ఉంది.ఆసుపత్రిలో



ఆపరేషన్ థియేటర్,బెడ్ల సదుపాయం,కొన్ని మరమ్మత్తులు చేయాల్సిన అవసరం ఉంది.అనిమల్ కేర్ సెంటర్ ను జగిత్యాల లో ప్రారంభించుకున్నాము..కుక్క కాటు అంబంధించిన కేసులు కూడా అధికంగా వస్తున్నాయి. ఆంటీ రేబిస్ ఎల్లప్పుడూ ఉండేలా చూసుకోవాలి.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ హనుమండ్లు,కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, వైస్ చైర్మన్ రమాదేవి, డాక్టర్ రామకృష్ణ, తహసిల్దార్ ఖయ్యూం ,మెడికల్ఆఫీసర్ డాక్టర్ శశి కాంత్ రెడ్డి, డాక్టర్ రంజిత,వైద్యులు,ఆసుపత్రి సిబ్బంది నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు మున్సిపల్ కార్మికుల చలో హైదరాబాద్‌లోని సి.డి.ఎం.ఎ. ఆఫీస్ ముందు ధర్నా మహాధర్నా

**- తెలంగాణ మున్సిపల్ కార్మికులకు 26 వేల రూపాయలు కనీస వేతనం, పర్మినెంట్ ఉద్యోగాలు ఇవ్వాలి**

**- మున్సిపల్ చైర్ పర్సన్ కోలన్ సుష్మా మహేందర్ రెడ్డి వినతి పత్రం అందించిన మున్సిపల్ కార్మికులు**

తెలంగాణ పత్రిక / రంగారెడ్డి జిల్లా బ్యూరోతెలంగాణ రాష్ట్ర మున్సిపల్ కార్మికులు జీతాల పెంపు, పర్మినెంట్ ఉద్యోగాలు, మరియు కనీస వేతనం రూ. 26,000 ఇవ్వాలన్న డిమాండ్లతో 2024 అక్టోబర్ 25న, శుక్రవారం రోజున ఈ ధర్నాను నిర్వహిస్తున్నారు. ఈ ధర్నాలో శంషాబాద్ మున్సిపల్ కార్మికులు కూడా పాల్గొనబోతున్నారు.నేడు (25 అక్టోబర్) పని బంద్ నిర్వహించి, ధర్నాను విజయవంతం చేయాలని కార్మికులు నిర్ణయించారు. ఈ క్రమంలో, మున్సిపల్ కమిషనర్ మరియు శంషాబాద్ చైర్ పర్సన్ కోలన్ సుష్మా మహేందర్ రెడ్డి వారికి



వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు నాయకుడు మల్లేష్, మున్సిపల్ కార్మికులు డి. నాగేష్, టి. ఎస్. ప్రవీణ్, ఎస్. రవి, కె. దశరథ్, సాగర్, గోపాల్, సత్తయ్య, చంద్రయ్య, ఖదీర్, సంపత్, ఎం. రాజు, డి. యాదగిరి, పి. సజీవ తదితరులు పాల్గొన్నారు.

# అధిష్టానం నిర్ణయించిన అభ్యర్థికే మద్దతు

**- కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇప్ప శ్రీనివాసరెడ్డి**

చొప్పదండి, తెలంగాణ పత్రిక, అక్టోబర్ 24 మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ క్రమంలో ఆయన మాట్లాడుతూ మార్చి నెలలో జరగబోవు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ అధిష్టానం నిర్ణయించిన అభ్యర్థికి మద్దతు తెలపాలని కోరారు.ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు పట్టభద్రులను స్వయంగా కలిసి ప్రజా ప్రభుత్వ పథకాలను, సిద్ధాంతాలను వివరించడంతో పాటు వారిని ఓటరు నమోదుగా చేయుట ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. ఓటరు నమోదుకు నవంబర్ 6వ తేదీ వరకు గడువు ఉన్నందున అందరినీ సమన్వయం చేసుకుంటూ మండలంలో అత్యధికంగా ఓటర్లను నమోదు చేయడంలో కీలక



పాత్ర పోషించాలన్నారు. పార్టీ అధిష్టానం నిర్ణయించిన అభ్యర్థికి మద్దతు తెలపడంతో పాటు గెలుపు కోసం పాటు పడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నేతలు, పలువురు ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గాయపడిన గీత కార్మికుడిని ప్రభుత్వం ఆదుకోవాలి

**- మోకుదెబ్బ రమేష్ గౌడ్ డిమాండ్**

నర్సంపేట అక్టోబర్ 24( తెలంగాణ పత్రిక ప్రతినిధి)వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం దుగ్గొండి మండలం చంద్రయ్య పల్లి గ్రామానికి చెందిన గడ్డమీది చేరాలు అనే గీత కార్మికుడు గురువారం మల్లంపల్లి గ్రామ తాటి వనం లో వృత్తిలో భాగంగా తాటి చెట్టు ఎక్కి దిగుతుండగా ప్రమాదవశాత్తు కింద పడటం జరిగింది. ఇది గమనించిన సమీపంలోని గీత కార్మికులు, కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం 108 అంబులెన్సు లో వరంగల్ లోని ఎంజిఎం కు తరలించడం జరిగింది. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చేరాలు గౌడ్ ను గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ చేరాలు గౌడ్ కు సంబంధించిన వివరాలు బీసీ కార్పొరేషన్, ఆబ్కారి శాఖ కు పంపించడం జరుగుతుందని రమేష్ గౌడ్ పేర్కొన్నారు. ప్రభుత్వం గతంలో ప్రకటించిన విధంగా తాటి చెట్ల పై నుంచి పడి గాయపడిన, శాశ్వతంగా వికలాంగులైన, చనిపోయిన గీత కార్మికులకు పెండింగ్ ఎక్స్ గ్రేషియా 7 కోట్ల 90 లక్షల రూపాయలు



వెంటనే మంజూరు చేయాలని, గీత కార్పొరేషన్ కు చైర్మన్ తో పాలక మండలిని నియమించాలని, గాయపడిన చేరాలు గౌడ్ కు ప్రభుత్వం వెంటనే హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం 15 వేల రూపాయలు ఇవ్వాలని రమేష్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లోమల్లం పల్లి గీత పారిశ్రామిక సంఘం అధ్యక్షులు గుండెబోయిన రమేష్ గౌడ్, గడ్డమీది ఐలయ్య గౌడ్, గడ్డమీది అశ్విన్ గౌడ్, అన్వేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అధికారులకు, సిబ్బందికి ఎస్సే రైటింగ్ టెస్ట్

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 24 (తెలంగాణ పత్రిక): పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు పురస్కరించుకొని పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్ ఆధ్వర్యంలో సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్ డివిజన్ల వారిగా పోలీస్ అధికారులకు, సిబ్బందికి ఎస్సే రైటింగ్ కాంపిటేషన్ టెస్ట్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ పోలీస్ అధికారులకు సిబ్బందికి ఎస్సే రైటింగ్ టెస్ట్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. కానిస్టేబుల్ నుండి ఏఎస్ఐ వరకు ముగ్గురిని సెలెక్ట్ చేసి, ఎస్ఐ నుండి పై స్థాయి అధికారి వరకు ముగ్గురిని సెలెక్ట్ చేసి ఆరుగురు పేర్లు రాష్ట్ర స్థాయికి పంపించడం జరుగుతుందని తెలిపారు. పోలీస్ అమరవీరుల సంస్మరణం వారోత్సవాల్లో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. రాష్ట్రస్థాయిలో సెలెక్ట్ అయిన పోలీస్ అధికారులకు, సిబ్బందికి అప్రిసియేషన్ సర్టిఫికెట్, నగదు రివార్డు అందజేయడం జరుగుతుందన్నారు.

# సిహెచ్‌సి,పిహెచ్‌సిల సందర్శన

**- జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మురళీధర్**

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:– అక్టోబర్ 24. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):– గూడూరు మండల కేంద్రంలో, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ మురళీధర్, సిహెచ్ సి గూడూరు ను, అదేవిధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అయోధ్యాపురం ను సందర్శించారు. సామాజిక వైద్య ఆరోగ్య కేంద్రం గూడూరులో సూపరింటెండెంట్ డాక్టర్ వీరన్న తో సమావేశమై కోమట్లగూడెం, గంగారం, కొత్తగూడ, అయోధ్యాపురం, తీగలవేణి పరిధిలో ఉన్న ప్రతి గర్భిణీ స్త్రీల డెలివరీలను సామాజిక వైద్య ఆరోగ్య కేంద్రం లో ప్రసవం అయ్యే విధంగా చూడాలని ఆదేశించారు. సదానంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అయోధ్యాపురంలో అన్నీ జాతీయ కార్యక్రమాలపై వైద్య సిబ్బంది తో రివ్యూ నిర్వహించారు. ప్రతి కార్యక్రమంలో జిల్లాలో మొదటి స్థానంలో ఉండాలని ఆదేశించారు.



ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ సారంగం, డాక్టర్ సుధీర్ రెడ్డి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారులు డాక్టర్ యమున, డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ మురళీ, డాక్టర్ శివ, డాక్టర్ రాంబాబు, జిల్లా మాస్ మీడియా ఆఫీసర్ కొప్పు ప్రసాద్, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, సూపర్వైజర్ లు, వైద్య ఉద్యోగులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# మంత్రి జూపల్లి కృష్ణారావుని కలిసిన ఎమ్మెల్యే ధన్ పాల్

నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) అక్టోబర్ 24 తెలంగాణ సచివాలయంలో నిజామాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు ని గురువారం కలిసిన నిజామాబాదు అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ. నియోజకవర్గ సమస్యలపై



మంత్రి తో చర్చించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి రావలసిన %ఖఖీణజ, జఙా% నిధులు విడుదల చేయకపోవడంతో వాటిని వెంటనే విడుదల చేయాలని కోరారు.

# పోరాటాలతోనే ప్రజా సమస్యల పరిష్కారం

చేర్యాల, అక్టోబర్ 24, (తెలంగాణ పత్రిక): పోరాటాలతోనే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని సీపీఎం మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో అన్నారు. గురువారం మండలంలోని దానంపల్లి గ్రామ సీపీఎం పార్టీ శాఖ మహాసభ బుస్సా మల్లారెడ్డి అధ్యక్షతన జరగగా ఆయన పాల్గొని సీపీఎం పార్టీ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ప్రభుత్వాలు మారిన ప్రజా సమస్యలు పరిష్కారం కావడం లేదని పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం అవుతాయని, అది సీపీఎం పార్టీ ద్వారానే సాధ్యమన్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం గ్రామస్తులను ఏకం చేసి పోరాటాలు చేయాలని పార్టీ కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లని ఎల్లయ్య, గొర్రె శ్రీనివాస్, బండారి రేగులు, గెల్లు కిష్టయ్య, బర్మా శంకర్, బర్మా శ్రీనివాస్,



రామస్వామి, నరసింహులు, శ్రీనివాస్, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల సంస్కరణ దినోత్సవంలో రక్తదాన శిబిరం

నిజామాబాద్ టౌన్ ( తెలంగాణ పత్రిక ) అక్టోబర్ 24 పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగాగురువారం పోలీసు ఫ్లాగ్ డే నిర్వహించారు.నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పరేడ్ గ్రౌండ్ లో రక్తదాన శిబిరంనిర్వహించగా అదనపు పోలీస్ కమిషనర్ (అడ్మిన్)కోటేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోలీసు సిబ్బంది చేస్తున్న రక్తదానం అత్యవసర సమయాల్లో ఇతరులకుప్రాణదానమవుతుందన్నారు. రక్తదానం సామాజిక సేవఅని,ప్రాణాపాయ స్థితి లో ఉన్న వారిని ప్రాణాలను మనమిచ్చే రక్తం కాపాడుతుందన్నారు. శిబిరంలో సుమారు 49 మంది పోలీసు సిబ్బంది రక్తదానంచేశారు. శిబిరంలో ఆర్మ్డ్ రిజర్వ్ ఏసీపీ నాగయ్య,ట్రాఫిక్ ఏసీపీ నారాయణ, పోలీస్ యూనిట్ ఆఫీసర్డాక్టర్:సరళ, రిజర్వ్ ఇన్ స్పెక్టర్ సతీశ్ కుమార్,శ్రీనివాస్, జిల్లా ప్రభుత్వ ఆస్పత్రి బ్లడ్ బ్యాంక్ డాక్టర్రాజేశ్, కర్ర రవీందర్ ( ట్రెజరర్ ), హెచ్ డీ ఎఫ్ సీబ్యాంక్ మెనేజర్లు రమాకాంత్, వెంకటసుబ్బయ్య,పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు షకీల్ పాషా,



పోలీస్ ఆస్పత్రి సిబ్బంది దేవగౌడ్, స్పెషల్ పార్టీ సిబ్బంది హాజరయ్యారు.రక్తదానం చేసిన వారిలో టౌన్ సీఐ. శ్రీనివాస్ రాజ్, టౌన్ – 1 ఎస్ హెచ్ వో రఘుపతి, ఆర్ (ఎంటీవో) తిరుపతి, ఏఆర్ఎస్సైలు, హెడ్ కానిస్టేబుళ్లు, హోమ్ గార్డులు తదితరులు రక్తదానం చేశారు.

# ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులను తనిఖీలు చేసిన మున్సిపల్ కమిషనర్

నిజామాబాద్ టౌన్ ( తెలంగాణ పత్రిక ) అక్టోబర్ 24 భూముల క్రమబద్ధీకరణకు సంబంధించి దాఖలైన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ మకరంద్ అధికారులను ఆదేశించారు.గురువారం నగరంలోని నాన్ లేఅవుట్ ప్లాట్లను పరిశీలించారు. మొబైల్ యాప్ ద్వారా ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియ నిర్వహిస్తున్న తీరును పరిశీలించారు.దరఖాస్తుల పరిశీలన సందర్భంగా గమనించిన అంశాలు, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించాలని, ముందుగా అన్ని దరఖాస్తుల వివరాలను ఆన్లైన్ నమోదు చేయాలని అధికారులకు సూచించారు.



# అంతర్జాతీయ ఉషూ పోటీల్లో జిల్లా క్రీడాకారుడి ప్రతిభ

నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) అక్టోబర్ 24 అంతర్జాతీయ ఉషూ పోటీల్లో జిల్లా క్రీడాకారుడు ఉత్తమ ప్రతిభ కనబర్చాడు. నిజామాబాద్ నగరానికి చెందిన సాయి దీక్షిత్ ఈ 17 నుంచి 22 వరకు యూరప్ లోని జార్జియాలో నిర్వహించిన పోటీల్లో పాల్గొన్న విషయం తెలిసిందే. పోటీల్లో టి అండర్–12 లెవెల్లో బ్రాంజ్ మెడల్ సాధించాడు. క్రీడాకారుడిని వివిధ క్రీడా సంఘాల సభ్యులతో పాటు నగర వాసులు అభినందించారు. గురువారం తిరిగి స్వదేశానికి రానుండగా ఘన స్వాగతం పలకనున్నారు.



# పోలీస్ అమర వీరుల సంస్మరణ దినోచ్చవం పురస్కరించుకొని డ్రగ్స్ రాష్ట్ర రహితంగా వ్యారచన పోటీలు

మెట్టుపల్లి, 24, అక్టోబర్, ( తెలంగాణ పత్రిక ) మెట్పల్లి జ్ఞానోదయ పీజీ అండ్ డిగ్రీ కళాశాల లో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవంను పురస్కరించుకొని విద్యార్థిని విద్యార్థులు తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడంలో నా పాత్ర అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది.. ఈ పోటీలు నిర్వహానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎస్ఐ చిరంజీవి మాట్లాడుతూ డ్రగ్స్ ఎవరైనా కుటుంబ సభ్యులు గానీ స్నేహితుల్లో గాని ఇతరత్రా తెలిసిన వ్యక్తుల్లో గాని మాదక ద్రవ్యాలు డ్రగ్స్ గంజాయి తదితర దురలవాట్లకు లోనైనా వారు ఉంటే పోలీస్ డయల్ నెంబర్ కు వారికి తెలియజేయాలని వారి పేరు నెంబరు సీక్రెట్ గా ఉంచుతామని డ్రగ్స్ వాడుతున్నా వారికి పోలీస్ కౌన్సిలింగ్ ద్వారా వారిని మరక ద్వాలకు దూరంగా ఉంచే విధంగా కౌన్సిలింగ్ ఇస్తామని .మీ బాధ్యతగా వహించి విద్యార్థిని విద్యార్థులు ప్రతి ఒక్కరూ మాకు విద్యార్థులకు తెలియజేశారు .అలాగే తెలంగాణ డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడం నా పాత్ర పై ప్రతి ఒక్క విద్యార్థులు వారి వారి అవగాహనతో ఈ వ్యాసరచన పోటీల్లో పాల్గొని



రాయాలని ఇది యువతకు మార్గ దర్శకంగా ఉండాలని అన్నారు. అనంతరం ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎస్ఐ గారికి కళాశాల యజమాన్యం ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్, ప్రిన్సిపాల్ సంతోష్ అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# డైలీ మార్కెట్ ను పరిశీలించిన మున్సిపల్ చైర్పర్సన్

**- గడ్డం ఇందు ప్రియ చంద్రశేఖర్ రెడ్డి**

కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 24. తెలంగాణ పత్రికకామారెడ్డి పట్టణంలోని గురువారం డైలీ మార్కెట్, సుభాష్ రోడ్ లను మున్సిపల్ చైర్పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి సందర్శించారు. సుభాష్ రోడ్ లో ఉన్న ట్రాఫిక్ సమస్య నివారించేందుకు మున్సిపాలిటీ చర్యలు చేపడుమని మున్సిపల్ చైర్మన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ఉండేందుకు చిరు వ్యాపారస్తులు రోడ్డు మీద ఉండకుండా చూడాలన్నారు. ప్రజలు ఇబ్బందులు పాలు కాకుండా చూడాల్సిన అవసరం ఉన్నదన్నారు. ట్రాఫిక్ సమస్యను దృష్టిలో పెట్టుకొని చిరు వ్యాపారులకు రైతు బజార్లో స్థలాలలో పెట్టుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో, మున్సిపల్ కమిషనర్ సుజాత,పట్టణ టౌన్ సిఐ చంద్రశేఖర్ రెడ్డి,ఎస్సై శ్రీరామ్,కామారెడ్డి పట్టణ





కౌన్సిలర్లు,మరియు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకులు డా ఉజ్వల్ రెడ్డి చిత్రపటానికి నివాళులర్పించిన మాజీ కార్పొరేషన్ చైర్మన్ తన్వీర్



తెలంగాణ పత్రిక అక్టోబర్ 24 జహీరాబాద్ మండలంలోని చిరగ్ పల్లి గ్రామంలో కాంగ్రెస్ నాయకులు డా ఉజ్వల్ రెడ్డి బాబాయి వర్ధంతిని పురస్కరించుకుని నివాళులర్పించిన తెలంగాణ రాష్ట్ర మాజీ ఐడిసి చైర్మన్ మొహమ్మద్ తన్వీర్ బృందం కార్యక్రమంలో సంగరెడ్డి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ముల్తానీ పటేల్, మాజీ మున్సిపల్ చైర్మన్ మంకల్ సుభాష్, రాంజోల్ వైద్యనాథ్, కోహిర్ మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు మొహమ్మద్ ఎక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్త పింఛన్ల కోసం ఎదురుచూపులు..

### -దరఖాస్తు చేసుకొని ఏండ్లుగా ఎదురుచూపులు
### -కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న వైనం...

తెలంగాణ పత్రిక,ఏటూరునాగారం/కన్నాయిగూడెం,అక్టోబర్ 24:- నూతన పింఛన్ మంజూరు కోసం దివ్యాంగులు, వితంతువులు, వృద్ధులు అర్హులైన పింఛన్ దారులు పింఛన్ల కోసం ఎదురు చూస్తున్నారు. మండల పరిషత్ కార్యాలయం చుట్టు, నాయకుల చుట్టూ తిరుగుతున్న ఫలితం లేదని వాపోతున్నారు. దివ్యాంగుల విషయంలో సదరం క్యాంప్ నుంచి సర్టిఫికేట్ తెచ్చుకున్న ప్రభుత్వ నుంచి వెబ్సైట్ ఓపెన్ కావడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నూతన పింఛన్ మంజూరు చేయాలని అర్హులైన వారు విజ్ఞప్తి చేస్తున్నారు. కన్నాయిగూడెం మండలంలో 11 గ్రామపంచాయతీలు ఉన్నాయి. గ్రామాలలో వివిధ కారణాలతో భర్తలు చనిపోవడంతో భార్యలు వితంతువుతున్నారు. ఇంటి పెద్ద




దిక్కు కోల్పోవడంతో కుటుంబ పోషణ భారం భార్యలపై పడుతోంది. దీంతో పిల్లల చదువుల భారంతో పాటు కుటుంబ పోషణ వితంతువులకు కష్టంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొంతమంది చిన్న వయసులోనే భర్త కోల్పోయి ఒంటరి జీవితాలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితలు ఉన్నాయి. ఇళ్ళ తరబడి వితంతువులు పింఛను రాక కోసం ఎదురు చూస్తున్నారు. వితంతువులు, దివ్యాంగులు, వృద్ధులు పలుమార్లు దరఖాస్తు చేసుకున్న ఫలితం లేదని వాపోతున్నారు. ఒంటరి మహిళలు కూడా నూతన పింఛన్ల కోసం ఎదురు చూస్తున్నారు. మండలంలోని ఆయా గ్రామ పంచాయతీలలో వితంతువులు, దివ్యాంగులు వివిధ రకాల అర్హులైన పింఛన్ దారులు వందలాది మంది దర్శనమిస్తున్నారు. గ్రామాల్లో ఒంటరి మహిళలు, వయసు పైబడినవారు, దివ్యాంగులు అర్హులైన వారికి ఇప్పటివరకు పంఛన్లు మంజూరు కావడం లేదని గ్రామస్తులు పేర్కొంటున్నారు. పింఛన్ల రాక కోసం సంవత్సరాల తరబడి ఎదురు చూస్తున్నామని పేర్కొంటున్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



ఇల్లంతకుంట - అక్టోబర్ 24 (తెలంగాణ పత్రిక) మండలంలోని వల్లంపట్ల గ్రామానికి చెందిన ఎర్రవెల్లి కొమురయ్య, చిలువేరు సంజీవరెడ్డి, నాయిని వంశీ, కర్ల ఎల్లవ్వ ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందగా మృతుల కుటుంబాలను గురువారం మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పరామర్శించారు. అనంతరం అదే గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు పండుగ భాస్కర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి, సెస్ డైరెక్టర్ రవిందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కేతిరెడ్డి అనసూయ-వెంకటనర్సింహా రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ గొడుగు తిరుపతి, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు జంగిటి రమేష్, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వైన్ షాప్ నిర్వాహకుల నయా దందా

నర్సంపేట అక్టోబర్ 24(తెలంగాణ పత్రిక ప్రతినిధి) వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం నెక్కొండ మండలంలోని గ్రామాల్లో పచ్చని పల్లెల్లో బెల్ట్ చిచ్చు ఆందోళనకు గురి చేస్తోంది. ఎక్సైజ్ శాఖ ఆదేశాల ప్రకారం వైన్ షాపుల నిర్వాహకులు నిబంధనల ప్రకారం మద్యం విక్రయించాలి. అలాంటిది ప్రభుత్వ ఆదేశాలను బేఖాతారు చేస్తూ వైన్‌షాపు నిర్వాహకులు సరికొత్త బెల్ట్ దందాకు తెర లేపారు. ప్రభుత్వం సైతం పల్లెల్లో ఉన్న బెల్ట్ షాపులను నియంత్రించడానికి ఎక్సైజ్ శాఖ అధికారులకు మౌఖికంగా ఆదేశాలు జారీ చేసినట్లు నాలుగు వైన్ షాపులు మద్యం విక్రయిస్తున్నాయి. ఆయా షాపుల నుంచి నిత్యం గ్రామాల్లోని బెల్ట్ షాపులకు యథేచ్ఛగా మద్యం సరఫరా అవుతోంది. మండల వ్యాప్తంగా సుమారు 300 వరకు బెల్ట్ షాపుల నిర్వాహణ కొనసాగుతోంది. ఒక్క మండల కేంద్రంలోనే 40కి పైగా బెల్ట్ షాపులు నడుస్తున్నాయంటే దందా ఏలా నడుస్తుందో ఊహించుకోవచ్చు. ఈ తతంగం అంతా బహిరంగంగానే నడుస్తున్నా సంబంధిత అధికారులు నిమ్మకునీరెత్తిన్నట్లుగా వ్యవహరించడం గమనార్హం.

### రిటైల్ షాపుల పేరుతో హెూల్‌సేల్ దందా..

మండల కేంద్రంలోని వైన్ షాపుల నిర్వాహకులు మందుబాబులకు నిబంధనల మేరకు మద్యం విక్రయాలు చేయాలి. ఎక్సైజ్ శాఖ చట్టం ప్రకారం వ్యక్తులకు బీర్లు, ఫుల్ బాటిళ్ల పరిమితికి లోబడి మాత్రమే విక్రయించాలి. ఇక్కడ మాత్రం అలాంటి సూచనలు మచ్చుకు కూడా కనిపించవు. ఆటోలు, బైక్‌లపై వచ్చే బెల్ట్ షాప్ నిర్వాహకులకు పదుల సంఖ్యలో బీర్లు, బ్రాందీ, విస్కీ బాటిళ్లను కాటన్లకు కాటన్లు సరఫరా చేయడం పరిపాటిగా మారింది. ఇంత జరుగుతున్నా.. ఎక్సైజ్ శాఖ అధికారులు చూసీచూడనట్లుగా మామూలుగానే వదిలేస్తుండడంతో పలు అనుమానులు వ్యక్తం అవుతున్నాయి. మండల కేంద్రంలోని వైన్ షాపుల రూటే సపరేటు అన్న చందంగా తయారైంది. పేరుకు మాత్రం రిటైల్‌గా ఎంఆర్పీకే మద్యం విక్రయాలు జరుగుతున్నట్లుగా కనిపిస్తుంది. కానీ, అసలు కథ ఇక్కడే మొదలవుతుంది. ఇటీవల మండల కేంద్రంలో ఉన్న మూడు వైన్ షాపుల నిర్వాహకులు సిండికేట్‌గా మారారు. మండలంలో ఉన్న గ్రామాలను షాపునకు ఏడు గ్రామాల చొప్పున లక్కీ డ్రా రూపంలో పంచుకోవడం మండల వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. వ్యక్తులను ఏర్పరుచుకుని గ్రామాల్లో ఉన్న బెల్ట్ షాపులపై ఆజమాయిషీ చెలాయించడం కొస మెరుపు. ఇంత తతంగం జరుగుతున్నా.. వైన్ షాపులపై, బెల్ట్ షాపులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో సంబంధిత అధికారుల చిత్తశుద్ధిపై ఆరోపణలు వినిపిస్తున్నాయి. గుడుంబాపై ఉక్కుపాదం మోపుతున్న సంబంధిత అధికారులు బెల్ట్ షాపులపై వల్లమాలిన ప్రేమ చూపించండంతో ప్రజలు అంతా మామూలుగా జరిగే తతంగమేనని గుసగుసలాడుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు బెల్ట్ తీస్తారో.. లేదో వేచి చూడాల్సిందే. బెల్ట్ షాపులను నిరోధించాలి బెల్ట్ షాపులను విచ్చలవిడిగా నడపడం వల్ల యువత చెడు మార్గంలో వెళ్తోంది. సామాన్య, మధ్య తరగతి ప్రజలపై ఆర్థికభారం పడుతోంది. మైనర్లకు సైతం మద్యం విక్రయించడం వల్ల మద్యం మత్తులో బంగారు భవిష్యత్తు నాశనం అవుతుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలి.

## పల్లె ప్రకృతి వనమును పరిశీలించిన జిల్లా కలెక్టర్



జగిత్యాల గ్రామీణం అక్టోబర్24(తెలంగాణ పత్రిక) జగిత్యాల రూరల్ పోరండ్ల గ్రామంలోని పల్లె ప్రకృతి వనం, వైకుంఠ ధామం, కంపోస్ట్ డంపింగ్ యార్డులను ఆర్డీఓ శ్రీనివాస్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పల్లె ప్రకృతి వనంలో పిచ్చి మొక్కలను తొలగించి, పండ్లు, పూల మొక్కలను పెంచాలని సూచించారు.వైకుంఠ ధామం పరిశీలించి ఆవరణలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలని, నీటి సదుపాయం కల్పించాలని, టాయిలెట్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయించి శానిటేషన్ చేయించాలని గ్రామ సెక్రటరిని కలెక్టర్ ఆదేశించారు.ప్రతి గ్రామ పంచాయతీ లో ట్రాక్టర్ ద్వారా తడి చెత్త, పొడి చెత్త వేరు వేరుగా ప్రతి ఇంటి నుండి సేకరించడం జరుగుతున్నదని తెలిపారు.పొడి చెత్తను సెగ్రిగేషన్ షెడ్డు ద్వారా క్రాప్ డీలర్లకు అమ్మాలని సూచించారు.పొడి చెత్త అనేది ప్లాస్టిక్,గాజు ఇతర భూమిలో కలవని చెత్త అని పేర్కొన్నారు. తడి చెత్త అనేది కూరగాయల వెస్ట్ అని దానితో కంపోస్టు గాని,వర్మీ కంపోస్టు గాని తయారు చేయించాలని తెలిపారు.డంపింగ్ యార్డును ఎప్పటికప్పుడు శానిటేషన్ చేపించాలని అధికారులని ఆదేశించారు.కలెక్టర్ వెంట ఆర్డీఓ శ్రీనివాస్,ఎమ్మార్వో శ్రీనివాస్,ఎంపిడిఓ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో ప్రతీ ఎకరానికి రెండు పంటలకు సాగు నీరు అందించడమే లక్ష్యం

- స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి
- దేవాదుల ప్రాజెక్టు ద్వారా నియోజకవర్గంలోని చిట్ట చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందించాలి.
- కెనాల్స్ మరియు తూములు వెంటనే మరమ్మత్తు పనులను చేపట్టాలి.
- నీటి పారుదల శాఖ అధికారులతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి సమీక్షా సమావేశం.
- త్వరితగతిన సమస్యలను పరిష్కరించాలని ఈఎన్ సీ ని కోరిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

స్టేషన్ ఘన్పూర్ అక్టోబర్ 24 (తెలంగాణ పత్రిక): రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దేవాదుల ప్రాజెక్టు ద్వారా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో ప్రతీ ఎకరానికి సాగు నీరు అందించాలనే లక్ష్యం పని చేస్తున్నామని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. హైదరాబాద్ ఎర్రమంజిల్ లోని నీటి పారుదల శాఖ కార్యాలయంలో ఈఎన్ సీ నాగేందర్ రావు తో కలిసి నీటి పారుదల శాఖ అధికారులతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ స్టేషన్ ఘనపూర్ రిజర్వాయర్ నుండి నవాబ్ పేట రిజర్వాయర్ వరకు ఉన్న మెయిన్ కెనాల్ మరియు డిస్ట్రిబ్యూటరీస్ లలో పేరుకు పోయినా పూడికను వెంటనే తొలగించాలని తెలిపారు. అలాగే ఘనపూర్ నుండి నవాబ్ పేట వరకు ఉన్న మెయిన్ కెనాల్ కు పడిన గండిని వెంటనే పూడ్చి వేయడంతో పాటు పూడికను తొలగించాలని కోరారు. అశ్వరావుపల్లి రైట్ మెయిన్ కెనాల్ మరియు డిస్ట్రిబ్యూటరీస్ లలో పూడిక తొలగించడంతో పాటు డిస్ట్రిబ్యూటరీస్ ఏర్పాటుకు అవసరమైన భూ సేకరణ సమస్యను వెంటనే పరిష్కరించాలని సూచించారు. అశ్వరావుపల్లి రిజర్వాయర్ కింద ఉన్న పూర్తి ఆయకట్టుకు నీరు అందించడానికి ఓ టి లు తూముల స్ట్రక్చర్ మరమ్మత్తులు వెంటనే చేపట్టాలని సూచించారు. పాముసూరు వద్ద బంజారా మాటు నిర్మాణానికి పంపించిన ప్రతిపాదనలకు వెంటనే మంజూరు ఇవ్వాలని కోరారు. జఫర్గడ్ మండలంలోని దమ్మా చెరువుకు ఫిడర్ ఛానల్ తవ్వకాన్ని వెంటనే చేపట్టాలని, దానికి కావాల్సిన వర్క్ ఎస్టిమేషన్ ను ప్రభుత్వానికి పంపించాలని అన్నారు. ధర్మసాగర్ రిజర్వాయర్ కింద ఉన్న నక్కల తూముకు రిపేర్ చేయడంతో పాటు కూరుకుపోయిన డిస్ట్రిబ్యూటరీస్ లను పునరుద్దరించాలని తెలిపారు. స్టేషన్ ఘనపూర్ 4ఎల్ డిస్ట్రిబ్యూటర్ కి రెగ్యులేటర్ అమర్చాల్సిన



అవసరం ఉందని, 3నెలల్లో టెండర్లు పిలిచి పనులు పూర్తి చేయాలని అన్నారు. బొమ్మకూరు లెఫ్ట్ మెయిన్ కెనాల్ పైన ఖిలషాపూర్ దగ్గర ఓటి నిర్మాణం చేపడితే ఆపైన ఉన్న గ్రామాలకు నీరు అందించవచ్చని కావున వెంటనే ఒటి నిర్మాణనాన్ని చేపట్టాలని అన్నారు. పై విషయాలపై సానుకూలంగా స్పందించిన ఈఎన్ సీ నాగేందర్ రావు వెంటనే అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, వాటికీ అవసరమైన పరిపాలన అనుమతులు పొందాలని, నిర్దేశించిన సమయంలో పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో సీఈ,ఎస్ఈలు, ఈఈలు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మల్లన్న సాగర్ నిర్వాసితుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

### - సిపిఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాముని గోపాలస్వామి డిమాండ్

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, అక్టోబర్ 24, (తెలంగాణ పత్రిక)మల్లన్న సాగర్ నిర్వాసితుల సమస్యలు, కాలనీలోని మౌలిక వసతుల సౌకర్యాల సమస్యలు వెంటనే పరిష్కరించాలని సిపిఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాముని గోపాలస్వామి డిమాండ్ చేశారు. గజ్వేల్ లో గురువారం స్థానిక విలేకరులతో సిపిఎం బృంద సభ్యులతో కలిసి మాట్లాడుతూ మల్లన్న సాగర్ నిర్వాసితుల సమస్యలు గత ప్రభుత్వం పరిష్కరించడంలో విఫలమైందని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టి సారించి పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రాజెక్టు భూసేకరణ సమయంలో నిర్వాసితులు వారి సమస్యల పరిష్కారం కోసం చేసిన పోరాటం దేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా గొప్ప పోరాటంగా గుర్తింపు వచ్చిందని అన్నారు. పోరాటాల ఫలితంగానే నిర్వాసితులు కొన్ని హక్కులు సాధించుకున్నప్పటికీ ఇప్పటికీ నిర్వాసితులకు అప్పటి ప్రభుత్వం చెప్పిన గుడికి గుడి, బడికి బడి, ఇల్లుకు ఇల్లు, నిర్వాసితులకు ఉపాధి హామీల మాటలు ప్రశ్నార్థకంగానే మిగిలిపోయాయని నిర్వాసిత కాలనీలో కుటుంబ సభ్యులు చనిపోతే దహన సంస్కారాలు చేయడానికి స్మశానవాటికలు సైతం నిర్మించలేదని అన్నారు. ఇప్పటికీ ముంపు బాధితులకు సంపూర్ణ న్యాయం జరగలేదని అన్నారు. ఇప్పటికి బాధిత కుటుంబాలు, యువకులు, వృద్ధులు ఎదురుచూస్తున్న నష్టపరిహారాలు, ప్యాకేజీలు, ఇండ్లు, ప్లాట్లు రాక ఎప్పుడొస్తాయని ఎదురుచూస్తూ మనోవేదనకు గురవుతున్నారని, కొందరు మనోవేదనకు గురై చనిపోతున్నారని, ఇప్పటికైనా ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంలోని అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రతి నిర్వాసిత కుటుంబానికి న్యాయం జరిగే విధంగా తొందరగా చర్యలు తీసుకోవాలని కోరారు. సమస్యలు పరిష్కారం కాని పక్షంలో నిర్వాసితుల మద్దతుతో మరో పోరాటం చేయడానికి ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామని



హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్, సందబోయిన ఎల్లయ్య, గజ్వేల్ సిపిఎం నాయకులు బండ్ల స్వామి పాల్గొన్నారు.

## వీరన్నపేట పాఠశాలలో పలు అభివృద్ధి పనులు



చేర్యాల, అక్టోబర్ 24, (తెలంగాణ పత్రిక): చేర్యాల మండలంలోని వీరన్నపేట హైస్కూల్లో బాలుర టాయిలెట్స్ నిర్మాణానికి గురువారం గ్రామ పెద్దల సమక్షంలో ముగ్గుపోసి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి సహకారంతో ప్రభుత్వం నుండి మంజూరి అయిన 3 లక్షల 50 వేల రూపాయల నిధులతో విద్యార్థుల సౌకర్యార్థం బాలురకు మరుగుదొడ్ల నిర్మాణాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు. నిధుల మంజూరీకి సహకరించిన కొమ్మూరి ప్రతాప్ రెడ్డికి గ్రామం తరపున వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తొమ్మిదవ వార్డులో సీసీ రోడ్డు పనుల పరిశీలన

చేర్యాల, అక్టోబర్ 24, (తెలంగాణ పత్రిక): చేర్యాల మున్సిపల్ పరిధిలోని తొమ్మిదవ వార్డులో చేపట్టిన సీసీ రోడ్డు పనులను మున్సిపల్ చైర్ పర్సన్ అంకుగారి స్వరూపారాణి శ్రీధర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నాగేందర్ లు గురువారం ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాణ్యతతో పనులు చేయాలని, ప్రజలకు సౌకర్యంగా నిర్మాణం చేయాలని, లేనిపక్షంలో బిల్లులను నిలిపివేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# మత్తు పదార్థాలపై అవగాహన సదస్సు

**- పాల్గున్న జిల్లా ఇంచార్జీ సోమనాథ్ మరియు పట్టణ సీఐ వెంకట నారాయణ**

బోధన్ నియోజకవర్గం ప్రతి నిధి అక్టోబర్ 24 ( తెలంగాణ పత్రిక )బోధన్ పట్టణం లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం రోజున మాదక ద్రవ్యాలపై అవగహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో ఆంటీ నారకోటిక్ జిల్లా ఇంచార్జ్ సోమనాథ్ మాట్లాడుతూ విద్యార్థులు తమ భావి తరాల భవిష్యత్తును మత్తు పదార్థాలకు బానిసై నాశనం చేసుకోవద్దని మత్తు పదార్థాలకు దూరం ఉండాలని విద్యార్థులకు అన్నారు. మత్తు పదార్థాలపై ఏమన్నా సమాచారం ఉంటే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు.తదనంతరం పట్టణ సీఐ వెంకట నారాయణ మత్తు పదార్థాల నుండి ఆరోగ్య సమస్యలు వస్తాయని



క్లుప్తంగా అవహగాన విద్యార్థులకు చేసారు.ఈ కార్యక్రమం లో విద్యార్థులు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, లెక్చరర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తగిలి వ్యక్తి మృతి

తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ అక్టోబర్ 24: విద్యుత్ తీగలు తగిలి రైతు మృతి.మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని రుద్రారం గ్రామానికి చెందిన నల్లగంతుల ఎల్లయ్య(40) గురువారం ఉదయం 10 గంటల సమయంలో అదే గ్రామానికి చెందిన రత్నమాల పొలం కౌలుకు చేస్తూ పొలంలో మోటరు ఆన్ చేయుటకు వెళ్లడం ద్వారా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగలడంతో వైద్య చికిత్స నిమిత్తం మిర్యాలగూడ జ్యోతి హాస్పిటల్ కు తరలించగా డాక్టర్లు పరీక్షించి మరణించినాడని తెలియజేయడం జరిగినది. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మిర్యాలగూడకు గవర్నమెంట్ హాస్పటల్ తరలించారు.మృతుని భార్య రేణుక ఇచ్చిన దరఖాస్తు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్సై వివరాలు తెలిపారు.



# దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు

**- నంగునూరు పీఏసీయస్ చైర్మన్ కోల రమేష్ గౌడ్**

నంగునూరు, అక్టోబర్ 24 (తెలంగాణ పత్రిక):దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని నంగునూరు పీఏసీఎస్ చైర్మన్ కోల రమేష్ గౌడ్ అన్నారు. గురువారం సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంతో పాటు గణపురం, అక్కెనపల్లి, సిద్దన్నపేట, కోండంరాజుపల్లి గ్రామాలలో సొసైటీ ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు మధ్యవర్తులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్ద మాత్రమే ధాన్యాన్ని అమ్ముకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సరిత, ఆర్.ఐ లింగం, రైతులు, హమాలీ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# దాతల సహకారంతో ప్రజలకు మెరుగైన సౌకర్యాలు

**- నంగునూరు తహశీల్దారు సరిత**

**- వంగ రాజేశ్వర్ రెడ్డి ఆర్థిక సాయంతో ఫ్యాన్లు, కూర్చిలు**

నంగునూరు, అక్టోబర్ 24 (తెలంగాణ పత్రిక):దాతల సహకారంతో ప్రభుత్వ కార్యాలయాల్లో కార్పొరేట్ సంస్థలు అందించే సౌకర్యాలు ప్రజలు పొందవచ్చని సిద్దిపేట జిల్లా నంగునూరు మండల తహశీల్దారు సరిత అన్నారు. గురువారం సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం కేంద్రంలోని తహశీల్దారు కార్యాలయానికి వంగ రాజేశ్వర్ రెడ్డి ఆర్థిక సహకారంతో రూ. 25 వేల రూపాయలు విలువ గల ఫ్యాన్లు, కూర్చిలు వస్తువులు తహశీల్దారు సరిత, రెవెన్యూ ఇన్స్పెక్టర్ లింగంకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దాతలు ఈ విధంగా సహకారాలు అందిస్తే కార్యాలయానికి వచ్చే ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తామన్నారు. అనంతరం వంగ రాజేశ్వర్ రెడ్డిని తహశీల్దారు సరిత, రెవెన్యూ ఇన్స్పెక్టర్ లింగం,



కార్యాలయ సిబ్బంది అభినందించారు. ఈ కార్యక్రమంలో వివిఆర్ టీం సభ్యులు అనంతరం రఘుపతి, బీఆర్ఎస్వీ ప్రధాన కార్యదర్శి కశబోయిన సంపత్ యాదవ్, సిహెచ్. మధు, కొల శ్రావణ్ గౌడ్, సురేష్, వంశీ తదితరులు పాల్గొన్నారు

# చలో హైదరాబాద్ విజయవంతం చేయండి

**- సిఐటియూ నాయకులు మల్లేష్**

శంషాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 24,తెలంగాణ పత్రిక..రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపల్ లొ చలో హైదరాబాద్ కార్యక్రమానికి మున్సిపాలిటీ సిబ్బంది తరలి రావాలని సీఐటీయూ నాయకులు మల్లేష్ పిలుపునిచ్చారు.శుక్రవారం రోజున హైదరాబాద్ లో ఉన్న సిడిఎంఏ ఆఫీస్ ముందు తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ కార్మికులు అందరు జీతాలు కొరకు పర్మినెంట్ కొరకు, కనీస వేతనాలు 26 వేల రూపాయలు ఇవ్వాలని ధర్నా నిర్వహించనున్నమన్నారు. శంషాబాద్ మున్సిపల్ కార్మికులు కూడా ధర్నాలో పాల్గొనడానికి పని బందు చేసి ధర్నా ను విజయవంతం చేయడానికి మున్సిపల్ కమిషనర్ శంషాబాద్ చైర్ పర్సన్ సుష్మ మహేందర్ రెడ్డి కి వినతిపత్రం అందజేశారు.. ఈ కార్యక్రమం లో సీఐటీయు నాయకులు మల్లేష్,మున్సిపల్ కార్మికులు డి. నాగేష్ టి. ఎస్ ప్రవీణ్ ఎస్ రవి,



దశరథ్, సాగర్ గోపాల్ సత్తయ్య చంద్రయ్య ఖదీర్ సంపత్ ఎం. రాజు డి.యాదగిరి పి. సజీవ పాల్గొన్నారు.

# భద్రత స్కీమ్ బాసటగా నిలుస్తుంది

**- మృతుడైన సలీమ్ హెడ్ కానిస్టేబుల్ కుటుంబ సభ్యులకు భద్రత ప్రమాద భీమా చెక్కును అందించిన సీపీ**

సిద్దిపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 24 (తెలంగాణ పత్రిక): పోలీస్ సిబ్బంది కుటుంబాల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ పోలీసు శాఖ కృషి చేస్తుందని పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధ అన్నారు. గురువారం మృతుడు సలీమ్ హెడ్ కానిస్టేబుల్ కుటుంబ సభ్యులకు భద్రత ప్రమాద భీమా చెక్కును పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ అందజేశారు. ఈసందర్భంగా సిపి మాట్లాడుతూ పోలీసు కుటుంబాలకు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి భద్రత స్కీమ్ బాసటగా నిలుస్తుందని తెలిపారు. పోలీస్ సిబ్బంది కుటుంబాల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ పోలీసు శాఖ కృషి చేస్తుందన్నారు. సిద్దిపేట త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న సలీమ్, గత నాలుగు నెలల క్రితం అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించడం జరిగింది. సలీమ్ కుటుంబ సభ్యులకు పోలీసు డిపార్ట్మెంట్ భద్రత స్కీమ్ ద్వారా రూ. 7,90,000 చెక్కును కమిషనర్ కార్యాలయంలో అందజేయడం జరిగింది. భద్రత పథకం సిబ్బంది కుటుంబాలకు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి బాసటగా నిలుస్తుందన్నారు పోలీసు కుటుంబ సభ్యులకు ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా వచ్చి కలవాలని సూచించారు. డిపార్ట్మెంట్ నుండి ప్రభుత్వం నుండి వచ్చే డబ్బులను సక్రమంగా వినియోగించుకోవాలని కుటుంబ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఓ యాదమ్మ, రాష్ట్ర పోలీస్ సంఘం ఉపాధ్యక్షులు మన్నె రవీందర్ రెడ్డి, సలీమ్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**- ఏపీఎం యాదగిరి**

దౌల్తాబాద్, అక్టోబర్ 24, (తెలంగాణ పత్రిక):రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని దౌల్తాబాద్ ఐకెపి ఎపిఎం యాదగిరి పేర్కొన్నారు. మండల పరిధిలోని పలు గ్రామాలలో గురువారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని పేర్కొన్నారు. కావున రైతులు దళారుల నమ్మి మోసపోకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ధాన్యంలో నాణ్యత ప్రమాణాలు పాటించి ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధరను పొందాలని సూచించారు. ఐకెపి కేంద్రాలను రైతులకు అవసరమైన కనీస వసతులను సమకూర్చుకోవాలని ఆయన సీఏ లకు సూచించారు. అకాల వర్షాలు కురుస్తున్న



కారణంగా రైతులు అప్రమత్తంగా ఉండి ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పలువురు సీసీలు, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, సిఏలు, మహిళా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఖరీఫ్ ఆశలు ఆవిరి

**- వరిని దెబ్బతీసిన ఈదురు గాలులు**

**- వరుస తుఫాన్ తో నీట మునిగిన పైర్లు**

**- కోత దశలో పంటకు నష్టం.. రైతాంగం కుదేలు**

**- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుట్టల సందీప్ మాదిగ**

తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ అక్టోబర్ 24:ఆరుగాలం శ్రమించి ఎన్నో వ్యయ ప్రయసాలకోర్చి సాగు చేసిన వరి పంట కోత దశలో నేలమట్టమైంది. గంపెడంత ఆశతో ఉన్న రైతాంగాన్ని ప్రతికూల వాతావరణ పరిస్థితులు దెబ్బతీశాయి. గత 15 రోజులుగా వరుసగా కురుస్తున్న వర్షాలకు చేతికంద వచ్చిన వరి పూర్తిగా రైతాంగం దిక్కు తోచని స్థితిలో కొట్టుమిట్టాడుతోంది. సాగర్ ఆయకట్టులోని వేములపల్లి గ్రామంలో వందలాది ఎకరాల వరి పైరు నేలకు వాలి వ్యవసాయ క్షేత్రంలో నిలిచిన వరద నీటిలో పాచిపోతుంది. మరో వారం పది రోజుల్లో పంట చేతికి వచ్చే అవకాశం ఉండగా ఈ పరిస్థితి ఎదురుపడడంతో రైతాంగం దిక్కుతోచని స్థితిలో పడింది. ప్రతికూల వాతావరణ పరిస్థితులతో దిగుబడులు సైతం తగ్గే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఎకరాకు 40 వేల పైగా పెట్టుబడి పెట్టి సాగు చేసిన సన్నాలు చేతికొచ్చే పరిస్థితి లేకపోవడంతో అప్పుల ఊబిలో రైతాంగం తూర్పు పోయే ప్రమాదం ఏర్పడింది. ఇదిలా ఉంటే కౌరు రైతుల పరిస్థితి మరి అధ్వానంగా



తయారైంది వ్యవసాయ కార్మికులు కౌలుకు తీసుకున్న భూమిలో సాగుచేసిన వరి పూర్తిగా దెబ్బతీయడంతో ఎటు పాలు పరిస్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. ప్రభుత్వం పంట నష్ట పరిహారం చెల్లింపు విషయంలో ఎలాంటి స్పష్టమైన ప్రకటన జారీ చేయకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు మరోవైపు వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయి పర్యటన జరిపి పంట నష్టాన్ని అంచనా వేయడంలో విఫలమవుతున్న నేపథ్యంలో రైతులు అధికారుల రాక కోసం ఎదురు చూడాల్సిన దుస్థితి ఏర్పడింది. అధికార ప్రజా ప్రతినిధులు సైతం పంట నష్టాన్ని తెలుసుకునే ప్రయత్నం చేయకపోవడంపై రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ యంత్రాంగం వ్యవసాయ క్షేత్రాలు పర్యటించి పంట నష్టాన్ని అంచనా వేసి ఆర్థికంగా ఆదుకునే ప్రయత్నం చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# 25 న చేపట్టిన మాలల మహాపాదయాత్రను జయప్రదం చేయండి

చేర్యాల, అక్టోబర్ 24, (తెలంగాణ పత్రిక): జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ నేతృత్వంలో ఈ నెల 25న చేపట్టిన మాల మహానాడు పాదయాత్రను జయప్రదం చేయాలని సిద్దిపేట జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి చందా శ్రీకాంత్ పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 25 నుండి డిసెంబర్ ఒకటవ తేదీ వరకు భద్రాచలం నుండి రాష్ట్ర రాజధాని హైదరాబాదు వరకు 16 జిల్లాలు 30 నియోజకవర్గాల మీదుగా దాదాపు వెయ్యి



కిలోమీటర్ల పాదయాత్ర నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ యాత్రలో మాలలు అధికంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. దళితులను నచ్చిందని చేసే విధంగా వర్గీకరణ చేశారని, అది రాజ్యాంగ విరుద్ధమైన తీర్పని అందుకే పాదయాత్ర చేపట్టామని అన్నారు. రిజర్వేషన్లు ఎత్తివేసే కార్యక్రమంలో భాగంగా బీజేపీ ప్రభుత్వం ఈ పని చేసిందని ఆరోపించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దళితులను విడదీసే కుట్రను విరమించుకునేలా సత్తా చాటేందుకు పాదయాత్రలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# చేర్యాలను రెవిన్యూ డివిజన్ చేయాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన

చేర్యాల, అక్టోబర్ 24, తెలంగాణ పత్రిక: ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారం సీఎం రేవంత్ రెడ్డి చేర్యాలను వెంటనే రెవిన్యూ డివిజన్ గా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గురువారం స్థానిక పాత బస్టాండ్ వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్ష కార్యదర్శులు ఆముదాల రంజిత్ రెడ్డి, దాసరి ప్రశాంతులు మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాలుగా డివిజన్ కోసం అనేక పోరాటాలు నిర్వహించామని గత బిఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోకుండా అధికారం కోల్పోయిందని, ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఎన్నికల హామీ ప్రకారం చేర్యాలను రెవిన్యూ డివిజన్ చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా జనగామ సభలో అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లో చేర్యాలను రెవెన్యూ డివిజన్ చేస్తామని హామీ ఇచ్చి పది నెలలు గడిచిన పట్టించు కోవడంలేదని అన్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఎలాంటి ఉద్యమాలకు తావివ్వకుండా వెంటనే డివిజన్ గా ప్రకటించవచ్చునని జేఏసీ పేరిట



ఎందుకు కాలయాపన చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తాడూరి భరత్ కుమార్, తాడూరు విక్రమ్ ప్రసాద్, రంజిత్, రాజు, శివ, ప్రశాంత్, ప్రవీణ్, భరత్, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక మాఫియా నుంచి రక్షణ కల్పించాలి..

**- నల్ల బ్యాడ్జీలతో రెవెన్యూ ఉద్యోగుల నిరసన..**

( తెలంగాణ పత్రిక) నెల్లికుదురు అక్టోబర్ 24: ఇసుక అక్రమ మాఫియా నుంచి తమకు రక్షణ కల్పించాలని కోరుతూ మండల కేంద్రం నెల్లికుదురు తాసిల్దార్ కోని చింతల రాజు డిటి తరంగిణి, ఆర్ ఐ ఎండి అబ్దుల్ రహమాన్ తో పాటు ఉద్యోగులు గురువారం నల్ల బ్యాడ్జీలు ధరించి తహసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా తహసిల్దార్,డీటీ,ఆరై లు మాట్లాడుతూ.. మండలంలోని బ్రాహ్మణ కొత్తపల్లి శివారు ఆకేరు వాగు నుంచి ఇసుక అక్రమ రవాణాకు పాల్పడుతున్న జెల్ల యాకయ్య ట్రాక్టర్ ను అడ్డుకున్న తమను యాకయ్య ఇష్ట మొచ్చిన రీతిగా దుర్భాషలాడుతూ చంపుతామని దాడికి యత్నించారన్నారు. తక్షణమే ఆయనపై కఠిన చర్యలు తీసుకొని ఇసుక విజిట్ కు వెళ్లే రెవెన్యూ అధికారులకు రక్షణ కల్పించాలని ఉన్నతాధికారులను కోరారు. ఈ సమస్యలు



పునరావృతం కాకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో రెవిన్యూ ఉద్యోగులు సిబ్బంది ఎం శేఖర్,రాజు,ఉమేష్, దివ్య,రాజు, కవిత తదితరులు పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీ పై చర్చకు సిద్ధమా

- అకాల వర్షంతో రైతులకు తీవ్ర నష్టం
-కొనుగోలు కేంద్రాలలో కనీస వసతులు కరువు
-ఎమ్మెల్యే కవ్వంపల్లి పై మాజీ ఎమ్మెల్యే రసమయి ధ్వజం

ఇల్లంతకుంట – అక్టోబర్ 24 (తెలంగాణ పత్రిక) రైతు రుణమాఫీ పై మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చర్చకు సిద్ధమా అని మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ వాక్యానించారు. గురువారం ఇల్లంతకుంట మండలకేంద్రంలోని మాజీ జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రసమయి బాలకిషన్ మాట్లాడుతూ రైతు సమస్యలపై ఎమ్మెల్యే కవ్వంపల్లికి సోయి లేదని, కమిషన్ల మీద వున్న శ్రద్ధ రైతు రుణమాఫీ పై లేదని అన్నారు. అలాగే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నారు తప్ప ఎక్కడ కూడా లారీలు మిల్లులకు పోవడం లేదని, సరైన సమయంలో ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో రైతులు దళారులకు ధాన్యాన్ని విక్రయించి మోసపోతున్నారని అన్నారు. అలాగే రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని భరోసా ఇచ్చే పరిస్థితి లేదని, రైతులు కొనుగోలు కేంద్రాలకు తెచ్చిన ధాన్యాన్ని విక్రయించేందుకు, కనీస వసతులు, గోనె సంచులు సమకూర్చే అసమర్థ ప్రభుత్వాన్ని రైతులు నమ్మే పరిస్థితి లేకనే దళారులకు ధాన్యాన్ని అమ్మి మోసపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరుగాలం కష్టపడి అకాల వర్షంతో పంటలకు తీవ్ర నష్టం కలిగిన పట్టించుకునే నాధుడే కరువయ్యాడని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి, సెస్ డైరెక్టర్ రవిందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కేతిరెడ్డి అనసూయ-వెంకటనర్సింహ రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ గొడుగు తిరుపతి, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు జంగిటి రమేష్, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ కోసం పని చేసే వారికి గుర్తింపు

- గ్రంథాలయ చైర్మన్ అన్నయ్య గౌడ్

సుల్తానాబాద్,అక్టోబర్-24 (తెలంగాణ పత్రిక):కాంగ్రెస్ పార్టీ కోసం అంకిత భావంతో పని చేసే వారికి ఎప్పటికైనా తగిన గుర్తింపు లభిస్తుందని జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ అన్నారు. పెద్దపెల్లి జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా నియమించబడ్డ అన్నయ్య గౌడ్ ను పెద్దపల్లి కాంగ్రెస్ నాయకులు గురువారం పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. అన్నయ్య గౌడ్ నియమాకానికి సహకరించిన రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్, ఎమ్మెల్యేలు చింతకుంట విజయ రమణారావు, ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాబోవు రోజుల్లో కూడా ఇలా కష్టపడ్డ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు సముచిత న్యాయం చేయాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు భూషణవేణి సురేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి



దొడ్డుపల్లి జగదీష్, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు బండారి సునీల్ గౌడ్, యువజన కాంగ్రెస్ నాయకులు గంగుల సంతోష్, గౌడ సంఘం నాయకులు పడాల సతీష్ గౌడ్ పాల్గొన్నారు.

# రైతు భరోసా పేరుతో రైతులను మోసం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం

- మున్సిపల్ వైస్ చైర్మన్ జుబేర్

బాన్సువాడ ఆర్ సి అక్టోబర్ 24 తెలంగాణ పత్రికనిజామాబాద్ జిల్లా బాన్సువాడ నియోజకవర్గం అన్నదాతలు కాంగ్రెస్ ప్రభుత్వం పై కన్నెర్ర చేశారని ఎన్నికల ముందు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు రైతు భరోసా మర్చిపోయిందని అన్నారు పంటలు కొరకు వచ్చిన పంటకు రైతు భరోసా ఇవ్వకపోవడం సిగ్గుచేటునారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 6 ఆరు గ్యారెంటీలను అట్టకెక్కించారని విమర్శించారు రైతుబంధును తుంగలో తొక్కి సగం మందికి మాత్రమే రైతు రుణమాఫీ చేయడం జరిగిందని అన్నారు రైతు భరోసా ఇప్పటివరకు దాని ఊసే లేదన్నారు రైతు బంధు రైతు భరోసా లేకుండానే సగం మందికి రుణమాఫీ ఇచ్చి చేతులు దులుపుకున్నారని ఎద్దేవా చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 100 రోజుల్లో 100% రుణమాఫీ చేస్తాం అన్నారు ఎక్కడికి పోయారు ని రైతన్నలు ప్రశ్నిస్తున్నారని అన్నారు వెంటనే ఎన్నికల ముందు అడ్డగోలు ఇచ్చిన 6 గ్యారెంటీలతోపాటు రైతుబంధు రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు రైతు లేనిదే రాజ్యం లేదు కాబట్టి రైతుకు అన్ని విధాల అండగా ఉండాలంటూ,రైతులకు సమయానుకూలంగా రైతు భరోసా ఇచ్చి రైతులను ఆదుకోవాలని



డిమాండ్ చేస్తూ రైతు భరోసా ఎగవేత చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి నిరసనగా ఈ రోజు మొస్ర మండల కేంద్రంలో కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో మోచి గణేష్ మాధవరెడ్డి మాజీ సర్పంచ్ విట్టల్ యం.డి అఫ్రోజ్,రమేష్ యాదవ్,పసుల ప్రశాంత్,రాము రెడ్డి,కొతిమీర కార్ విజయ్,గొల్ల ప్రశాంత్,గణేష్ అలీమ్ అప్సర్ బాబా హర్షద్ గొల్ల నరేందర్ లక్ష్మణ్ కరిం మక్బుల్ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చెంగిచెర్లలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల నూతన భవన ప్రారంభోత్సవం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ఉప్పల్, అక్టోబర్ 24( తెలంగాణ పత్రిక) చెంగిచెర్ల లో ప్రభుత్వ ఉన్నత పాఠశాల నూతన భవన ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఈటెల రాజేందర్,చామకూర మల్లారెడ్డి, మేయర్ తోటకూర అజయ్ యాదవ్, సింగిరెడ్డి పద్మారెడ్డి బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చెంగిచెర్ల లో టెక్నిప్ ఎఫ్ఎంసి సంస్థ సహకారంతో నూతనంగా నిర్మించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవన సముదాయము ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్,మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి,బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ డిప్యూటీ మేయర్ కొత్త ప్రవంతి కిషోర్ గౌడ్, కార్పొరేటర్లు శ్రీ సింగిరెడ్డి పద్మా రెడ్డి బింగి జంగయ్య యాదవ్ ,కొత్త లక్ష్మీ రవి గౌడ్ ,కొత్త చందర్ గౌడ్ సీసా వెంకటేష్ గౌడ్ సామల పవన్ రెడ్డి ,కుంభం కిరణ్ కుమార్ రెడ్డి భుక్యా సుమన్ టెక్నిప్ ఎఫ్ఎంసీ సంస్థ ప్రతినిధులుతదితరులు పాల్గొన్నారు.పేద విద్యా వికాసం కోసం టెక్నిప్ సంస్థ ఆత్మాభినివ సౌకర్యాలతో తరగతి గదులు నిర్మించి ఎనలేని కృషి చేస్తుందని, అభినందిస్తూ దిన దిన అభివృద్ధి చెందుతున్న చెంగిచెర్ల పరిసర ప్రాంత విద్యార్థులకు పాఠశాల ఎంతో ఉపయోగపడుతుందని పలువురు ముఖ్య అతిథులు అన్నారు ఈ కార్యక్రమంలో బోడుప్పల్ టిఆర్ఎస్ నాయకులు,బిజెపి నాయకులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.







# రుద్రూర్ మండలం భారీ ర్యాలీ హిందూ సంఘ నాయకులు

బాన్సువాడ ఆర్ సి అక్టోబర్ 24 తెలంగాణ పత్రిక నిజామాబాద్ జిల్లా బాన్సువాడ నియోజకవర్గం హైదరాబాద్ లోని ముత్యాలమ్మ దేవాలయంలో గల ముత్యాలమ్మ విగ్రహాన్ని,పలు హిందూ దేవాలయాల పై కొంత మంది దుండగులు దాడులు చేసి, విగ్రహాలను ధ్వంసం చేయడాన్ని నిరసిస్తూ హిందూసంఘాలు, విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్,హిందూ వాహిని ఆధ్వర్యంలో రుద్రూర్ మండల కేంద్రంలోని లో బంద్ నిర్వహించారు. రుద్రూర్ మండల కేంద్రంలోని గురువారం జేయన్సీ కాలనీలో గల హనుమాన్ మందిరం నుండి అంగడి బజార్ లోని గణపతి ఆలయం వరకు ర్యాలీ నిర్వహించారు.రుద్రూర్ మండల కేంద్రంలో దుకాణ సముదాయాలు, వ్యాపార సముదాయాలు,వాణిజ్య సముదాయాలు స్వచ్ఛందంగా శాంతియుతంగా బంద్ పాటించారు.ఈ సందర్భంగా హిందూ సంఘాల నాయకులు మాట్లాడుతూ.హిందూ దేవాలయాల జోలికొస్తే సహించేది లేదని హెచ్చరించారు.అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ తారాబాయి కి వినతిపత్రం



అందజేశారు.రుద్రూర్ మండల కేంద్రంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో హిందూ సంఘాల నాయకులు పార్శి మురళి, ప్రశాంత్ గౌడ్,హరికృష్ణ,శ్రీకాంత్ గౌడ్,కటికే రామ్ రాజ్,నిఖిల్, రాజు,వివిధ మండలాల హిందూ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రిపోర్టర్ నాగయ్య మృతి రిపోర్టర్ల వృత్తికి తీరని లోటు

- 1,లక్ష రూ...ఆర్థిక సహాయం కుటుంబానికి భరోసా..ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ అక్టోబర్ 24:మిర్యాలగూడ మండలం అవంతిపురం గ్రామానికి చెందిన పొడి శెట్టి నాగయ్య (40) ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స పొందుతూ బుధవారం నాడు మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి నాగయ్య పార్థివ దేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి బి ఎల్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 1,00,000(లక్ష) రూపాయల ఆర్థిక సహాయం చేసి వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,బి.ఎల్.ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.



# జర్మన్ పార్లమెంట్ వ్యాపార ప్రతినిధి బృందంతో ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు భేటీ

తెలంగాణ పత్రిక జుక్కల్ ప్రతినిధి:స్టేట్ పార్లమెంట్ అధ్యక్షుడు హెండ్రిక్ హెరింగ్ గారి నేతృత్వంలో జర్మన్ పార్లమెంట్ వ్యాపార ప్రతినిధి బృందంతో జరిగిన సమావేశంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విధానాలు, పథకాలు, ఉపాధి, పెట్టుబడులు తదితర అంశాల గురించి చర్చించడం జరిగింది.ఈ సమావేశంలో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ గ, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , ఎమ్మెల్యేలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# అకాల వర్షంతో నష్టపోయిన ప్రతి రైతు కు నష్టపరిహారం చెల్లిస్తాము

- రైతు బాంధవుడు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ అక్టోబర్ 24:మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని వేములపల్లి మాడ్గులపల్లి మండలాల్లో అకాల వర్షాల కారణంగా పంట నష్టం జరిగిన పంట పొలాలని అధికారులతో కలిసి సందర్శించిన మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి రైతులతో కలిసి నష్టపోయిన పంటలను పరిశీలించారు.జిల్లా కలెక్టర్ కి వీడియో కాల్ ద్వారా జరిగిన పంట నష్టాన్ని చూపించి నష్టపోయిన ప్రతీ రైతులు న్యాయం జరిగే విధంగా వారికి తగిన నష్టపరిహారం చెల్లించాలని కోరారు. అనంతరం రైతులతో మాట్లాడుతూ రైతులు ఎవ్వరూ అధైర్య పడకండి నష్టం జరిగిన ప్రతీ రైతుకి మేము అండగా ఉండి తగిన నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటాము.రైతులు కష్టాల్లో ఉన్నారు అంటే ఎక్కడిదాకా నైనా వెళ్ళడానికి మేము సిద్ధంగా ఉన్నాము అని రైతులకు ధైర్యం ఇచ్చారు.అలాగే నష్టపోయిన ప్రతీ ఒక్క రైతు వివరాలు సేకరించి ఉన్నత అధికారులకు తెలియజేయాలని వారితో



పాటు వచ్చిన అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ వ్యవసాయ శాఖ అధికారులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మల బోయిన అర్జున్ వేములపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పుట్టల కృపయ్య కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో ధృతరాష్ట్రుడి పాలన, రైతుల బతుకులు అస్తవ్యస్తం ఘట్కేసర్ మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్, అక్టోబర్ 24( తెలంగాణ పత్రిక) తెలంగాణ రాష్ట్ర జనాభాలో దాదాపు సగానికి పైగా వ్యవసాయం పై ఆధారపడిన రైతులు గత భారస పాలనలో పడ్డ కష్టాలను తమ రాజకీయ పెట్టుబడిగా చేసుకొని రైతు రుణమాఫీ,ఎకరానికి 7500 రైతు పెట్టుబడి సహాయం వంటి వాటి విషయంలో పూర్తిగా విఫలం అయిన రేవంత్ సర్కార్ రైతుల కష్టాలే పెట్టుబడిగా పండించిన పంటలకు 500 బోనస్ ఇస్తామన్న హామీ విషయంలో 15 రోజుల కింద మొదలైన కొనుగులు సెంటర్లు రైతుల కష్టాలను రెట్టింపు చేశాయి తప్పించి వారి కష్టార్జితానికి తగిన ప్రతిఫలం మాత్రం లభించడం లేదు అని,తెలంగాణ ఆర్థిక ముఖ చిత్రానికి జీవనాడి వంటి వ్యవసాయం పట్ల శీతకన్ను ప్రదర్శిస్తున్న కాంగ్రెస్ పార్టీ చేతకాని ప్రభుత్వం తప్పుకోవాలని హెచ్చరించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు ఘట్కేసర్ మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి....గురువారం



ఘట్కేసర్ మండలం ఎదులాబాద్,మాదారం గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాల వద్ద రైతులను సందర్శించి రైతులు పడుతున్న కష్టాలను విని బిజెపి పార్టీ తరఫున పంట కొనుగోళ్ల విషయంలో జరుగుతున్న అలసత్వంపై పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు...

# హిందూ, క్రైస్తవ స్మశానవాటికలలో మున్సిపల్ సిబ్బంది సహాయంతో శుభ్రం చేపించిన స్థానిక కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్, అక్టోబర్ 24( తెలంగాణ పత్రిక) దీపావళి ఆల్ సోల్స్ డే సందర్భంగా మీర్ పేట హౌసింగ్ బోర్డు కాలనీ డివిజన్ పరిధిలో లక్ష్మీనగర్ కాలనీ హిందూ మరియు క్రైస్తవ స్మశానవాటికలలో మున్సిపల్ సిబ్బంది సహాయంతో శుభ్రం చేపించిన స్థానిక కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్. అనంతరం వారు మాట్లాడుతూ పూర్వీకులను స్మరించుకుంటూ కుటుంబ సభ్యులను సమాధి చేసిన ప్రదేశంలో దీపాలు వెలిగించి హిందూ కుటుంబ సభ్యులందరూ సమాధుల వద్దకు వెళ్లి పూలతో సమాధులను అలంకరించి, పండుగ రోజు కుటుంబ సభ్యులంతా సాయంత్రం అక్కడే గడుపుతారని అన్నారు. అదే విధంగా క్రైస్తవ సోదరులు కూడా వారి కుటుంబంలో చనిపోయిన వారి గౌరవార్థం జ్ఞాపకార్థం వారిని స్మరించుకుంటు ఆల్ సోల్స్ డేను జరుపుకుంటారని కావున ఈ రెండు కార్యక్రమాల దృష్ట్యా ఇక్కడకు వచ్చే హిందూ క్రైస్తవ సోదరులకు సౌకర్యార్థం ఈ యొక్క



స్మశానవాటికలు శుభ్రం చేయిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులు సిబ్బందితో పాటు జవాన్ యాదగిరి ఎస్ఎస్ గోవర్ధన్ రెడ్డి స్థానిక నాయకులు వెంకటచారి తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్యను మర్యాదపూర్వకంగా కలిసిన గోపాలమిత్రులు



ఎలిగేడు, అక్టోబర్24, (తెలంగాణ పత్రిక)- పెద్దపెల్లి జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్యను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన గోపాలమిత్రులు మరియు సూపర్వైజర్లు, పెద్దపెల్లి జిల్లా గోపాలమిత్ర జిల్లా అధ్యక్షుడైన పెద్ద సమ్మయ్య, కార్యదర్శి తిరుపతి, మాట్లాడుతూ, బడుగు బలహీన వర్గాల నాయకుడైన అంతటి అన్నయ్యకు జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఇవ్వడం చాలా సంతోషకరమని తెలిపారు. పాల్గొన్నవారు గోపాలమిత్ర జిల్లా అధ్యక్షుడు అయిన పెద్ద సమ్మయ్య, కార్యదర్శి తిరుపతి, సురేష్, శ్రీకాంత్, పాల్గొన్నారు.

# వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ లో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహణ

**- పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా విద్యార్థినీ, విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహణ -ఎస్ ఐ మారుతీ**



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ.. అక్టోబర్.. 24తెలంగాణ పత్రిక పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్లో విద్యార్థుల కు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించినట్టు వేములవాడ రూరల్ ఎస్ ఐ మారుతీ తెలిపారు. ఈ సందర్బంగా రూరల్ ఎస్ ఐ విద్యార్థుల కు పోలీస్ శాఖలో అమలు అవుతున్న ఆధునాథ సాంకేతిక పరిజ్ఞానం గురించి, రిసెప్షన్ విధులు, ఫింగర్ ప్రింట్,బ్లూ కోల్ట్, డయల్ 100,షీ టీం, భరోసా సెంటర్ గంజాయి కిట్ పని తీరు, పోలీస్ శాఖలో ఉపయోగిసస్తున్న ఆయుధాలు, పోలీస్ రికార్డ్స్,పోలీస్ స్టేషన్ పని తీరుపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో పోలీస్ స్టేషన్ సిబ్బంది, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఈ నెల 28న ఉమ్మడి జిల్లా సదస్సు

**- జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి బి వినోద్ కుమార్**

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 24 (తెలంగాణ పత్రిక):- ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఈ నెల 28వ తేదీన ఉదయం 9 గంటలకు ఉమ్మడి జిల్లా సదస్సులో భాగంగా బహిరంగ విచారణ నిర్వహించడం జరుగుతుందని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి బి వినోద్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల కమీషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న బహిరంగ విచారణకు జిల్లా వెనుకబడిన తరగతుల, సంచార జాతుల ప్రతినిధులు, సభ్యులు, స్వచ్ఛంద సంస్థలు, అన్ని బిసి కులాల సంక్షేమ సంఘాల ప్రతినిధులు తమ ప్రాతినిధ్యాలతో తప్పకుండా హాజరు కావాలని తెలిపారు.

# రాజకీయ పార్టీల ప్రతినిధులతో వేములవాడ ఆర్డీఓ సమావేశం



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ.. అక్టోబర్.. 24తెలంగాణ పత్రిక ఆర్డీఓ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆర్డీఓ రాజేశ్వర్ సమావేశం నిర్వహించారు. పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికల కోసం ఓటరు నమోదు ప్రక్రియపై సమీక్షించారు. ఫారం 18 ద్వారా, ఉపాధ్యాయులు ఫారం 19 ద్వారా ఓటరు నమోదు చేసుకోవాలని సూచించారు. 6 నవంబర్ 2024 లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో తహసీల్దార్ మహేశ్ కుమార్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు

# వేములవాడ రాజన్న ఆలయ ప్రాంగణంలో కోతిపిల్లకు చికిత్స



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ.. అక్టోబర్.. 24 తెలంగాణ పత్రిక దక్షిణ కాశీగా పేరొందిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో కోతి పిల్ల ప్రమాదానికి గురై నడవలేని స్థితిలో ఉంది. ఇదీ గమనించిన ఆలయ ఈఓ కె .వినోద్ రెడ్డి వెంటనే గోశాలలో విధులు నిర్వహిస్తున్న వెటర్నరీ డాక్టర్లను పిలిపించి చికిత్స చేపించారు.

# ఇష్టానుసారంగా నడిపిస్తున్న పిడిఎస్ బియ్యం దుకాణాలు





కామారెడ్డి జిల్లా అక్టోబర్ 24. తెలంగాణ పత్రిక ప్రతినిధికామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఇంద్రనగర్ కాలనీలో గల శ్రీ శివ సాయి ట్రేడర్స్ వ్యవసాయ పంటల ఉత్పత్తి పేరుతో షాపును నెలకొల్పి,పేరుకు మాత్రమే మక్కలు ,వడ్లు, చింతపండు ,చింత గింజలు,నూకలు కొంటున్నామని చెప్పడం జరుగుతుంది. కానీ ఉచితంగా కేంద్ర ప్రభుత్వం ఇస్తున్నటువంటి పిడిఎస్ బియ్యాన్ని కొంటున్నారు, ఇంత జరిగిన సివిల్ సప్లై అధికారులు పట్టించుకోవడం లేదు, కనీసం తనిఖీలు కూడా లేదు , లైసెన్స్ తీసుకోవడం ఒకటి వారు నడిపించే దందా మరొకటి పక్కదారి పడుతున్న పిడిఎస్ బియ్యాన్ని అధికారులు పట్టించుకోకపోవడం లేదు, ఇప్పటికైనా ఇలా కామారెడ్డి పట్టణంలో విచ్చలవిడిగా నూకలు, వడ్లు, చింతపండు, చింత గింజల పేర్లతో గల్లీకో దుకాణలు నడిపిస్తున్నారు. ఇలాంటి వారి పైన అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు.

# డాక్టర్ ఆర్య స్ డెంటల్ హాస్పిటల్ ను ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే



మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ఉప్పల్, అక్టోబర్ 24( తెలంగాణ పత్రిక) డాక్టర్ ఏ ఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని వెర్టెక్స్ పెర్ల్ డాక్టర్ ఆర్య స్ డెంటల్ హాస్పిటల్ ను ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.దంతాల సంరక్షణ కోసం వచ్చే ప్రజలకు అందుబాటులో వుంచి మంచి పేరు తెచ్చుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి, డాక్టర్ ఏ ఎస్ రావు నగర్ డివిజన్ కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, పావని రెడ్డి, కాసం మహిపాల్ రెడ్డి వెంకట హరి తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడలో మంత్రి సీతక్క పర్యటన



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం :- అక్టోబర్ 24. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- కొత్తగూడ మండల కేంద్రంలో, 25 అక్టోబర్ 2024 శుక్రవారం రోజున, తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశుసంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ (అనసూయ) సీతక్క పర్యటించనున్నారు. మోకాళ్ళపల్లి, పోగుల్లపల్లి, ఎదుల్లపల్లి పలు కార్యక్రమాలలో, అదేవిధంగా దుర్గారాం రోడ్డు, రామన్నగూడెం రోడ్డు, ముష్మి రోడ్డు ఫౌండేషన్ ల కార్యక్రమాలలో పాల్గొంటారు. తదానంతరం ముష్మి తండాలో పలు అభివృద్ధి కార్యక్రమాలల్లో పాల్గొంటారు. కావున ఈ కార్యక్రమంలలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్, బూత్ కమిటీ, యువజన సంఘం, విద్యార్థి విభాగాలు, కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు లు సోషల్ మీడియా విభాగం, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొని విజయవంతం చేయలని, కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వజ్జ సారయ్య పిలుపునిచ్చారు.

# కోటి రూపాయల అవినీతికీ పాల్పడ్డ సొసైటీ పాలకవర్గం

**- బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి.. దోచుకున్న సొమ్మును రికవరి చేయాలి**
**- హరీష్ రావు ఒత్తిడితో తుతుమంత్రంగా విచారణ చేసి చేతులు దులుపుకున్న అధికారులు**
**- కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్**



సిద్దిపేట/ చిన్నకోడూరు, అక్టోబర్ 24 (తెలంగాణ పత్రిక): గడిచిన 10 ఏండ్ల పాలనలో హరీష్ రావ్ అనుచరులు, బీఆర్ఎస్ నాయకులు ఫార్మర్ అల్లీపూర్ పిఏసీఎస్ లో సుమారు కోటి రూపాయల అవినీతి జరిగిందని చిన్నకోడూరు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్ ఆరోపించారు. గురువారం చిన్నకోడూరు మండల కేంద్రంలోని అల్లీపూర్ సొసైటి ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం అయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ పాలనలో హరీష్ రావ్ అనుచరులు గడిచిన 10ఏండ్లలో గత చైర్మన్, పాలక వర్గం, ఇప్పుడున్న చైర్మన్,సీఈఓలు సుమారు కోటి రూపాయల వరకు అవినీతికి పాల్పడ్డారని గతంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి ధర్నా నిర్వహించి జిల్లా కలెక్టర్ కి పిర్యాదు చేస్తే అధికారం లో వున్నా బీఆర్ఎస్ నాయకులు, మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే హరీష్ రావ్ తమ అధికార బలంతో అధికారులను పూర్తి స్థాయిలో విచారణ చేయకుండా అడ్డుకున్నారని అన్నారు. అధికారం కోల్పోయాక తమ అనుచరుల అవినీతి బాగోతం ఎక్కడ బయటపడుతుందో అని హరీష్ రావు హుటా హుటిన సంబంధిత అధికారులతో తు తు మంత్రంగా విచారణ చేపించి సుమారు కోటి రూపాయల అవినీతి జరిగితే.. కేవలం 13 లక్షల కు మాత్రమే రికవరీ నోటీసులు ఇప్పించి అధికారులు చేతులు దులుపుకునే ప్రయత్నం చేశారని ఆరోపించారు. గడిచిన 10 ఏండ్లు లో మాజీ చైర్మన్ అల్లీపూర్ లో వున్నా సొసైటీ గోదాం ను అంతగిరి ప్రాజెక్ట్ లో భాగంగా పనులు చేస్తున్నా మెగా కంపెనీ సబ్ కాంట్రాక్టర్ పిఆర్జీ కంపెనీకి కిరాయికి ఇచ్చి లక్షల రూపాయలు దండుకొని సొసైటీ లెక్కల్లో మాత్రం చూపించలేదన్నారు. ఇట్టి విషయంపై అదికారులు స్పందించి సొసైటీ యాక్ట్ 51ప్రకారం గడిచిన 10 ఏండ్ల కాలంలో జరిగిన అవినీతి పై క్షుణ్ణంగా పూర్తి స్థాయిలో విచారణ చేసి రైతుల సొమ్మును రికవరీ చేసి పాలక వర్గాన్ని రద్దుచేయాలని అన్నారు. మాజీ చైర్మన్ ప్రస్తుత చైర్మన్ సీఈఓలపై శాఖ పరమైన చర్యలు తీసుకొని క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ అవినీతి బాగోతాన్ని ఉమ్మడి జిల్లా పెద్దలు మంత్రి దామోదర్ రాజానర్సింహా, జిల్లా ఇంచార్జీ మంత్రి కొండా సురేఖ, మంత్రి పొన్నం ప్రభాకర్, పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి దృష్టికి తీసుకెళ్ళనున్నట్టు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ సెక్రటరీ కోరిమి రాజు, వికలాంగుల విభాగం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సింగిరాల రాజు, కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శి పాకాల భూపతి రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి పొన్నాల రాజేష్, మండల కన్వీనర్ కొమ్ము ప్రశాంత్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు చాంద్ పాషా, ఫిషర్మెన్ జిల్లా కార్యదర్శి గుండు వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే నియామకం తేదీని వెంటనే ప్రకటించాలి

**- సీఎంకు విజ్ఞప్తి చేసిన టీజేఎంయూ రాష్ట్ర అధ్యక్షులు డీవీకే.రావు**
**- ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్**



వరంగల్ జిల్లా అక్టోబర్ 24(తెలంగాణ పత్రిక ప్రతినిధి) ఆర్టీసీ కార్మికులు వేయి కళ్ళతో ఎదురు చూస్తున్న ఆర్టీసీ ప్రభుత్వ విలీనం అపాయింటెడ్ తేదీని వెంటనే ప్రకటించి ఆర్టీసీ కుటుంబాలలో వెలుగులు నింపాలని ఆర్టీసీ తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ (టీజేఎంయూ) నూతన రాష్ట్ర అధ్యక్షులు డీవీకే. రావు, ప్రధాన కార్యదర్శి కె. హనుమంతు ముదిరాజ్ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు.బుధవారం హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆ సంఘం ఆధ్వర్యంలో నూతన రాష్ట్ర కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. టీజేఎంయూ రాష్ట్ర అధ్యక్షులుగా డీవీకే. రావు, ప్రధాన కార్యదర్శిగా కె. హనుమంతు ముదిరాజ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదే విధంగా వర్కింగ్ ప్రెసిడెంట్ గా వి. స్వాములయ్య, ముఖ్య ఉపాధ్యక్షులుగా పి. శ్రీనయ్య, అడిషనల్ జనరల్ సెక్రటరీగా కె. ప్రేమ్ నాథ్, ఉపాధ్యక్షులు గోలి యుగేందర్, జాల్ద వెంకటేశ్వర్లు, సంయుక్త కార్యదర్శులు పీకే. మూర్తి, వి. కళ్యాణి, అసిస్టెంట్ సెక్రటరీలు అరుణ, భాస్కర్, నరేందర్, లాల్ నాయక్, హనుమంతు రావు, హతీక్, సుధాకర్, నజీరుద్దీన్, సలహాదారులుగా సాయిలు, సురేందర్, యాదగిరి, పబ్లిక్ సిటీ సెక్రటరీ జీవన్ రామ్, కోశాధికారి పిఎస్ఎస్. రావులను టీజేఎంయూ రాష్ట్ర కమిటీగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డీవీకే రావు, హనుమంత్ ముదిరాజ్ మాట్లాడుతూ... గత ప్రభుత్వం 2023 సెప్టెంబర్ 15న గెజిట్ నోటిఫికేషన్ కూడా విడుదల చేసి సంవత్సర కాలం పూర్తయిందని, ఒకే ఒక్క విలీనం అపాయింటెడ్ డేట్ మిగిలి పోయిందని, దాని కోసం ఆర్టీసీ కార్మికులు ప్రతిరోజు ఎంతో ఆశతో వేయి కళ్ళతో ఎదురు చూస్తున్నారని, కావున విలీనం నియామక తేదీని వెంటనే అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# చిన్న పిల్లల గుండె వ్యాధులకు ఉచిత వైద్య శిబిరం

**- ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి**
**- వైద్య శిబిరంలో పిడియాట్రిక్ కార్డియాలజీ స్పెషలిస్ట్ లు అందుబాటులో ఉంటారు**
**- శిబిరానికి వచ్చే వారు పాత రిపోర్టులతో పాటు,తెల్ల రేషన్ కార్డు, ఆరోగ్య శ్రీ కార్డు తీసుకొని రావాలి**
**- అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్**



వనపర్తి జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక అక్టోబర్ 24 వనపర్తి జిల్లా అక్టోబర్ 26న వనపర్తి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చిన్న పిల్లల గుండె వ్యాధుల ఉచిత వైద్య శిబిరం – అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ గుండె సమస్యలు ఉన్న చిన్న పిల్లల కోసం అక్టోబర్ 26న జిల్లా కేంద్రంలో నిర్వహించే ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఎన్.ఎం.డి.సీ లిమిటెడ్ వారి సౌజన్యంతో హృదయ ఫౌండేషన్,హైదారాబాద్ వారి ఆధ్వర్యంలో శనివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 3.00 గంటల వరకు జిల్లా కేంద్రంలోని టీచర్స్ కాలనీ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఈ ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.వైద్య శిబిరంలో పిడియాట్రిక్ కార్డియాలజీ స్పెషలిస్ట్ లు అందుబాటులో ఉంటారని, 2డి ఎకో సేవలు సైతం పొందవచ్చని తెలిపారు.శిబిరానికి వచ్చే వారు పాత రిపోర్టులతో పాటు,తెల్ల రేషన్ కార్డు, ఆరోగ్య శ్రీ కార్డు విధిగా తెచ్చుకోవాలని సూచించారు.పూర్తి వివరాలకు 9154289381 నెంబర్ ను సంప్రదించవచ్చని ఆయన సూచించారు.

# విద్య ఉద్యోగ రంగాల్లో ఎస్సీ వర్గీకరణ ఎక్కడ పాయె...?

- విద్యార్థి నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం
- మాదిగ జాతిని నమ్మించి మోసగించిన రేవంత్ రెడ్డి
- విద్య ఉద్యోగ రంగాల్లో ఎస్సీ వర్గీకరణను తక్షణమే అమలు చేయాలి
- కొమ్ము చెన్నకేశవులు మాదిగ
- వనపర్తి జిల్లా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు



వనపర్తి జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక అక్టోబర్ 24 వనపర్తి జిల్లా కేంద్రంలో అన్ని మండల జిల్లా నాయకులు ఈ నెల 30న జడ్చర్ల లో జరిగే మాదిగల ధర్మయుద్ధ మహాసభను మాదిగ ప్రజలు నిరుద్యోగులు మాదిగ విద్యార్థులు పెద్ద ఎత్తున తరలి రావాలని ఆయన కోరారు ఆగస్టు ఒకటవ తారీఖున ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు ఏడుగురు సభ్యుల రాజ్యాంగ విస్తృత ధర్మాసనం ఇచ్చిన తీర్పును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వాగతించి నిండు శాసనసభలో సమర్థిస్తూ.. విద్య ఉద్యోగ రంగాల్లో ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తామని.. గతంలో ఇచ్చిన నోటిఫికేషన్లలో కూడా వర్గీకరణ అమలు కోసం అవసరమైతే ఆర్డినెన్సు కూడా తీసుకొస్తామని మాదిగలను నమ్మించి డీఎస్సీ ఫలితాల్లో వర్గీకరణ అమలు పరచకుండా మాదిగ,ఉప కులాల విద్యార్థి నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరును నిరాసిస్తూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో వున్న గురువారం పాలిటెక్నిక్ కళాశాల జరిగిన వికలాంగుల హక్కుల పోరాట సమితి (వి హెచ్ పి ఎస్ ) నాయకులతో సమావేశాన్ని నిర్వహించడం జరిగింది.మహాజన సోషలిస్టు పార్టీ (ఎం ఎస్ పి) వనపర్తి జిల్లా కమిటీ కో కన్వీనర్ మాట్లాడుతూ..మాదిగ జాతిని నమ్మించి మోసగించిన రేవంత్ రెడ్డిని రాజకీయంగా బొంద పెడతామని తక్షణమే విద్యా ఉద్యోగ రంగాల్లో ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ చేశారు.లేకపోతే మందకృష్ణ మాదిగ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా మహా దీక్షలు భారీ నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న గంధం గట్టయ్య మాదిగ,ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల సమన్వయకర్త,గట్టు స్వామి మాదిగ,శ్రీనివాసులు, చెన్నయ్య మాదిగ,అడ్డాకుల పవన్ కళ్యాణ్ మాదిగ,ఎమ్మార్పీఎస్ గోపాల్ పేట మండల కన్వీనర్ శరతూమాదిగ,గంధంలక్ష్మయ్య గంధం కృష్ణయ్య,సుర చంద్రశేఖర్, కుషా కుమార్,గంధం రాజు,అడ్డాకుల నాగరాజు మాదిగ,తాడిపర్తి గ్రామ ప్రధాన కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## పొదుపుతోనే కుటుంబాలలో ఆర్థిక ప్రగతి..



- ప్రగతి కోఆర్డినేటర్ వెంకన్న.

( తెలంగాణ పత్రిక) నెల్లికుదురు అక్టోబర్ 24: పొదుపుతోనే ప్రతి కుటుంబంలో ఆర్థిక ప్రగతి వెల్లి విరుస్తుందని ప్రగతి సేవా సమితి మండల కోఆర్డినేటర్ చెడుపాక వెంకన్న అన్నారు. మండలంలోని నైనాల రాజుల కొత్తపల్లి గ్రామాల మహిళలకు ప్రగతి సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం పొదుపు పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలోని అన్ని గ్రామాలు కలిసి సొసైటీగా ఏర్పడి దీని ద్వారా ఆర్థిక అభివృద్ధి సాధించాలన్నారు. కార్యక్రమంలో విలేజ్ కోఆర్డినేటర్ లు మహేంద్ర,సంధ్య, మహిళలు పాల్గొన్నారు.

## నూతన డ్రైనేజీ నిర్మాణ పనులకు భూమి పూజ



బెల్లంపల్లి, అక్టోబర్ 24 (తెలంగాణ పత్రిక): బెల్లంపల్లి పట్టణంలోని 4వ వార్డులో ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశాల మేరకు రూ.3లక్షల అంచనాతో నూతన డ్రైనేజీ పనులను మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత, మున్సిపల్ కమిషనర్ కె శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై, కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత మాట్లాడుతూ, ఎమ్మెల్యే వినోద్ సహకారంతో అన్ని వార్డులలో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్నామన్నారు. అదేవిధంగా ప్రతి వార్డులో అభివృద్ధి పనులను త్వరలో ప్రారంభిస్తామని బెల్లంపల్లి పట్టణాన్ని అభివృద్ధి చేయడమే ఎమ్మెల్యే లక్ష్యంమని తెలిపారు ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ షేక్ ఆస్మా యూసుఫ్, ఎఈ సందీప్, ఈవో షేక్ గోరే ప్రభాకర్, మున్సిపల్ సిబ్బంది, బస్తి వాసులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన కూరగాయల సముదాయానికి మాజీ ఎమ్మెల్యే గుండా మల్లేష్ పేరు పెట్టాలి



బెల్లంపల్లి అక్టోబర్ 24 (తెలంగాణ పత్రిక): బెల్లంపల్లి పట్టణంలో నూతనంగా నిర్మించిన కూరగాయల సముదాయానికి మాజీ ఎమ్మెల్యే గుండా మల్లేష్ పేరు పెట్టాలని భారత కమ్యూనిస్టు పార్టీ మంచిర్యాల జిల్లా పార్టీ ఆధ్వర్యంలో గురువారం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా నాయకులు మాట్లాడుతూ, గతంలో గుండా మల్లేష్ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కూరగాయల మార్కెట్ ని, వర్షంలో తడిసి షెడ్లు పడిపోతే వారికి సహాయ సహకారాలు అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా సిపిఐ కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ బెల్లంపల్లి, సిపిఐ పట్టణ పార్టీ కార్యదర్శి ఆడెపు రాజమౌళి, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు మేకల దాస్, జోగుల మల్లయ్య, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు లింగం రవి, బెల్లంపల్లి సిపిఐ మండల కార్యదర్శి బొంతల లక్ష్మీనారాయణ, జిల్లా సమితి సభ్యులు గుండా మాణిక్యం , మిట్టపల్లి పౌలు, చాడమహేందర్ రెడ్డి, దేవి పోషన్న, బియ్యాల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ ప్రజల కష్టాల్లో తోడుగా. పేదల పాలిట ఆపన్న ఆస్తుడిగా కార్యకర్తలకు భరోసా అయనంటేనే హమేషా



రాయికోడ్ తెలంగాణ పత్రిక అక్టోబర్ 23 సమాజంలో మంచిని స్ఫూర్తిగా తీసుకోని ముందుకు నేంగిత్తే అంత మంచే జరుగుతుంది. ఏ మనిషి అయినా తలచుకుంటే ఏధైనా సాదించవచ్చు. మంచి చేయాలనే ఆలోచన రావాలే కానీ మార్గాలు లక్షల్లో ఉంటాయి. మన కళ్ల ముందు నిత్యం ఎన్నో ప్రమాదాలు జరుగుతుంటాయి. ఎంతోమంది అన్నం లేక అలమటిస్తూట్టారు. ఏ ఆధునిక నాగరికత స్పీడ్ యుగం అనే ముసుగులో సాటి మనిషి సావు బతుకుల్లో ఉన్నా పట్టించుకొలేని సమాజంలో ఉన్నామా అనిపిస్తుంది. అయితే నాణెనికి బొమ్మకు బొరుసుకు ఉన్నట్లే మనుషుల్లో మంచి చెడు రెండు రకాలు. పవన్ కుమార్ తాత గారు దాడువై గాలప్ప సౌకరి స్ఫూర్తితో నిరుపేద కుటుంబల వారి బాధలేమిటో తెలుసుకొని తన గ్రామంలో తన దగ్గరకు వచ్చిన వారికి బాధలేమిటో తెలుసుకొని ప్రతక్షంగా నేరుగా ఎవరి ప్రమేయం లేకుండా సేవలందిస్తున్నారు. గ్రామంలో పార్టీలకు అతీతంగా తనకు తోచినంత కృషి చేస్తున్నారు. పవన్ కుమార్ గారు తన గ్రామ ప్రజలకే కాకుండా తన గ్రామం చుట్టూ ఉన్నా ఇతర గ్రామల వారు వస్తే కూడా కాదనాకుండా సేవాలందిస్తు ప్రజల కష్టంల్లో తోడుగా నిలుస్తున్నారు. సంగారెడ్డి లో అనాధ ఆశ్రమంలో చిన్న పిల్లలకు తోచిన సహాయం కూడా చేస్తున్నారు. తన గ్రామంలో గుడ్డివాడు అయినా గొల్ల శామయ్య అని పిల్లవాడు నేను చదువుకుంట అని తన దగ్గరకు వెళ్ళితే తప్పకుండ చదువుకోవడానికి నీకు హాస్టల్ సదుపాయం ఎక్కడవుందో తెలుసుకుంట అని తనకు మాట ఇచ్చి. మరుసటి రోజు వారి గ్రామంలో జడ్ పి హెచ్ స్కూల్ లో, గవర్నమెంట్ ఉపాధ్యాయులు ఇంగ్లీష్ బోధన చేస్తున్న మొగులయ్య సార్ ద్వారా చర్చించి మొగులయ్య సార్ గారు చెప్పిన హైదరాబాద్ దిల్సూఖ్ నగర్ బ్లైండ్ హాస్టల్ జాయిన్ చేయడం జరిగింది. హైదరాబాద్ లో చదువు పూర్తికాగానే పై చదువుల నిమ్మితం ముంబాయ్ కూడా వెళ్ళడం జరిగింది. పవన్ కుమార్ చేస్తున్న కార్యక్రమలను గుర్తించి సంగారెడ్డి లో యువజన సంగం రాష్ట్ర అధ్యక్షులు డా!! కూనం వేణుగోపాలకృష్ణ చేతుల మీదగా సంగారెడ్డి జిల్లాలోనే ఉత్తమ సేవా రత్న అవార్డు తీసుకున్నారు. అంతలోనే, జహీరాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యులు బీబీ పాటిల్ జన్మదినోత్సవ సందర్బంగా పవన్ కుమార్ గారికి ఆహ్వానం పలికారు. హైదరాబాద్ నడిబొడ్డున బీబీ పాటిల్ గారి జన్మదినోత్సవ కార్యక్రమం సందర్బంగా బీబీ పాటిల్ గారి చేతుల మీదగా ఉత్తమ సేవా అవార్డు కూడా తీసుకున్నారు. తన గ్రామంలో మంగలి మల్లేశం. అనే యువకుడిది నీరు పేద కుటుంబం రెక్క ఆడితే గాని డొక్కాడని పరిస్థితి. ఇల్లు గడవక హైదరాబాద్ ల్లో పనిచేస్తున్నాడు. గ్రామంలో మొహరం పండుగ సందర్బంగా హైదరాబాద్ నుండి గ్రామనికి బయలుదేరాడు జహీరాబాద్ నుండి ఆటోలో ప్రయాణం చేస్తున్నారు. ఆకాసుమత్తుగా కిష్టాపూర్ చెవురాస్త దగ్గర ఆటో పాల్టీకొట్టడంతో ఒకటే కాలు రెండు దగ్గర విరిగిపోవడంతో, సంగారెడ్డి మంజీరా ప్రైవేట్ ధవాఖానలో ఉచ్చితంగా ఆపరేషన్ చేయించడం జరిగింది. మాగ్రామంలో జర్నయ్య అని పెద్ద మనిషి కానీ, తనకు మంచి మిత్రుడు తనది కూడా రెక్క ఆడితే కానీ డొక్కా ఆడని పరిస్థితి గ్రామంలో గురువారం కూరగాయలు సంతలో వ్యాపారం చేస్తుంటాడు. కండ్లు కనిపించడం లేదు అని పవన్ కుమార్ గారికి తెలిపడంతో, హైదరాబాద్ కి తీసుకుపోయి సరోజినీ కంటి ఆసుపత్రిలో ఉచితంగా ఆపరేషన్ చేయిచడం జరిగింది. అలాగే పక్క గ్రామం అయినా రామోజీపల్లి, గొల్ల కృష్ణ అనే బాబు అత్యవసర పని ఉండడం వలన అమ్మమ్మ వారి ఊరు అయినా చెర్ల నాగన్ పల్లి గ్రామనికి, వెళ్ళివస్తుండగా ద్విచక్ర వాహనం అదుపుతప్పి కింద పడడంతో కాలు విరిగిపోవడం జరిగింది. జహీరాబాద్ ప్రైవేట్ ధవాఖానకీ తీసుకోని పోతే, డాక్టర్ వాళ్ళు ఆపరేషన్ నిమిత్తం మందులతో సహా 150000=00 ఖర్చు అవుతుంది అని చెప్పారు. అంతలో పవన్ కుమార్ గారికి ఫోన్ ద్వారా సమాచారం తెలిపడంతో వెంటనే స్పందించి సంగారెడ్డి మంజీర ప్రైవేట్ ఆసుపత్రికి పంపడంతో అక్కడ ఉచితంగా ఆపరేషన్ చేయించడం జరిగింది. తన గ్రామం వాళ్ళు ఆపద సమయంలో వచ్చిన వారికి పార్టీలకు అతీతంగా గ్రామ ప్రజలందరు నావారే అన్న రీతిలో చేతనైనంత మేరకు సాటి వారికి సహాయం చేయలనే ఉద్దేశంతో మా తాత గారి జ్ఞాపకార్థంగా చేస్తున్న అని ఆపద సమయంలో తన దగ్గరకు వచ్చిన వారికి తన ఇంట్లో వచ్చిన బాధలాగా ప్రజలకు తోడుగా నిలుస్తున్నారు. చివరిగా గ్రామ ప్రజలకు తోడుగా ఉంటూ ఆపద సమయంలో సేవచేస్తునందుకు చాలా సంతోషంగా భావిస్తున్నాను అని తెలిపారు.

# ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు అందేలా కృషి...

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి
- పిల్లలకు అందించే భోజనం నాణ్యత అంశంలో అప్రమత్తంగా ఉండాలి



పాలకుర్తి, అక్టోబర్ -24( తెలంగాణ పత్రిక ):-పాలకుర్తి మండలం పుట్నూరు గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కుక్కల గూడూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ సెంటర్, జయ్యారం గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ పాఠశాలల పారిశుధ్య నిర్వహణ పట్ల అప్రమత్తంగా ఉండాలని, పరిసరాలను శుభ్రం చేయాలని, గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాఠశాలల పారిశుధ్యం పై పటిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలల్లో పిల్లలకు అందించే మధ్యాహ్నం భోజనం, అంగన్వాడి కేంద్రాల్లో అందించే పౌష్టికాహారం నాణ్యత అంశంలో అప్రమత్తంగా ఉండాలని, అంగన్వాడి కేంద్రాలలో గుడ్లు,తదితర వాటి విషయం లో జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు అందే విధంగా ఉపాధ్యాయులు ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని , బేస్ లైన్ టెస్ట్ సమర్థవంతంగా నిర్వహిస్తూ క్రమ పద్ధతిన విద్యార్థుల ప్రమాణాలు పెరిగేలా చూడాలని అన్నారు. పాఠ్యాంశాల బోధనకు ఉపాధ్యాయులు సమర్థవంతమైన టీ.ఎల్.ఎంలను వినియోగించాలని కలెక్టర్ తెలిపారు.పూట్నూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు అందుతున్న సేవలు వివరాలను కలెక్టర్ తెలుసుకున్నారు. ఔట్ పేషెంట్ సేవలను కచ్చితంగా అమలు చేయాలని, ఓపి సమయాలు వైద్యులు పూర్తి సమయం అందుబాటులో ఉండాలని అన్నారు. ఆరోగ్య కేంద్రం పరిధిలో ఎన్.సి.డి సర్వే వివరాలను కలెక్టర్ ఆరా తీశారు. అనంతరం గ్రామంలో జరుగుతున్న హెల్త్ క్యాంప్ ను తనిఖీ చేసి పేషంట్ లకి అందుతున్న సేవలు అడిగి,తగు మందులు ఇవ్వాలని ఆదేశించారు.అనంతరం అంతర్గాం మండలంలోని బ్రాహ్మణపల్లి లంబాడి తండా వద్ద మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను, అంగన్వాడీ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. రామగుండం కార్పొరేషన్ లో ఉన్న ఐటిఐ కేంద్రం కలెక్టర్ తనిఖీ చేశారు.వాటీర్ పరిసరాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ జిల్లా హమాలి వర్కర్స్ సమావేశంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్, అక్టోబర్ 24( తెలంగాణ పత్రిక) ఆర్టీసీ క్రాస్ రోడ్ లో సివిల్ సప్లై హమాలీ యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన హైదరాబాద్ జిల్లా హమాలీ వర్కర్స్ మీటింగ్ కార్యక్రమంలో ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ తో కలిసి పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి .ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు హమాలీ శ్రీనివాస్ , వేతన కమిటీ మాజీ చైర్మన్ నారాయణ ఎస్ వి శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పలు సూచనలు చేసిన ఏసిపి

- పోలీసుస్టేషన్ ను సందర్శించిన గాయత్రి విధ్యానికేతన్ విద్యార్థులు



పెద్దపల్లి ప్రతినిధి,అక్టోబర్-24 (తెలంగాణ పత్రిక):పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా పెద్దపల్లి పోలీస్ స్టేషన్ లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఏసిపి గజ్జి కృష్ణ, గాయత్రి విద్యానికేతన్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, పోలీసులు విధి నిర్వహణలో చేసే కార్యక్రమాలు, అదేవిధంగా పోలీస్ స్టేషన్ కు వివిధ సమస్యలపై వచ్చే ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా రిసెప్షనిస్టు నుండి మొదలుకొని వివిధ కేసులకు సంబంధించిన రిజిస్టర్లు, వివిధ కేసుల్లో నేరం చేసిన నిందితులు తప్పించుకోకుండా ఉండేందుకు లాకప్ లో భద్రంగా ఉంచేందుకు వీలుగా లాకప్ లు ఉపయోగపడతాయని అన్నారు.పోలీస్ హెూంగార్డ్ సిబ్బంది మొదలుకొని ఉన్నత స్థాయి డిజిపి అధికారుల హెూదాల ను విద్యార్థులకు ఏసిపి గజ్జి కృష్ణ వివరించారు. విద్యార్థి దశలో గురువులు నేర్పించే పాఠాలను శ్రద్ధతో చదివి ఉన్నత స్థానాలు అధిరోహించాలని విద్యార్థులకు సూచించారు.నేటి సమాజంలో నిత్యం సైబర్ క్రైమ్ నేరస్తులు అనేక గిఫ్ట్ ల రూపంలో మెసేజ్ లు పంపుతున్నారని, ఆ మెసేజ్ లు వచ్చినప్పుడు మీరు కానీ, మీ తల్లిదండ్రులు కానీ వాటిపై క్లిక్ చేయకుండా, తద్వారా ఆర్థికంగా నష్టపోకుండా జాగ్రత్తగా ఉండాలని ఏసిపి సూచించారు.ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని, గంజాయి, డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాలకు విద్యార్థులు బాల్య దశ నుండే లోబడకుండా అవగాహన కల్పించారు.ఎక్కడ నేరం జరిగిన వివిధ ప్రాంతాల్లో అల్లరి మూకలు అనేక సమస్యలు సృష్టించే సమయాలలో అక్కడికి పోలీసులు చేరుకొని ప్రజలకు ఎలాంటి ప్రాణ, ధన, మాన, నష్టాలు కలగకుండా చూసేది పోలీసులేనని ఏసిపి గజ్జి కృష్ణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐలు కొండపాక ప్రవీణ్ కుమార్, సుబ్బారెడ్డి, ఎస్సై లక్ష్మణ్ రావు పాల్గొన్నారు.

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State.
Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

# మండల కేంద్రానికి అభివృద్ధికై మంత్రికి వినతి పత్రం

**తెలంగాణ పత్రిక అక్టోబర్ 24** వీపనగండ్ల మండల కేంద్రానికి పల్లు అభివృద్ధికై ఎక్సైజ్ శాఖ, పర్యటనశాఖ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావుకు వినతి పత్రం అందజేశారు, మండల మరియు గ్రామ నాయకులు, మండల కేంద్రంలో నిర్మించి వదిలేసిన విద్యుత్ కార్యాలయాన్ని తిరిగి వినియోగంలోకి తీసుకురావాలి, తాసిల్దార్ కార్యాలయానికి నూతన భవనాన్ని నిర్మణం, మండల మహిళా సమైక్య భవనం,గ్రామ మహిళా సంఘ భవన నిర్మాణాన్ని చేపట్టుట, గ్రామ పంచాయితీ భవనం, మూడు అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవననాలు, గురుకుల పాఠశాల నిర్మాణానికి నిధులు, తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టి అయిన వెంటనే ఎస్సీ గురుకుల పాఠశాలను వీపనగండ్లకు తీసుకురావాలి, విద్యుత్తు సబ్ స్టేషన్ సిబ్బందికి నూతన భవనాన్ని నిర్మించలి, పశు వైద్య పాత బిల్డింగును తొలగించి మండల స్థాయి పశువైద్యశాలను నిర్మించుట, మండల కేంద్రంలోని పశు వైద్యశాలకు డాక్టర్'ను నియమించుట, 30.పడకల ఆసుపత్రికి వైద్య సిబ్బంది పరికరాలు సమకూర్చుట, ఆసుపత్రికి వెంటనే 24గంటలు డాక్టర్లు అందుబాటులో ఉండాలి, మండల కేంద్రం నుండి బెక్కేమ్ రోడ్డును వేయించుట, మండల కేంద్రం నుండి కల్వరాల కేతపల్లి వరకు డబల్ బీటి రోడ్డు నిర్మాణము, సింగోటం గోపాల్దిన్నె లింకు కాలువను వెంటనే పూర్తి చేయించుట, మండల కేంద్రంలో రెండు వైపులా సైడ్ కాలువలు నిర్మించుట, మండల కేంద్రానికి అదనపు బస్సులు వేయించుట, మండల కేంద్రంలో అసంపూర్తిగా ఉన్న ఆర్టీసీ బస్టాండు మూత్రశాలల నిర్మాణాలను చేపట్టుట వేసవి కాలంలో రైతుల ఉపయోగం కోసం జూరాల బీమా కాల్వల మరమ్మత్తులు చేయించుట, గోవర్ధనగిరి గ్రామ సమీప బ్రిడ్జి గోపాల్ దిన్నె కల్వబిర్జి నిర్మాణము చేపటాలి, మండల కేంద్రానికి సివిల్ సప్లై గోదామును కేటాయించుట, మండల కేంద్రంలో సీఐ కార్యాలయం ఏర్పాటు చేయాలి, సబ్ కోర్టును ఏర్పాటు చేయలి, మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు, కస్తూరిబా గాంధీ బాలికల కేజీబీవీ బాలికల పాఠశాలలో ఇంటర్మీడియట్ విద్యను ప్రవేశపెట్టడం, వ్యవసాయ ఏడి కార్యాలయాన్ని ఏర్పాటు



చేయలి మినీ మామిడికాయల విక్రయ మార్కెట్ ఏర్పాటు, ఉద్యానవన శాఖ మండల స్థాయి కార్యాలయం ఏర్పాటు, జూనియర్ కాలేజీలో ఒకేషనల్ కోర్సులు ఏర్పాటు చేయాలి అన్ని మంత్రికి వినవించారు.

# ఈ నెల 26న మినీ జాబ్మేళా

## జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎం రజని కిరణ్

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 24 (తెలంగాణ పత్రిక):**-జిల్లా కేంద్రంలోని ఐటిఐ కళాశాల ఆవరణలో గల ఉపాధి కల్పన కార్యాలయంలో ఈ నెల 26వ తేదీ ఉదయం 10 గంటలకు మినీ జాబ్మేళా నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎం రజని కిరణ్ ఒక ప్రకటనలో తెలిపారు. కెఎల్ టెక్నికల్ సర్వీసెస్-హైదరాబాద్ సంస్థలో 50 సెక్యూరిటీ సూపర్వైజర్స్, సెక్యూరిటీ గార్డ్స్, 250 వేర్హౌజ్ అసోసియేట్స్ పోస్టులను భర్తీ చేయడం జరుగుతుందని, మేడ్చల్ కండ్లకోయ సమీపంలో హైదరాబాద్ లో పని చేయవలసి ఉంటుందని, అభ్యర్థులు ఎస్ ఎస్ సి, ఇంటర్ అర్హత కలిగి, 18 నుండి 30 సంవత్సరాలు మధ్య వయస్సు కలిగి ఉండాలని తెలిపారు. ఇతర వివరాలకు 7730820444, 7093172221, 9110368501 నంబర్లలో సంప్రదించవచ్చని, ఆసక్తి, అర్హత గల నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# గుర్తు తెలియని మృతదేహం లభ్యం




కామారెడ్డి జిల్లా అక్టోబర్ 24. తెలంగాణ పత్రిక ప్రతినిధిదేవునిపల్లి పిఎస్ పరిధిలోని నరసన్నపల్లి బస్టాండ్ లో ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి సుమారు 40 నుంచి 45 సంవత్సరాల గల వ్యక్తి చనిపోయినాడు అని దేవునిపల్లి పోలీస్ స్టేషన్కు సమాచారం వచ్చిందని ఎస్సై రాజు తెలిపారు. సమాచారం ఆధారంగా వెళ్లి చూడగా ఈ చనిపోయి ఉన్నాడు. ఇతను తెలుపు గడ్డం నల్లని చొక్కా బూడిద కలర్ ప్యాంటు వేసుకున్నాడు, ఇతనిని ఎవరైనా గుర్తు పడినట్లు అయితే ఈ కింది నంబర్లకు సమాచారం అందించలని, కామారెడ్డి రూరల్ సిఐ 8712686148 దేవునిపల్లి ఎస్సై 8712686150 లకు సమాచారం అందించాలన్నారు.

# చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

## క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు నేడు బహుమతులు ప్రధానం ప్రిన్సిపాల్ ఉమాదేవి



**తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ అక్టోబర్ 24:**చదువుతోపాటు విద్యార్థులు క్రీడల్లో రాణించాలని ప్రిన్సిపల్ ఉమాదేవి సూచించారు. నల్లగొండ జిల్లా పరిధిలోని 14 మహిళా గురుకుల పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.అండర్ 17 కోకో కబడ్డీ వాలీబాల్ క్రీడలు నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఉమాదేవి మాట్లాడుతూ ఆటల పోటీలు విద్యార్థుల శారీరక మానసిక ఉల్లాసానికి క్రీడలు వ్యాయామం దోహదంచేస్తాయని అదేవిధంగా గెలుపు ఓటమిలు సహజమని గెలిచిన వారి సంతోషపడిన ఓడిన వారు ఓటమిని గెలుపుగా మార్చుకోవాలని క్రీడా విద్యార్థులను ప్రోత్సహించారు. వ్యాయామం లేకపోతే మానసిక ఉల్లాసం శారీరక సమతుల్యత లోపిస్తుందన్నారు.ఉత్తమ క్రీడాకారులుగా రాణించి రాష్ట్ర జాతీయ స్థాయిలో గెలుపొందాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడలకు ప్రాధాన్యత ఇస్తుందనిఅన్నారు.విద్యార్థులు చదువుతో పాటు ఆటలకు ప్రాధాన్యం ఇవ్వాలని అందుకు ఉపాధ్యాయుల తల్లిదండ్రుల ప్రోత్సాహం అవసరమన్నారు.రెండు రోజులు జరిగిన క్రీడా పోటీలలో ప్రతిభ కనబరిచిన అండర్ 17 క్రీడాకారులు వాలీబాల్ ఫైనల్ లో 15 పాయింట్లు తేడాతో చందుపట్ల పై మద్దిరాల విద్యార్థులు విజయం సాధించారు. కబడ్డీ: దామచర్ల మొదటి స్థానం తుమ్మడం రెండో స్థానం దక్కించుకుంది. ఖో-ఖో:నల్గొండ వర్సెస్ వలిగొండ ఫైనల్ మ్యాచ్లో 25 పాయింట్లు తేడాతో నలగొండ మొదటి స్థానం గెలుపొందారు. పరుగు పందెం విజేతలు 100 మీటర్స్: పరువు పందెంలో ఎస్.ఉమా 9వ తరగతి దేవరకొండ గురుకుల పాఠశాల విద్యార్థి మొదటి స్థానంలో గెలుపొందారు.400 మీటర్స్ అండర్ 17 విజేత ఎం.ఇందు 9వ తరగతి నల్గొండ గురుకుల విద్యార్థి మొదటి



స్థానంలో నిలిచారు. 1500 మీటర్స్ రన్నింగ్ భాగంలో భువనగిరి గురుకుల విద్యార్థి వి.నవ్య తొమ్మిదవ తరగతి విద్యార్థి 6.42 సెకండ్లో లక్ష్యాన్ని చేరుకొని మొదటి స్థానం దక్కించుకున్నారు.విజేతలకు ఆర్సిఓ సంధ్యా మేడం చేతుల మీదగా బహుమతులు నేడు విద్యార్థులకు అందజేస్తారు.ఈ కార్యక్రమంలో పీఈటీలు, పీడీలుగామరింత ఉత్సాహంతో పనిచేస్తూ క్రీడాభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు .వివిధపాఠశాల ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్, పాఠశాల ఉపాధ్యాయలు, విద్యార్థులు బృందం తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరుల సంస్కరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని

## మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన సి.ఐ కుమార్ వెంకటాపురంలో భారీ ర్యాలీ

**వెంకటాపురం (తెలంగాణ పత్రిక ) అక్టోబర్ 24** వెంకటాపురం మండలంలో పోలీస్ అమరవీరుల సంస్కరణ దినోత్సవం సందర్భంగా ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ముందుగా వెంకటాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. కుమార్ ఆధ్వర్యంలో వెంకటాపురం పట్టణ పురవీధులలో పోలీస్ అమరవీరుల సంస్కరణ దినోత్సవం సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించగా పేరూరు, వెంకటాపురం, వాజేడు పోలీస్ స్టేషన్లో సిబ్బంది ర్యాలీలో పాల్గొన్నారు. డాక్టర్స్ వాలం టరీ బ్లడ్ బ్యాంక్ ఖమ్మం వారి ఆధ్వర్యంలో డాక్టర్ ఎం ఏ కరీం పర్యవేక్షణలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించగా సి.ఐ.బి . కుమార్ ప్రారంభించారు. వెంకటాపురం మండలంలోని చుట్టుపక్కల గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో యువకులు మెగా రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన యువకులకు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వాజేడు సివిల్ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ రుద్ర హరీష్, మూడు పి.ఎస్ ల ఇబ్బంది డాక్టర్స్ వాలంటరీ బ్లడ్ బ్యాంక్ నిర్వాహకులు ఎన్.



శ్రీకాంత్ మరియు సిస్టర్స్ పాల్గొన్నారు. అలాగే చేయూత సేవా సంస్థ అధిపతి చిడం సాయి బృందం పోలీసులు మెగా రక్తదాన శిబిరానికి సహాయ సహకారాలు అందించారు.

# విద్యార్థులకు ఫీజురీయంబర్స్ మెంట్ వెంటనే చెల్లించాలి

## - బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు కంది శ్రీనివాస్..

**చిగురుమామిడి,అక్టోబర్24(తెలంగాణ పత్రిక):**పెండింగ్ లో ఉన్న ఫీజు రీయంబర్స్మెంట్ ను వెంటనే విద్యార్థులకు చెల్లించాలని బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు కంది శ్రీనివాస్ డిమాండ్ చేశారు.బిసి సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులకు రావలసిన స్కాలర్షిప్లను వెంటనే విడుదల చేయాలని అన్నారు. పెండింగ్లో ఉన్న రూ.3వేల కోట్ల ఫీజు రీయంబర్స్మెంట్ను విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలన్నారు.తక్షణమే విద్యార్థులకు న్యాయం చేయకపోతే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.కాంగ్రెస్ ప్రభుత్వం



చెప్పేదొకటి చేసేది ఒకటని శ్రీనివాస్ విమర్శించారు.ఈ సమావేశంలో తాళ్లపల్లి రవీందర్ గౌడ్,చంద్రయ్య, రాజయ్య తదితరులు ఉన్నారు.

# గ్రామాల అభివృద్ధి బిజెపితోనే సాధ్యం

## మెదక్ పార్లమెంట్ బిజెపి సభ్యత్వ నమోదు ఇంచార్జ్ మురళీధర్ గౌడ్



**మెదక్ జిల్లా వెల్దుర్తి ప్రతినిధితెలంగాణ పత్రిక** అక్టోబర్24దేశ రక్షణ కోసం పాటుపడేది బిజెపిని ప్రతి ఇంటికి కేంద్ర ప్రభుత్వ పథకాలు అందుతున్నాయని బిజెపి మెదక్ పార్లమెంట్ సభ్యత నమోదు ఇంచార్జ మురళీధర్ గౌడ్ అన్నారు. గురువారం మాసాయిపేట వెల్దుర్తి మండలాల కేంద్రాల్లో పార్టీ సభ్యత్వ నమోదు ప్రారంభించారు.కేంద్రంలో ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ మూడోసారి అధికారం చేపట్టి దేశవ్యాప్తంగా ఇంటింటికి సంక్షేమ పథకాలను అందిస్తున్నారని గుర్తుచేశారు.అలాంటి పథకంలోని ఇంటింటికి మరుగుదొడ్ల నిర్మాణం



కోసం విధుల మంజూరు డంపుయాళ్లు, వైకుంఠధామాల తోపాటు గ్రామపంచాయతీలలోపల్లెల్లో వెలుగు నింపేందుకుజనాభ ప్రతిపదికప్రకారం నిధులు మంజూరు చేసి పల్లెలను అభివృద్ధి బాటలో నడిపిస్తున్నది బిజెపి ప్రభుత్వమే అన్నారు.పార్టీని మరింత బలోపేతం చేసేందుకుగ్రామాల్లో సభ్యత్వ నమోదు చేస్తున్నామని విశేష స్పందన వస్తుందనిఆయనఅన్నారుకార్యక్రమంలోరాష్ట్ర కార్యవర్గ సభ్యులు రఘువీరా రెడ్డి, రాష్ట్ర ఓబిసిసి సెల్ ఉపాధ్యక్షుడు రమేష్ గౌడ్ నర్సాపూర్ అసెంబ్లీ కన్వీనర్ రమణారావు,జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ నర్సాపూర్ సభ్యత్వ నమోదు ఇంచార్జి సుదర్శన్, మండల ఇంచార్జ్ బుచ్చేష్ యాదవ్ వెల్దుర్తి నర్సాపూర్ మండలాల అధ్యక్షులుఆంజనేయులుగౌడ్, నర్సింలు పాల్గొన్నారు .

# సుందరగిరి పాఠశాలను సందర్శించిన జిల్లా విద్యాధికారి

**చిగురుమామిడి,అక్టోబర్24(తెలంగాణ పత్రిక):**కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాధికారి జనార్ధన్ రావు గురువారం సందర్శించారు.
విద్యార్థులందరినీ యూనిఫామ్,మధ్యాహ్న భోజనం,ఎస్ ఎ ఒన్ పరీక్ష నిర్వహణను పరిశీలించారు.విద్యార్థులందరినీ సమావేశపరిచి ప్రతిష్టాత్మకంగా తీసుకున్న టిఇడి ఎడ్యుకేషనల్ ప్రోగ్రాంలో భాగంగా మోడల్ స్కూల్ చిగురుమామిడి ఇంగ్లీష్ పిజిటి ద్వారా మొదట పిల్లలందర్నీ ఆంగ్లంలో వారి స్థాయిని పరిశీలించారు.తరువాత పిజిటి ఏస్ డి ఇ ర్షద్ అలీ గ లిజనింగ్,స్పీకింగ్, రీడింగ్, రైటింగ్ ఒకాబులరీ,ఎక్స్ప్రెషన్స్ ప్రాముఖ్యతను వివరించారు.ఆంగ్ల భాషలో తనకు తానుగా మాట్లాడడానికి తప్పనిసరిగా ప్రయత్నించాలని,ఇంగ్లీష్ భాష యొక్క ప్రాముఖ్యతను ఏ రాష్ట్రం వెళ్లిన,ఏ దేశం వెళ్లిన మాతృభాషతో పాటుగా మెరుగుపరుచుకున్నట్లయితే అన్ని విషయాలలో నిష్ణాతుడిగా మారే అవకాశం ఉంటుందని తెలియజేశారు.డీఈఓ



మాట్లాడుతూ ఉపాధ్యాయులందరూ తాము అడాప్ట్ చేసుకున్న విద్యార్థులందరూ తప్పనిసరిగా భాషా నైపుణ్యాన్ని సాధించాలని బెరుకు లేకుండా ఇంగ్లీష్ మాట్లాడడానికి ప్రయత్నించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పావని,ఇతర ఉపాధ్యాయులు,సీఆర్పీలు పాల్గొనారు.

# ఎమ్మార్పీఎస్ ధర్మ యుద్ధ మహాసభ ఆవిష్కరణ

**కామారెడ్డి జిల్లా అక్టోబర్ 24. తెలంగాణ పత్రిక ప్రతినిధి** కామారెడ్డి రోడ్లు భవనాల శాఖ అతిథి గృహం లో ఎమ్మార్పీఎస్ ధర్మ యుద్ధ మహాసభ కరపత్రాలను గురువారం ఆవిష్కరించారు. ఈనెల 28 నా ఎస్ ఆర్ గార్డెన్ లో జరిగే ఉమ్మడి జిల్లా సమావేశానికి మందకృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా వచ్చేస్తున్న సందర్భంగా ఈ పోస్టర్ ఆవిష్కరించడం జరిగిందనీ ఎమ్మార్పీఎస్ మహిళా జిల్లా అధ్యక్షురాలు సత్తి గారిలక్ష్మి అన్నారు. ఈ సమావేశానికి పెద్ద ఎత్తున మాదిగలు, మాదిగ ఉపకులాలు తరలిరావాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జి మైలారం బాలు పేర్కొన్నారు. ఈ



కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు కొత్తూరు యాదగిరి, పుల్లూరి పురుషోత్తం, గుండెల్లి కాశి రాములు, మండల అధ్యక్షుడు మాచారెడ్డి బట్ట రమేష్, రామారెడ్డి మహిళా అధ్యక్షురాలు లావణ్య, బాణాపురం బుజ్జి గాని రాకేష్, జాను తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం సేకరణకు సిద్ధం కావాలి

## -జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

గురువారం రోజున కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో వానా కాలం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం ఏ గ్రేడ్ క్వింటాలుకు రూ. 2,320-00 , సాధారణ రకానికి రూ. 2300-00 , సన్నారకం వడ్లకు అదనంగా రూ.500/- చెల్లిస్తున్నదని తెలిపారు. సన్నరకం ధాన్యం గుర్తించడానికి సన్నరకం ధాన్యం నింపిన బస్తాలకు ఏర్రదారంతో కుట్టి ఎస్ అనే అక్షరం ముద్రించాలనీ ఆదేశించారు. దొడ్డురకం ధాన్యం బస్తాలకు ఆకుపచ్చ దారంతో కుట్టాలని సూచించారు. రెండింటినీ వేరు వేరు లారీల్లో నింపి మిల్లులకు తరలించాలని తెలిపారు. రైతులకు కొనుగోలు కేంద్రాల వద్ద త్రాగునీటి వసతి, ఎండ నుంచి రక్షణ కోసం టెంట్లు ఏర్పాటుచేయాలని తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి రైతులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ రాజేందర్, జిల్లా మార్కెటింగ్ అధికారి రమ్య, జిల్లా సహకార అధికారి రాం మోహన్, డి. పి.ఎం.రమేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

# చిన్నవయసులోనే పెద్ద బాధ్యత-మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా ఎంపిక

**నిర్మల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్-24 తెలంగాణ పత్రిక:-** కష్టపడే ప్రతీ కార్యకర్తకి కాంగ్రెస్ పార్టీ గుర్తిస్తుందని అనడానికి నిలువెత్తు నిదర్శనం అని ఎంతమాత్రం సందేహం లేదు అని అలా నన్ను గుర్తించినందుకు గాను ప్రత్యేకంగా నా తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నా అంటూ.. ముధోల్ మండలంలోని ఎడ్ బిడ్ తాండా గ్రామానికి చెందిన సామాన్య కార్యకర్త గిరిజన బిడ్డ రాథోడ్ రాంనాథ్ అనే యువకున్ని భైంసా మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా ప్రభుత్వం నియమించింది. దీంతో గురువారం పదవి బాధ్యతలు చేపట్టారు.
అందుకు ఆయన మాట్లాడుతూ.. ఇందుకు సహకరించినందకు కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకి ధన్యవాదాలు తెలుపుతున్నాను అని సామాజిక మాధ్యమాల ద్వారా తెలిపారు.

# అభివృద్ధి ఫలాలు సమాజంలోని ప్రతి ఒక్కరికి అందాలి

## - సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరూ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి - రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ







**తెలంగాణ పత్రిక సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 24 :** జిల్లా కేంద్రం లో సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో బుధవారం జిల్లా అధికారులు, కళాకారులు, రచయితలు, ప్రముఖులతో నిర్వహించిన ముఖాముఖిలో పాల్గొన్నారు.జిల్లాకు వచ్చిన గవర్నర్ కు ముందుగా రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, అధికారులు ఘన స్వాగతం పలికారు.ముందుగా రాష్ట్ర గవర్నర్ సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయ ఆవరణలో వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను సందర్శించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించి జిల్లా అధికారులు, ప్రముఖులతో సమావేశ మందిరంలో ముఖాముఖి సమావేశం అయ్యారు.ముందుగా జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ సూర్యాపేట జిల్లా ప్రాముఖ్యతను, సంస్కృతి, సంప్రదాయాలను, వివిధ శాఖల ద్వారా అమలు చేస్తున్న ముఖ్యమైన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా గవర్నర్ కు తెలియజేశారు. అనంతరం రాష్ట్ర గవర్నర్ విష్ణు దేవ్ వర్మ మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు తీరు బాగుందని ప్రశంసించారు. ముఖ్యంగా 2021లో 73 శాతం ఉన్న రక్తహీనత 2024 నాటికి 21 శాతానికి తీసుకురావడం అభినందనీయమని, ఇందుకు జిల్లా యంత్రాంగం తీసుకున్న చర్యలను పూర్తి వివరాలతో సమర్పిస్తే రాష్ట్రవ్యాప్తంగా, ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజలలో రక్తహీనత నివారించేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ఉన్న 475 గ్రామపంచాయతీలు బహిరంగ మలమూత్ర విసర్జన రహిత గ్రామాలుగా ప్రకటించడం సంతోషమని, స్వచ్ఛభారత్ అనేది ఒక కార్యక్రమం కాదని, ఇదొక ఉద్యమమని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలలో జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలను భాగస్వామ్యం చేయాలని, ప్రత్యేకించి సూర్యాపేట లాంటి జిల్లాలోని ప్రజలను దారిద్రరేఖ నుండి పైకి తీసుకువచ్చేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, రచయితలు, కళాకారులు అందర్నీ భాగస్వాములు చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు.సూర్యాపేట జిల్లాలో స్వయం సహాయక మహిళా సంఘాల కార్యక్రమాలు బాగున్నాయని, భవిష్యత్తు అభివృద్ధి మహిళా సాధికారత పై ఆధారపడి ఉందని, ఈ విషయం తాను కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన స్టాల్స్ సందర్శన సందర్భంగా సహాయక మహిళలు వారు తయారు చేసిన చేతి వృత్తుల ప్రదర్శన లో గుర్తించానని చెప్పారు. అలాగే స్వయం శక్తితో ఉపాధి కల్పించుకొని విజయాలు సాధించిన మహిళలను సమాజానికి తెలియజేయాలని అప్పుడే ఇతరులు వారిని స్ఫూర్తిగా పొంది అభివృద్ధి చెందుతారని అన్నారు.మహిళల చేతుల్లో డబ్బు ఉన్నప్పుడు ఆర్థిక సాధికారత వస్తుందని అన్నారు. ప్రస్తుతం ఉన్న జీవన పరిస్థితుల మెరుగు కోసం కృషి చేయడం చాలా ముఖ్యమని, సమాజంలో ఉన్న చివరి మనిషి వరకు అభివృద్ధి ఫలాలు చేరాల్సిన అవసరం ఉందని అన్నారు .దేశంలోని ప్రతి ఒక్కరూ అభివృద్ధిలో భాగస్వామ్యం అయితే వికసిత్ భారత్ సాధ్యమన్నారు.సూర్యాపేట జిల్లా వైద్య ఆరోగ్యం, విద్య రంగాలను పరిశీలిస్తే మెరుగైన స్థానంలో ఉన్నాయని, ప్రత్యేకించి విద్యలో 2024లో పదో తరగతిలో 96.91% విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడం అభినందనీయమన్నారు. విద్యార్థులకు తరగతి గదుల్లో విద్యతోపాటు, చిన్న చిన్న చేతివృత్తులకు సంబంధించిన వస్తువుల తయారీ, చిన్న చిన్న పరికరాల వంటివి తెలియజేస్తే వారు ఇంకా విజ్ఞానవంతులు కావడానికి అవకాశం ఉందని అన్నారు. అలాగే ప్రతి విషయాన్ని ప్రజలకు తెలియజేయడం ద్వారా వారు ఎక్కువ జ్ఞానాన్ని పొందేందుకు ఆస్కారం ఉందన్నారు. 2047 నాటికి ఇండియా అన్ని రంగాలలో అభివృద్ధి సాధించి వికసిత్ భారత్ కావాలని ఆయన ఆకాంక్షించారు. సమాజం అంటే సంపద కాదని, సమాజం అంటే సంస్కృతి అని ఆయన చెప్పారు. రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి తక్కువ వ్యవధిలోనే దేశంలోనే వేగంగా అభివృద్ధి చెందిన రాష్ట్రంగా ,తలసరి ఆదాయంలో సైతం ముందున్న రాష్ట్రంగా ముందుకు వెళుతున్నదని ,ప్రత్యేకించి ఐటి, సాఫ్ట్ వేర్, ఫార్మా ,సైన్స్ రంగాలలో తెలంగాణ దేశంలోనే కాకుండా, ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తున్నదని, వ్యవసాయంలో సైతం ముందుందని ,28 వేల కోట్ల రూపాయల బడ్జెట్ ను వ్యవసాయానికి కేటించడం జరిగిందని, ప్రతి సంవత్సరం ఆరు లక్షల నూతన ఆయకట్టును సృష్టించి వచ్చే ఐదేళ్లలో 30 లక్షల ఎకరాల నూతన ఆయకట్టు కల్పించాలన్నది రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం కేంద్ర ప్రభుత్వానికి అన్ని విషయాలలో చురుకైన సహకారం అందిస్తున్నదని, ఆహార భద్రతలో భాగంగా దారిద్రరేఖకు దిగువన ఉన్న ప్రతి ఒక్కరికి 6 కిలోల బియ్యాన్ని అందజేస్తున్నామని, వారు మెరుగైన ఆహారాన్ని భుజించాలన్న ఉద్దేశంతో వచ్చే జనవరి నుండి సన్నబియ్యాన్ని అందజేస్తున్నట్లు తెలిపారు. రైతులు పండించిన ధాన్యానికి కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర కు అదనంగా 500 రూపాయల బోనస్ ను సన్నధాన్యానికి ఇస్తున్నామని, దేశంలోనే అత్యధిక ధాన్యాన్ని పండించే రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని, ఈ వానాకాలం 150 లక్షల మెట్ టన్నుల వరి ధాన్యం రాష్ట్రంలో పండించినట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో సూర్యాపేట జిల్లాను రాష్ట్రంలోనే రోల్ మోడల్ గా చేయాలని తమ లక్ష్యమని, రైతుల పండించిన ధాన్యం సేకరించేందుకు 20వేల కోట్ల రూపాయలను అడ్వాన్స్ గా ఉంచడం జరిగిందని, సూర్యాపేట జిల్లాలో నీటిపారుదల సౌకర్యం కింద ఆరు లక్షల 16 వేల ఎకరాలకు సాగునీరు అందించడం జరుగుతున్నదని, జిల్లాలో ఉన్న ప్రతి ఎకరాకు సాగునీరు రావాలన్నది తమ లక్ష్యమని తెలిపారు. సూర్యాపేటకు సంస్కృతి, సంప్రదాయాల పరంగా, చరిత్రపరంగా ఎంతో పేరు ప్రఖ్యాతులు ఉన్నాయని ఆయన వెల్లడించారు.అంతకుముందు జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ జిల్లాలోని ముఖ్యమైన దేవాలయాలు, మసీదులు, బౌద్ధ స్థలాలు, చర్చిలతోపాటు, గ్రామీణాభివృద్ధి, వైద్య ఆరోగ్యం ,విద్య, వ్యవసాయం, ఉద్యానం, సంక్షేమం ,నీటిపారుదల, విద్యుత్, పౌర సరఫరాలు, తదితర ముఖ్యమైన శాఖల ద్వారా అమలు చేస్తున్న కార్యక్రమాలపై సవివరంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలియజేశారు.వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అవార్డులను సాధించిన పలువురు ప్రముఖులు, రచయితలు, కళాకారులు, సాహితీవేత్తలు, డాక్టర్లు, అడ్వకేట్లు వారి వారి రంగాలలో చేసిన కృషిని రాష్ట్ర గవర్నర్ తో పంచుకున్నారు. పేరిణి రాజ్ కుమార్ ,వాలీబాల్ ప్లేయర్ సుధాకర్ రెడ్డి, నేషనల్ కబడ్డీ ప్లేయర్ రవీందర్ రెడ్డి , జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుని అవార్డు గ్రహీత మధుసూదన్ రావు, విద్యారంగంలో కృషి చేసిన వెంకటేశ్వర్లు ,కాటుకూరి చంద్రారెడ్డి, తూము శ్రీనివాసరావు, వీర మహాదేవ్, ఉమారాణి పంచాయతీ కార్యదర్శి ,కొత్త భద్రయ్య చారి, షేక్ ముస్తఫా ,డాక్టర్ ఆనంద్, డాక్టర్ నందగోపాల్, అడ్వకేట్ శశిధర్, ప్రొగ్రెసివ్ ఫార్మర్ శేషు కుమార్, ఉత్తమ వ్యవసాయ జర్నలిస్టు ఎం గోపయ్య ,కవి పెద్దిరెడ్డి గణేష్ ,థియేటర్ ఆర్టిస్టు వేముల వెంకటేశ్వర్లు, షీలా అవలీల, కవి, ఉపాధ్యాయుడు, రచయిత జి. వెంకటేశ్వర్లు, సిమెంటు ఇండస్ట్రీ డివిఎస్సార్ రాఘవరావు, వేముల నాగరాజు ,కెమికల్ ఇంజనీర్ రమేష్ బాబు, సాగర్ సిమెంట్ రమణమూర్తి, అంతర్జాతీయ చెస్ క్రీడాకారులు దివ్య భవాని, ఎడవల్లి అనిల్ కుమార్ తదితరులు మాట్లాడారు.కోదాడ శాసన సభ్యురాలు ఉత్తం పద్మావతి, గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం, జాయింట్ సెక్రెటరీ భవాని శంకర్ ,జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్, హుజూర్నగర్ మున్సిపల్ చైర్పర్సన్ గెల్లి అర్చన ,సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ అన్నపూర్ణ,తిరుమలగిరి మున్సిపల్ చైర్ పర్సన్ అనసూయ, జిల్లా అధికారులు, తదితరులు ఉన్నారుఈ సందర్భంగా జిల్లా యంత్రాంగం తరపున రాష్ట్ర గవర్నర్ విష్ణుదేవ్ వర్మను జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ శాలువా, జ్ఞాపికతో సన్మానించారు.

# పర్యావరణను పరిరక్షిస్తేనే మానవ మనుగడ పరిరక్షిస్తుంది

## - ప్రముఖ పర్యావరణవేత్త కె. పురుషోత్తం రెడ్డి

**తెలంగాణ పత్రిక సూర్యాపేట హైదరాబాద్ అక్టోబర్ 24** :పర్యావరణాన్ని పరిరక్షిస్తేనే మనకు మనుగడ ఉంటుందని ప్రముఖ పర్యావరణవేత్త కె. పురుషోత్తం రెడ్డి అన్నారు . డిపార్ట్మెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్, తెలంగాణ మరియు కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యంగ్ ఎర్త్ లీడర్స్ ప్రోగ్రాంలో భాగంగా వ్యాయామ ఉపాధ్యాయులకు ఇచ్చే రెండు రోజుల ఓరియంటేషన్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం, నిజామాబాద్, మహబూబాబాద్ జిల్లాల నుండి దాదాపు 80 మంది ఫిజికల్ డైరెక్టర్స్, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లు హాజరయ్యారు. రెండవ రోజు ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ మాజీ చీఫ్ సెక్రటరీ కె. ఎస్. జవహర్ రెడ్డి ఐఏఎస్ ముఖ్యఅతిథిలుగా ప్రముఖ పర్యావరణవేత్త కె. పురుషోత్తం రెడ్డి, మాధవరెడ్డి, వందేమాతరం కన్వీనర్ టీ. రవీందర్రావు, ఉపేందర్ రెడ్డి లు పాల్గొన్నారు.ప్రముఖ పర్యావరణవేత్త కె. పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు ఎలా మొదలయ్యాయో వివరించి, పిల్లల్ని విద్యార్థి దశ నుండే ఈ సుస్థిరాభివృద్ధి లక్ష్యాల వైపు అడుగులు వేసే విధంగా వారిని ప్రోత్సహించాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు.కె. ఎస్. జవహర్ రెడ్డి ఐఏఎస్ , మాట్లాడుతూ నీటి వనరులను ఎప్పటికప్పుడు క్షాడుకోవాలని, భవిష్యత్తులో నీటి ఎద్దడి రాకుండా ఇప్పటినుండే చర్యలు తీసుకోవాలని సూచించారు.మాధవరెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకై విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించే దిశగా వ్యాయామ ఉపాధ్యాయులు బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ ఈరోజుల్లో యువత చిన్న చిన్న పనులకు కూడా నడవడం లేదని, శారీరకంగా వ్యాయామాలు చేయట్లేదని, ఉదాహరణకు ఒకటి రెండు అంతస్తులకు కూడా లిఫ్ట్ వాడుతున్నారని, ఇది ఇలాగే కొనసాగితే మనుషుల ఆయుషు గణనీయంగా తగ్గుతుందనిహెచ్చరించారు. విద్యార్థుల్లో ఇలాంటి అలవాట్లు ఉంటే వెంటనే మాన్పించాలని, శారీరక శ్రమకు వారిని ప్రోత్సహించాలని వ్యాయామ ఉపాధ్యాయులందరినీ కోరారు.ఈ కార్యక్రమంలో కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ అధ్యక్షులు లీలా లక్ష్మారెడ్డి, సిజిఆర్ రాష్ట్ర కోఆర్డినేటర్ యానాల వెంకటరెడ్డి, సిజిఆర్ సంస్థ నుండి అనుదీప్, నగేష్, శంకరయ్య, లక్ష్మీ ప్రసన్న, హరిత పాల్గొన్నారు.



## పీపుల్ ఫ్రామ్ ఆఫ్ ఇండియా నేషనల్ భారత్ సేవక్ సమాజ్ జిల్లా అధ్యక్షురాలుగా బాలలక్ష్మి

### ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర అధ్యక్షులు మామిడి బాల్ రెడ్డి



**రాయపోల్, అక్టోబర్ 24, (తెలంగాణ పత్రిక):**పీపుల్స్ ఫ్రామ్ ఆఫ్ ఇండియా నేషనల్ భారత్ సేవక్ సమాజ్ సిద్దిపేట జిల్లా అధ్యక్షురాలిగా రాయపోల్ మండల కేంద్రంకు చెందిన బంగారరెడ్డిగారి బాలలక్ష్మి ఎన్నికైనట్లు రాష్ట్ర శాఖ అధ్యక్షులు మామిడి బాల్ రెడ్డి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా బాలలక్ష్మి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి జిల్లా బాధ్యతలను అప్పగించిన రాష్ట్ర శాఖ అధ్యక్షులు మామిడి బాల్ రెడ్డికి ఆమె ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఇటీవల చెన్నైలో జరిగిన సమావేశంలో మామిడి బాల్ రెడ్డికి రాష్ట్ర బాధ్యతలు అప్పగించారు. దీంతో ఆయన జిల్లాల వారీగా తిరుగుతూ కమిటీలు వేస్తూ పీపుల్ ఫ్రామ్ ఆఫ్ ఇండియా నేషనల్ భారత్ సేవకు సామాజ్ ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా గ్రామ గ్రామాన ప్రచార పర్వాన్ని ముమ్మరంగా చేస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు.

# ప్రీ స్కూల్ టీచర్ ట్రైనింగ్ కోర్స్ లకు దరఖాస్తులు

## ల్యాండ్ సర్వేయర్ప్రీ స్కూల్ టీచర్ ట్రైనింగ్ లిబ్యూటిషియన్ అడ్మిషన్లు దరఖాస్తులు అడ్మిషన్లకు చివరి తేదీ ఈనెల 26వరకు అడ్మిషన్లు పొందవచ్చును లక్ష్య డిస్టెన్స్ ఎడ్యుకేషన్ అకాడెమి కో ఆర్డినేటర్ అనంతుల సతీష్

**కోదాడ టౌన్ అక్టోబర్ 24 తెలంగాణ పత్రిక:** 2024 –25 విద్యా సంవత్సరానికి తెలంగాణ స్టేట్ ఇంటర్మీడియట్ ఒకేషనల్ ఎడ్యుకేషన్ ద్వారా వృత్తి విద్య సర్టిఫికెట్ కోర్సులకు అడ్మిషన్ల ప్రారంభమైనట్లు కోదాడ లక్ష్య ఎడ్యుకేషన్ అకాడెమీ కోఆర్డినేటర్ అనంతుల సతీష్ గురు వారం ఒక ప్రకటన లో పేర్కొన్నారు.తమ అకాడమీ లో కొర్సులు ల్యాండ్ సర్వేయర్(6నెలలు) ,బ్యూటిషన్ (6నెలలు), ప్రీ ప్రైమరీ టీచర్ ట్రైనింగ్(12నెలలు) ,కోర్స్ కోర్సులకువిద్య సంవత్సరానికి అడ్మిషన్లు సిద్ధంగా ఉన్నట్టు తెలిపారు.ఈ అవకాశాన్ని నిరుద్యోగులు విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పదో తరగతి పాసైన వారు, ఆ పై చదివిన వారందరికీ అవకాశం ఉందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ల్యాండ్ సర్వేర్ కోర్సులకు బ్యూటిషన్ మరియు ప్రీ ప్రైమరీ టీచర్ ట్రైనింగ్ కోర్సులకు మంచి భవిష్యత్తు ఉందని తెలిపారు. స్వల్పకాలిక వృత్తి విద్య కోర్సులకు ప్రవేశాలు విడుదలప్రభుత్వ గుర్తింపు పొందిన ఇంటర్మీడియట్ బోర్డు ద్వారా సర్టిఫికెట్లు జారీ చేసినట్లు తెలిపారు. స్వల్పకాలిక కోర్సులు పూర్తిచేసి ప్రభుత్వ మరియు ప్రైవేటు సంస్థలు ఉద్యోగాలు ఉపాధి అవకాశాలు పొందవచ్చన్నారు. అడ్మిషన్ కావాలనుకున్నవారు అడ్మిషన్ల కి చివరి తేదీ ఈ నెల 26 వరకు అడ్మిషన్లు కి చివరి అవకాశం ఈ అవకాశం కావలిసిన సర్టిఫికెట్లు పది తరగతి మేమో ,ఆధార్ కార్డు జీరక్స్ , పాస్ ఫోటో తీసుకొని రాగలరు మరిన్ని వివరాలకు లక్ష్యా డిస్టెన్స్ అకాడమీ నయానగర్ ,కోదాడ ,బ్రిలియంట్ స్కూల్ పక్కన ఫోన్ నంబర్లకు 9542107771 , 7981528312 సంప్రదించాలని కోరారు.



# రెండవ రోజుకు చేరిన బి ఆర్ఎస్ పార్టీ నిరహార దీక్ష

## మద్దతు తెలిపిన బి ఆర్ఎస్ పార్టీ మాజీ శాసనసభ్యులు భానోత్ శంకర్ నాయక్

**పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- అక్టోబర్ 24. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-** రెండవ రోజు దీక్ష శిబిరాన్ని సందర్శించిన, మహబూబాబాద్ మాజీ శాసనసభ్యులు భానోత్ శంకర్ నాయక్ తన మద్దతును పార్టీ శ్రేణులకు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలు అన్నింటిని తూచా తప్పకుండా అమలు చేయాలని, అన్నం పెట్టిన రైతులను దారుణంగా కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందన్నారు. ఇప్పటివరకు రైతు పంటను ఇబ్బంధులను అధిగమించి పండించెందుకు ఏర్పాటు చేసిన, రైతుబంధు పథకం నిధులను ఇప్పటివరకు విడుదలచేయకపోవడం దురదృష్టకరం అన్నారు. రైతు రుణమాఫీని పూర్తిస్థాయిలో చేయాలని, పెట్టుబడి సహాయం కోసం, రైతు బంధు నిధులను విడుదల చేసి రైతుల ఖాతాల్లో జమ చేసి రైతులను ఆదుకోవాలని అన్నారు. లేనిపక్షంలో రైతులకు అండగా నిలిచి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. వీరితో పాటు మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు కూడా, నిరాహార దీక్ష చేస్తున్న టిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు తమ మద్దతును తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ. ఆరే వీరన్న, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం సంపత్ రావు, మండల ప్రధాన కార్యదర్శి నూకల సురేందర్ యాదవ్, సీనియర్ నాయకులు వాంకుడోత్ కటార్ సింగ్, గూడూరు టౌను పార్టీ అధ్యక్షులు చీదురు వెంకన్న, మండల ఉపాధ్యక్షులు కోడి రవి,కాయితోజు దేవేంద్ర చారి, జిల్లా, మండల, గ్రామల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ద్విచక్ర వాహనదారులు నిబంధనలు పాటించాలి

## ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ఉపయోగించాలి కోదాడ ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్

**కోదాడ టౌన్ అక్టోబర్ 24 తెలంగాణ పత్రిక:** ద్విచక్ర వాహనదారులు డ్రైవింగ్ చేస్తున్న సమయంలో నిబంధనలు పాటిస్తూ తప్పనిసరిగా హెల్మెట్ ఉపయోగించాలని కోదాడ ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ తెలిపారు. గురువారం పట్టణంలోని హుజూర్నగర్ రోడ్డులో హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న పలువురు వాహనదారులను ఆపి హెల్మెట్ ప్రాముఖ్యతను తెలియపరుస్తూ అవగాహన కల్పించారు. డ్రైవింగ్ చేస్తున్నవారు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ తో పాటు వాహనం యొక్క ఆర్సి పేపర్లు, ఇన్సూరెన్స్, పొల్యూషన్ వంటివి తప్పనిసరిగా వెంట ఉంచుకోవాలన్నారు. నెంబర్ ప్లేట్ లేకుండా,సెల్ ఫోన్,హా డ్రంక్ అండ్ డ్రైవ్, త్రిబుల్ రైడింగ్,ర్యాష్ డ్రైవింగ్, మైనర్ లు వాహనాలు నడిపితే కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. వాహనాన్ని నడిపేవారుహా తప్పనిసరిగా డ్రైవింగ్ పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో వారి వెంట ఏ ఎస్ ఐ. సి ఎస్ రావు, హెడ్ కానిస్టేబుల్ సమ్మద్, హోంగార్డులు శ్రీను, వెంకన్న, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయురాలికి ఘనంగా వీడ్కోలు





తెలంగాణ పత్రిక అక్టోబర్ 24రాయికోడ్ మండలం లోని అల్లాపూర్ గ్రామములో ప్రాథమిక పాఠశాలలో గత పది సంవత్సరాల నుండి పనిచేసి బదిలీ పై గన్నారం పాఠశాల కు వెళ్లిన ఉపాధ్యాయురాలు సాహినిత సాయి కి గ్రామ మాజీ సర్పంచ్ ప్రవీణ్,గ్రామ పెద్దలు మరియు పిల్లలు ఘనంగా సన్మానం చేసి వీడ్కోలు పలకడం జరిగింది.మాజీ సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తో విద్యా, బుద్ధులు నేర్పి విద్యార్థుల ఎదుగుదలకు కృషి చేసిన ఉపాధ్యాయురాలిని అభినందించడం జరిగింది.ఉపాధ్యాయురాలు మాట్లాడుతూ ఇంత చక్కటి పాఠశాల నుండి వెళ్లడం బాధగా ఉన్నా ఉద్యోగ ధర్మం తప్పదు అన్నారు.నాకు సహకరించిన మాజీ సర్పంచ్ ప్రవీణ్ గారికి గ్రామ పెద్దలకు ధన్యవాదములు తెలపడం జరిగింది.పిల్లలు మీరు బాగా చదువుకొని ప్రయోజకులు కావాలని పిల్లలను ఆశీర్వదించడం జరిగింది.ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు శుభన్ పంచాయతీ కార్యదర్శి హన్మంతు , మాజీ ఉపసర్పంచ్ రవి నాయకులు ,అశోక్ బాబు రావు ,మచ్చందర్ పాల్గొన్నారు.

# పర్యాటకరంగ అభివృద్ధికి చర్యలు చేపట్టాలి

**-జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**
**అందుకు పర్యాటక ప్రదేశాలను గుర్తించాలి**
**-బాసర సరస్వతి అమ్మవారి ఆలయంలో**
**మెరుగైన సౌకర్యాలు కల్పించాలి**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్-24 తెలంగాణ పత్రిక:-** గురువారం కలెక్టరేట్ కార్యాలయంలో ప్రసిద్ధ దేవాలయాలు, చారిత్రాత్మక కట్టడాలు, పర్యాటకరంగ అభివృద్ధిపై సంబంధిత అధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పర్యాటకరంగా అభివృద్ధికి పటిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లాలోని పర్యాటక ప్రదేశాలను గుర్తించి అవసరమైన సౌకర్యాలు, సుందరీకరణ పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్రస్థాయి హిస్టారికల్, టూరిజం అధికారుల సమన్వయంతో జిల్లాలోని ప్రసిద్ధ దేవాలయాలు, చారిత్రాత్మక కట్టడాలు, పర్యాటక ప్రదేశాలు, ప్రాజెక్టులు, జలపాతాలను మరింత అభివృద్ధి చేసేలా ప్రణాళికలను సిద్ధం చేయాలని ఆదేశించారు. బాసర సరస్వతి దేవి, అడెల్లి పోచమ్మ, సదర్ మాట్ బ్యారేజ్, స్వర్ణ, కడెం, గడ్డెన్న వాగు ప్రాజెక్టులను సందర్శించే పర్యాటకులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలన్నారు. జిల్లా స్థాయి టూరిజం కమిటీని ఏర్పాటు చేసి, పర్యాటకరంగ అభివృద్ధికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పర్యాటక ప్రదేశాలపై ఫోటో, డాక్యుమెంటరీ పోటీలను నిర్వహించాలని, మేధావులు, విద్యావంతులు, ప్రముఖులతో సంప్రదించి పర్యాటకారంగం అభివృద్ధికి వారి సూచనలు, సలహాలు తీసుకోవాలన్నారు. జిల్లా పర్యాటక ప్రాంతాలకు విస్తృతంగా ప్రచారం కల్పించడం కోసం ట్విట్టర్, ఫేస్ బుక్, ఇన్ స్టాగ్రామ్ వంటి సమాజికమధ్యమ సాధనాలను ఉపయోగించుకోవాలని తెలిపారు. పర్యాటక కేంద్రాల వద్ద మెరుగైన పారిశుద్ధ్యం, మరుగుదొడ్లను నిర్వహించాలాన్నారు. అనంతరం బాసర సరస్వతి ఆలయ అభివృద్ధిపై కలెక్టర్ అధికారులతో చర్చిస్తూ, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా బాసర దేవాలయంలో మెరుగైన వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల కోసం వసతి సౌకర్యం మెరుగ్గా ఉండాలన్నారు. ప్రత్యేక రోజుల్లో రద్దీని నియంత్రించడానికి ప్రత్యేక కార్యచరణ రూపొందించాలన్నారు. ఆలయ పరిసరాల్లో నిరంతర పారిశుద్ధ్యం నిర్వహించాలన్నారు. భక్తుల సౌకర్యార్థం త్రాగునీరు, మరుగుదోడ్లు తదితర వసతులను మెరుగుపరచాలని సూచించారు. గోదావరి నది వద్ద భక్తులకు ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రజలు నది లోపలికి వెళ్లకుండా రక్షణ చర్యలు చేపట్టాలని, అత్యవసర సమయాలలో భక్తులు సంప్రదించేలా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, పర్యాటక శాఖ అధికారి శ్రీకాంత్ రెడ్డి, సీపీఓ జీవరత్నం, మున్సిపల్ కమిషనర్ సివిఎన్ రాజు, బాసర ఆలయ ఈవో విజయరామారావు, ఈడియం నదీమ్, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





## నెల్లికుదురు పోలీస్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ..
## ప్రజల కోసం జీవిస్తాం-మరణిస్తాం..ఎస్సై



**(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు అక్టోబర్ 24:** పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు పురస్కరించుకొని నెల్లికుదురు పోలీసుల ఆధ్వర్యాన గురువారం మండల కేంద్రం నెల్లికుదురు లో బైక్ ర్యాలీ నిర్వహించారు.అమర పోలీసు వీరుల త్యాగాలను స్మరిస్తూ స్లొగన్స్ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై చిర్ర రమేష్ బాబు మాట్లాడుతూ..పోలీసులు సమాజ రక్షకులన్నారు. ప్రజల కోసం జీవిస్తాం..అవసరమైతే కర్తవ్య నిర్వహణలో అమరత్వం పొందుతామని తెలిపారు.అమరులైన వీర పోలీసుల త్యాగాలు మరువలేనివన్నారు. కార్యక్రమంలో పోలీసులు వివిధ పార్టీలు ప్రజా సంఘాల నాయకులు యువకులు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి రైతు ఆత్మహత్య



**కొమురవెల్లి, అక్టోబర్ 24, (తెలంగాణ పత్రిక):**అప్పుల బాధ తాళలేక పురుగుల మందు తాగి వంగ మహేందర్ రెడ్డి (54) అనే రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని మర్రి ముచ్చాల గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. మృతుని కుమారుడు శ్రీనివాస్ రెడ్డి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు తన నాలుగు ఎకరాల భూమిలో వరి వేసి వ్యవసాయం చేస్తున్న మహేందర్ రెడ్డికి అప్పులు కావడం, దానికి తోడు తాను వేసిన వరి పంటకు తెగుళ్లు రావడం, అకాల వర్షాలతో పంట నష్టం జరగడంతో మనస్థాపానికి గురై ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతునికి భార్య కుమారుడు కూతురు ఉన్నారు. మృతుని కుటుంబాన్ని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఫోన్ ద్వారా పరామర్శించారు. కొమురవెల్లి బిఆర్ఎస్ నాయకుడు తలారి కిషన్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి మాట్లాడుతూ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ప్రభుత్వం నుండి రావలసిన రుణమాఫీ కాలేదని దానికి తోడు పంట నష్టం రావడం అప్పుల పాలు కావడంతో ఆత్మహత్య చేసుకోవడం విచారకరమని అన్నారు. మృతుని కుమారుడు శ్రీనివాస్ రెడ్డి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వారు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# పట్టణ కౌన్సిలర్ భర్త ఎర్రబెల్లి రాజేశ్ పద్ధతి మార్చుకోవాలి

**సిఐటియుపై నిందలు వేస్తే చూస్తూ ఊరుకోం**
**సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ఎస్ వెంకటస్వామి**

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 24 (తెలంగాణ పత్రిక):-** జిల్లాలోని క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డులో డిఎంఎఫ్టి నిధులతో రోడ్డు వేస్తే ఒక యూనియన్ అడ్డుకుంటుందని దుష్ప్రచారం చేస్తున్న స్థానిక కౌన్సిలర్ భర్త, స్థానిక యూట్యూబ్ రిపోర్టర్ ఎర్రబెల్లి రాజేష్ తన పద్ధతి మార్చుకోవాలని, నిజాయితీగా కార్మిక సమస్యలపై పోరాడుతున్న సిఐటియుపై దుష్ప్రచారం చేస్తే చూస్తూ ఊరుకోమని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కార్యదర్శి ఎస్ వెంకటస్వామి తెలిపారు. గురువారం 22వ వార్డులో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రోడ్డు వేస్తున్నామని ప్రచారం చేస్తున్న పక్కన సిఐటియు యూనియన్ కార్యాలయం ఉన్నదని, గతంలోనూ ఆ యూనియన్ కార్యాలయం పక్కన ఉన్న ఖాళీ స్థలాన్ని కబ్జా చేసేందుకు రాజేష్ ప్రయత్నం చేశాడని ఆరోపించారు. సింగరేణి స్థలంలో ఉన్న చెట్లను ఏరియా యాజమాన్యం అనుమతి లేకుండా కొట్టివేయడం సరికాదు అన్నందుకు యూనియన్ పై నిందలు వేస్తూ, అక్కడి స్థానికులను తనకు అనుగుణంగా రెచ్చగొడుతూ, మాట్లాడిస్తూ, ప్రచారం చేసే విధానాలు సరైనవి కావని, ప్రజలకు వాస్తవాలు చెప్పాలని సూచించారు. రోడ్డు వేస్తున్నామని చెబుతున్న వార్డులో పారిశుద్ధ వ్యవస్థను ఇప్పటికీ పట్టించుకోలేదని, రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని రాజేష్ నాటకాలు ఆడుతున్నారని ధ్వజమెత్తారు. ఈ విషయమై క్యాతనపల్లి మున్సిపల్ కార్యాలయంలో విచారించగా అసలు ఎలాంటి కాంట్రాక్ట్ పడలేదని అధికారులు చెబుతున్నారని, ఒకవేళ కాంట్రాక్ట్ పడిన కాంట్రాక్టర్



చేయవలసిన పనులను దగ్గరుండి చేయాల్సిన అవసరం రాజేష్ కు ఏమిటని ప్రశ్నించారు. సొంత యూట్యూబ్ ఛానల్ పెట్టుకుని, ఇతరులపై విమర్శించడం తప్ప, స్థానిక కౌన్సిలర్ సైతం ఈ విషయాన్ని బహిరంగంగా తప్పుపట్టడం లేదన్న విషయాన్ని స్థానిక ప్రజలు గమనించాలని కోరారు. యూనియన్ గా రోడ్డు నిర్మాణాన్ని తాము అడ్డుకుంటే దేనికన్నా సిద్ధంగా ఉంటామని, ఒకవేళ అడ్డుకుంటున్నామని నిరూపించకపోతే దేనికి సిద్ధంగా ఉంటారో అదే ప్రజలు చెప్పాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టర్ కౌన్సిలర్ దగ్గరుండి చేయవలసిన పనులను కౌన్సిలర్ భర్తగా రాజేష్ పర్యవేక్షిస్తూ అధికార దుర్వినియోగానికి పాల్పడం అతనికే తగినదని విమర్శించారు. అధికారంలో ఉన్న పార్టీలోకి మారుతూ, పబ్బం గడుపుతున్న రాజేష్, సిద్ధాంత పరంగా కార్మిక సమస్యలపై పోరాడుతున్న యూనియన్ ను విమర్శించడం మానుకోవాలని సూచించారు. స్థానిక వార్డులో ఉన్న సమస్యలను ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లి, పరిష్కరించడంలో రాజేష్ శ్రద్ధ చూపాలని, అవసరమైతే ఈ సమస్యను ప్రజాప్రతినిధుల ముందు మాట్లాడడానికి సైతం సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. కార్మికుల, ప్రజల సంక్షేమానికి, అభివృద్ధికి తాము, తమ యూనియన్ ఎప్పుడు అడ్డంకిగా ఉండదని, అవసరమైతే ప్రజల కోసం ఎంతటి త్యాగానికైనా తాము సిద్ధంగా ఉంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు వడ్లకొండ ఐలయ్య, అలవాల సంజీవ్, సంకె వెంకటేష్, శ్రీధర్, దొండ నవీన్, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## సెంట్రల్ డ్రగ్ స్టోర్ భవన నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 24 (తెలంగాణ పత్రిక):-**జిల్లా కేంద్రంలోని ఐటిఐ కళాశాల ఆవరణలో చేపట్టిన సెంట్రల్ డ్రగ్ స్టోర్ భవన నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం సెంట్రల్ డ్రగ్ స్టోర్ భవనాన్ని ఆకస్మికంగా సందర్శించి కొనసాగుతున్న నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మట్లాడుతూ, మంచిర్యాల జిల్లా పరిధిలో మందుల పంపిణీ కొరకు సెంట్రల్ డ్రగ్ స్టోర్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అంతకు ముందు హైదరాబాద్, ఆదిలాబాద్ నుండి మందుల పంపిణీ జరిగేదని, జిల్లా ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా డ్రగ్ స్టోర్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.

## మాజీ ఎమ్మెల్యే వెలిచాల జగపతిరావు విగ్రహం ఏర్పాటుకు స్థలం కేటాయించాలి

**మున్సిపల్ కమిషనర్ కు**
**వినతి పత్రం అందజేసిన నాయకులు**

**చొప్పదండి, తెలంగాణ పత్రిక, అక్టోబర్24** ప్రముఖ తెలంగాణ ఉద్యమకారులు, సీనియర్ కాంగ్రెస్ నేత మాజీ ఎమ్మెల్యే దివంగత వెలిచాల జగపతిరావు విగ్రహం ఏర్పాటు కోసం కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో స్థలం కేటాయించి అనుమతి ఇవ్వాలని మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పాయ్ కి గురువారం నగర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సరిల్ల రతన్ రాజు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ప్రతినిధులు వినతి పత్రం అందజేశారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో దివంగత నేత జగపతి విగ్రహం ఏర్పాటు చేసేందుకు స్థలం కేటాయించి అనుమతి ఇవ్వాలని కోరారు. వెలిచాల జగపతి రావు 1972 నుంచి 1977 వరకు జగిత్యాల నియోజకవర్గం నుండి శాసనసభ్యులుగా, మరియు 1978 నుండి 1984 వరకు శాసనమండలి సభ్యులుగా పనిచేశారని తెలిపారు. 1989 నుండి 1994 వరకు కరీంనగర్ నియోజకవర్గం నుంచి మరోసారి శాసనసభ్యుడిగా పనిచేశారని వివరించారు. ఆయన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడిగా ఎంతో మంచి పేరు సంపాదించారని పేర్కొన్నారు. కరీంనగర్ ప్రజలు ఆయన్ను ప్రజాబంధుగా గౌరవించారని, పేదల కోసం నిరంతరం పరితపించిన మహా నేత జగపతిరావు అని వివరించారు. కరీంనగర్ నియోజకవర్గ అభివృద్ధికి పెద్దపీట వేశారని తెలిపారు. ఆయన అమలు చేసిన సంక్షేమ



కార్యక్రమాలు ప్రజల అభివృద్ధికి ఎంతో దోహదపడ్డాయని వినతి పత్రంలో పేర్కొన్నారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఏదేని యోగ్యమైన ప్రదేశంలో కరీంనగర్ ప్రజలకు అత్యుత్తమ సేవలందించిన మహా నాయకులు జగపతిరావు విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు అనుమతి ఇవ్వాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు మున్సిపల్ కమిషనర్ కు విజ్ఞప్తి చేశారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు గండి రాజేశ్వర్, మాజీ నగర ప్రధాన కార్యదర్శి సరిళ్ళ రతన్ రాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గండి శ్యామ్, పులి నరసింగం, కాసారపు కిరణ్, గండి గణేష్, పెద్ది రవి తదిరులు ఉన్నారు.

## కోనుగోలు కేంద్రాల ద్వారా రైతులకు ప్రయోజనం

**రాయపోల్, అక్టోబర్ 24, (తెలంగాణ పత్రిక):**ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాలు రైతులకు ఎంతో ప్రయోజనం చేకూర్చుతాయాని స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్, రాయపోల్ ఐకేపీ ఏపీఎం కిషన్ లు అన్నారు. గురువారం మండలంలోని గొల్లపల్లి, రామారం, రాంసాగర్, అంకిరెడ్డిపల్లి, వడ్డేపల్లి, ఎల్కల్ గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని దళారులకు విక్రయించకుండా కొనుగోలు కేంద్రానికి తరలించి తగిన గిట్టుబాటు ధర పొందాలని సూచించారు. గ్రేడ్ (ఏ) కు రూ.2320, సాధారణ రకంకు రూ.2300 రూపాయలు మద్దతు ధరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు. కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఐకెపి సిబ్బంది అందుబాటులో ఉండి సహాయ సహకారాలు అందిస్తారని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియం చేసుకోవాలని పేర్కొన్నారు. వరి కోతలు ప్రారంభమైన నేపథ్యంలో ఐకెపి సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ధాన్యం వచ్చిన వెంటనే తేమ శాతాన్ని పరిశీలించి వెంటనే తూకం వేయాలని సూచించారు. వానకాలం సీజన్లో రైతులు ఎక్కువ శాతం వరి సాగు చేశారని ధాన్యం కూడా



అధిక శాతం వచ్చే అవకాశం ఉందని ఐకెపి సిబ్బంది రైతులకు అందుబాటులో ఉండి వారికి కావాల్సిన సదుపాయాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఐకెపి సీసీలు రాజేశ్వరరావు, ప్రవీణ్, కిష్టయ్య రవీందర్, పంచాయతి కార్యదర్శి యాదగిరి, వివోఏలు, గ్రామ మహిళా సభ్యురాళ్లు, హమాలీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న గంట రవికుమార్

**వరంగల్ జిల్లా బిజెపి అధ్యక్షులు**
**బిజెపిని బలోపేతం చేసే సంకల్పంతో**

**నర్సంపేట అక్టోబర్ 24( తెలంగాణ పత్రిక ప్రతినిధి)**తెలంగాణ రాష్ట్రం లో బిజెపిని బలోపేతం చేసే సంకల్పంతో జరుగుతున్న బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గంలో వల్లభ్ నగర్ 3 వ వార్డ్ లో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులతో కలిసి వరంగల్ జిల్లా బిజెపి అధ్యక్షులు గంట రవికుమార్ మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి రాణా ప్రతాప్ రెడ్డి పాల్గొని స్థానిక ప్రజలకు బిజెపి సభ్యత్వాలు కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచంద్ర రెడ్డి , ఎస్టి మోర్చ జిల్లా అధ్యక్షులు బానోత్



వీరన్న , నర్సంపేట రూరల్ మండల అధ్యక్షులు గంగిడి మహేందర్ రెడ్డి , నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శులు కొంపల్లి రాజు మరియు బి జె వై ఎం నర్సంపేట పట్టణ అధ్యక్షులు తప్పేట్ల సతీష్ , ఎస్సీ మోర్చా నర్సంపేట పట్టణ అధ్యక్షులు కేశపాక బాబు , మండల నాయకులు పార్టీ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## కాళోజి జయమ్మ చిత్రపటానికి నివాళులర్పించిన దమ్మపేట ప్రజాప్రెస్ క్లబ్

**అశ్వారావుపేట నియోజకవర్గ ప్రతినిధి, అక్టోబర్ 24, (తెలంగాణ పత్రిక)**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టియుడబ్ల్యూజే టి జె ఎఫ్ ప్రెస్ యూనియన్ చైర్మన్ కొత్తగూడెం ఆంధ్రజ్యోతి సీనియర్ రిపోర్టర్ కాళోజి శ్రీనివాస్ మాతృమూర్తి జయమ్మ ఇటీవల అనారోగ్యం తో మృతి చెందారు. ఈ క్రమంలో గురువారం దశదిన కర్మకు దమ్మపేట ప్రజా ప్రెస్ క్లబ్ చైర్మన్ మరియు సభ్యులు హాజరై జయమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కాలేజీ శ్రీనివాస్ ను పలకరించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రెస్ క్లబ్ చైర్మన్ దస్తగీర్ సభ్యులు నూనె హనుమంతరావు, మేకల ఉపేంద్ర, బొబ్బిలి రాకేష్, షేక్ ఖాసీం తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ మల్లికార్జున ముత్యా ను దర్శించుకున్న భక్తులు

తెలంగాణ పత్రిక అక్టోబర్ 24 కర్ణాటక రాష్ట్రం యాదగిరి జిల్లా జోర్గి నియోజకవర్గం మాల్ రోజ్ గ్రామంలో శ్రీ మల్లికార్జున ముత్యా ను దర్శించుకున్న భక్తులు మరియు మహేష్ గణపతి పటేల్ సంతోష్ సిద్దు సూర్యకాంత్ లోకేష్ శివ అన్నదానం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జట్గొండ మారుతి మాజీ ఎంపిటిసి శివానంద శ్రీపతి బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు సిద్దారెడ్డి మేత్రి మాణిక్ సోమేశ్ తదితరులు పాల్గొన్నారు



## గ్రామ వాటర్ మ్యాన్ శిక్షణ తరగతులు

తెలంగాణ పత్రిక జుక్కల్ ప్రతినిధి:కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలోని రైతు వేదికలో గురువారం కామారెడ్డి జిల్లా మిషన్ భగీరథ ఆధ్వర్యంలో పిట్లం మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన గ్రామ మంచినీటి సహాయకులకు(వాటర్ మెన్ లకు) నాలుగు రోజులపాటు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఆఫీసర్లు గ్రామ మంచినీటి సహాయకులకు గ్రామంలోని త్రీ పేజీ మోటార్ల వద్ద,ఏ విధంగా వైరింగ్ చేసుకోవాలో,మోటార్ నడవకపోతే ఎలా చెక్ చేసుకోవాలో తదితర అంశాలపై వారికి వివరించారు. అనంతరం శిక్షణ తరగతులు ముగిసిన తర్వాత ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. గ్రామ మంచినీటి సహాయకులు మిషన్ భగీరథ ఏఈఈ సుధాకర్,ఏఈ రాచప్పలను పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా మిషన్




భగీరథ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రమేష్,ఏఈఈ సుధాకర్,ఏఈ సిహెచ్,రాచప్ప,మరియు మిషన్ భగీరథ నీటి నాణ్యత సిబ్బంది నీలేష్,విట్టర్,ఆయా గ్రామాలకు చెందిన గ్రామ మంచినీటి సహాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఎన్నికలముందు ఇచ్చిన6 గ్యారెంటీలు అమలు చేయాలి

- రైతాంగానికి రెండు లక్షల రుణమాఫీ వెంటనే అమలు చేయాలి
- రైతు భరోసా వెంటనే రైతుల ఖాతాలో జమ చేయాలి
- సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి






**తెలంగాణ పత్రిక సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 24** : కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీ స్కీం లను వెంటనే అమలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం సూర్యాపేట పట్టణంలోని సీతారాంపురం ప్రియదర్శిని ఐటిఐ కాలేజీలో జరిగిన సిపిఎం పార్టీ సూర్యాపేట వన్ టౌన్ మహాసభకు సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు అర్వపల్లి లింగయ్య, గండమల్ల భాగ్యమ్మ, షేక్ సైదులు అధ్యక్ష వర్గంగా వ్యవహరించిన ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ కేంద్రంలో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి, కాంగ్రెస్ ప్రభుత్వాలు పెద్దలకు అనుకూలమైనటువంటి నిర్ణయాలు చేస్తూ పేదలను విస్మరిస్తున్నారని వారు విమర్శించారు. దేశంలోని మతోన్మాద శక్తులు బిజెపి దాని అనుబంధ సంఘాలు అధికారంలో ఉండటం వల్ల మైనార్టీ మతాలపై రోజురోజుకు తీవ్రమైన దాడులు పెరుగుతున్నాయని అన్నారు. పెట్టుబడిదారులకు అనుకూలమైన ఆర్థిక విధానాలను అమలు చేస్తూ దేశాన్ని భ్రష్టు పట్టిస్తున్నారని వారు విమర్శించారు. రాష్ట్రంలో అధికారులకు వచ్చిన కాంగ్రెస్ ఏ ఒక్క హామీని కూడా అమలు చేయడంలో అలసత్వాన్ని ప్రదర్శిస్తున్నాయని అన్నారు. అత్యంత నిరుపేదలైన వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12,000 రూపాయల ఇస్తామని, అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తామని, విద్యా, ఉద్యోగ నియమకాలను పూర్తి చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్నప్పటికీ ఏ ఒక్క హామీని కూడా సక్రమంగా అమలు చేయలేదని వారు ఆరోపించారు. రైతులందరికీ రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తామని మాటలకే పరిమితమైంది 60 శాతం మంది రైతుల కంటే ఎక్కువ రైతులకు రుణాలు మాఫీ చేయలేదుఅన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి ఎలాంటి షరతులు లేకుండా రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ తక్షణమే చేయాలని,గ్రామాల్లో, పట్టణాల్లో ప్రజలు తీవ్రమైన అనారోగ్య సమస్యలతో ఇబ్బందులకు గురవుతుంటే రాష్ట్ర ప్రభుత్వం పట్టి పట్టినట్లుగా వ్యవహరిస్తుంది ప్రభుత్వం తక్షణమే స్పందించి పట్టణాల్లో హెల్త్ క్యాంపులు నిర్వహించి ప్రజల ఆరోగ్యాలు కాపాడాలని వారు డిమాండ్ చేశారు ఈ మహాసభ ప్రారంభ సూచికంగా సిపిఎం పార్టీ పతాకాన్ని సిపిఎం సీనియర్ నాయకురాలు మామిడి పుల్లయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సూర్యాపేట వన్ టౌన్ లో ఈ మూడు సంవత్సరాల కాలంలోసిపిఎం పార్టీ నిర్వహించిన ప్రజా పోరాటాలనివేదికనుసిపిఎం వన్ టౌన్ కార్యదర్శి వల్లపు దాసు సాయికుమార్ ప్రవేశపెట్టారు. అంతకుముందు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన సిపిఎం అఖిలభారత ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, మల్లు స్వరాజ్యం, బుద్ధదేవ్ భట్టాచార్య, పెన్నా అనంతరామ శర్మ, సారగుండ్ల వెంకులు, అనుములపూరి బిక్షం, సంధ్యారాణి లకు ఈ మహాసభలో సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ మహాసభలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు,మట్టి పెల్లి సైదులు, కోట గోపి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎల్గూరి గోవింద్, జిల్లపల్లి నరసింహారావు, సిపిఎం పార్టీ వన్ టౌన్ కార్యదర్శి వల్లపు దాసు సాయికుమార్, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మడ్డి అంజిబాబు సిపిఎం పార్టీ పట్టణ కమిటీ సభ్యులు మామిడి సుందరయ్య, మామిడి పుల్లయ్య, అర్వపల్లి లింగయ్య,కప్పల సత్యం, షేక్ సైదులు, గండమల్ల భాగ్యమ్మ, పిట్టల రాణి, గుండెపురి శశిరేఖ,పోతురాజులక్ష్మి,షేక్ గౌస్, ఒట్టే ఎర్రయ్య, మాధగోని మల్లయ్య, ఏర్పుల శేఖర్, రావుల నాగరాజు, రాచూరి జానకిరాములు తదితరులు పాల్గొన్నారు.

## నేడు సింగరేణియులకు పిఎల్ఆర్ బోనస్ చెల్లింపు




**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 24 (తెలంగాణ పత్రిక):**–సింగరేణి కార్మికులకు యాజమాన్యం పిఎల్ఆర్ బోనస్ (దీపావళి బోనస్) శుక్రవారం కార్మికుల ఖాతాలో జమ చేయడం జరుగుతుందని సింగరేణి యాజమాన్యం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా ఏఐటియుసి అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య , ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్, ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ బి జనక్ ప్రసాద్, సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు, బిఎంఎస్ అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య లు వేర్వేరు ప్రకటనల్లో మాట్లాడుతూ, జాతీయ కార్మిక సంఘాలు కలిసి చేసిన పోరాట ఫలితంగానే కార్మికులకు 93,750 రూపాయల పిఎల్ఆర్ (దీపావళి బోనస్) చెల్లించడం జరుగుతుందని ఇది కార్మిక విజయమని తెలిపారు. కాగా ఈ బోనస్ దసరా ముందు కోలిండియాలో చెల్లిస్తుండగా, సింగరేణిలో మాత్రం దీపావళి పండుగ ముందు చెల్లించడం జరుగుతుంది. గత సంవత్సరం కన్నా 8750 రూపాయలు అధికంగా పిఎల్ఆర్ బోనస్ చెల్లించేందుకు ఏఐటీయూసీ, సిఐటియు, హెచ్ఎంఎస్, బిఎంఎస్ నాలుగు జాతీయ కార్మిక సంఘాలు కోలిండియా, సింగరేణి యాజమాన్యంతో ఒప్పందం చేసుకున్నాయి. కాగా శుక్రవారం కార్మిక ఖాతాలో దీపావళి బోనస్ (పిఎల్ఆర్) బోనస్ కార్మికుల బ్యాంక్ ఖాతాలలో జమ కానున్నాయి.

## పిల్లలకు స్వర్ణమృత ప్రాశన ఔషధ వితరణ

శ్రీ శ్రీ గురూజీ ఉమేష్ స్వామి చేతుల మీదుగా ప్రారంభం..



**చిగురుమామిడి,అక్టోబర్24(తెలంగాణ పత్రిక):**కరీంనగర్ జిల్లా చిగురుమామిడి శ్రీస్వయంభు పాంబండ పంచముఖ ఆంజనేయ స్వామి పీఠం ఆధ్వర్యంలో వికాస తరంగిణి సౌజన్యంతో చిన్నపిల్లల నుండి 16సంవత్సరాల పిల్లలకు స్వర్ణమృత ప్రాశన ఔషధ వితరణ కార్యక్రమంను నిర్వహించారు. కార్యక్రమాన్ని శ్రీ శ్రీ గురూజీ ఉమేష్ స్వామి చేతులమీదుగా ప్రారంభించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ మందు వినియోగించుకున్న వారికి జ్ఞాపకశక్తి,రోగనిరోధక శక్తి, మేధాశక్తి,మాటలు రాని పిల్లలకు మాటలు వచ్చేందుకు తోడ్పడుతుందని వారు పేర్కొన్నారు. ఈ మందు జి ఆర్ ఆయుర్వేదిక్ యూనివర్సిటీ ఆసుపత్రి నందు తయారు చేస్తు పంపించేస్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో తెరాల అమర్, సురేష్, బొల్లబత్తిని సంతోష్,ప్రవీణ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**నర్సంపేట అక్టోబర్ 24( తెలంగాణ పత్రిక ప్రతినిధి)**ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం పరుచుకోవాలని తెలియజేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు గురువారం రోజున వర్ధన్నపేట మండల పరిధిలోని దమ్మన్నపేట గ్రామం నందు ఐకేపీ పౌర్ణమి గ్రామెక్య సంఘం వారి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ప్రారంభించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అన్ని రకాల వసతులు కల్పించామని అన్నారు.ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ...రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని,రైతులు పండించిన ప్రతీ ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు.ఏ గ్రేడ్‌కు రూ. 2320, కామన్ రకానికి రూ.2300 ధర చెల్లిస్తుందని, రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని సూచించారు.సన్న రకం ధాన్యానికి రూ.500 బోనస్ అందిస్తున్నట్లు ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం 17% మాయిచర్ ఉండాలి అని అన్నారు...కేవలం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో మాత్రమే సన్నధాన్యానికి బోనస్ లభిస్తుందన్నారు. రైస్ మిల్లులో విక్రయాలకు బోనస్ వర్తించదని ప్రతి ఒక్క రైతుకు ఈ విషయంపై అవగాహన కల్పించాలని సూచించారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మౌలికసదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. రవాణ, హమాలీలు, గోనె సంచుల కొరత రాకుండా చూడాలని అన్నారు..... అనంతరం ప్యాక్స్ ద్వారా రైతుకు ఐదు లక్షల రూపాయల రుణం మంజూరు చేయగా నేడు రైతుకు చెక్కు అందజేసిన ఎమ్మెల్యే .అలాగే రైతులకు ఎలాంటి సమస్యలు ఉన్న నా దయల్ యువర్ ఎమ్మెల్యే 8096107107 కి కాల్ చేసి మీ సమస్యలను పరిష్కరించుకోగలరని తెలియజేశారు...ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర టేక్యాబ్ చైర్మన్ మర్నేని రవీందర్ రావు, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్ రావు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి స్థానిక గ్రామ పార్టీ అధ్యక్షుడు చిరబోయిన రాజు, మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ తో పాటు ప్రజాప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు సొసైటీ డైరెక్టర్లు మరియు గ్రామ మండల స్థాయి నాయకులు వివిధ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు మరియు వ్యవసాయ శాఖ అధికారులు, ఎమ్మార్వో వివిధ శాఖల అధికారుల తో పాటు తదితరులు పాల్గొన్నారు....

# సామాజిక సేవలో జోగాపూర్ యువకుడు

- పేదలకు అండగా నేనున్నా, అంటున్న పర్శరాములు...
-స్వచ్ఛందంగా,గ్రామాల్లో సామాజిక సేవలు...
- నిరంతరం పలు సేవా కార్యక్రమాలు...



**(చందుర్తి మండలం,తెలంగాణ పత్రిక. అక్టోబర్ 24.)**రాజన్న సిరిసిల్ల జిల్లా, చందుర్తి మండలం , జోగాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, మ్యాకల పర్శరాములు, ఎందరో మహానీయుల స్ఫూర్తితో సామాజిక సేవలో నిమగ్నం అయ్యారు . సేవే లక్ష్యంగా,ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నాడు .విద్య, వైద్య, క్రీడా, సామాజిక రంగాల్లో అనేక కార్యక్రమాలు చేపడుతూ, యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారు . పర్శరాములు సొంత ఖర్చులతో , పేద విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ, రక్తదానం, క్రీడా పోటీలు, ఓటు హక్కుపై గ్రామ ప్రాంతాలలో ఉన్న వారికి అవగాహన, హరితహారంలో మొక్కలు నాటడం, పర్యావరణ పరిరక్షణ, తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలపై ప్రజలకు వివరించడం , వంటి అనేక కార్యక్రమాలు చేపడుతూ,మండల ప్రజల, మరియు నాయకుల,మన్ననలు పొందుతున్నారు.వివరాల్లోకి వెళ్తే....2006 నుండి అనేక సామజిక సేవలు మొదలు పెట్టిన మ్యాకల పర్శరాములు.... జోగాపూర్ గ్రామం లో హనుమాన్ దేవాలయం లో తన వంతుగా ఫ్లోరింగ్ కి వర్క్ చేపించారు .మరియు జోగాపూర్ రామలయానికి మైక్ సెట్ డొనేషన్ చేసారు,జోగాపూర్ వాస్తవ్యులు మద్దిరాల పురుషోత్తం, మంజుల దంపతులు అనారోగ్యం తో చనిపోగా, వారి పిల్లలు ఇద్దరు అమ్మ నాన్నలను కోల్పోయి, అనాధలయ్యారు . అ సమయంలో తనవంతు సహాయం చేసి, ముందుండి,దాతల ద్వారా డబ్బులు జామచేసి సుమారు 1,80000 రూపాయలు , రుద్రంగి పోస్ట్ ఆఫీస్ లో ఫిక్స్ డిపాజిట్ చేసారు. మరియు జోగాపూర్ ప్రైమరీ స్కూల్ కు తన మిత్ర బృందం తో కలిసి ప్రొజెక్టర్ డొనేషన్ చేసినారు. హై స్కూల్ కి బెంచీలు,విరాళంగా ఇచ్చారు .కరోనా మహమ్మారి సమయం లో పేద కుటుంబాలకు, నిత్యవసర వస్తువులు,పంపిణి చేసారు. చందుర్తి మండలంలోని, మరణించిన పేద కుటుంబాలకు ఆర్థికంగా సహాయం చేస్తూ, సామజిక సేవలో నిమగ్నమైపోయాడు.ఈ సందర్భంగా మ్యాకల పర్శరాములు మాట్లాడుతూ, నేను మధ్య తరగతి కుటుంబం నుండి వచ్చిన వాడినే, సామాజిక సేవలంటే నాకు ఇష్టమని,ఎవరు ఆకలితో ఉన్న చూడలేనని చెప్పుకొచ్చారు. ప్రతి ఒక్కరు ఉన్న దాంట్లో తోచిన సహాయం పేద వారికి చేయాలని వారు కోరారు.

# రెండవ ఏఎన్ఎం ల పర్మినెంట్ చేయాలి:

ఎం నరసింహ డిమాండ్
రెండవ ఏఎన్ఎం లను పర్మనెంట్ చేసి, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించలి
ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు







**తెలంగాణ పత్రిక** /రాజేంద్ర నగర్ శంషాబాద్ లోని ఓ హోటల్ కాన్ఫరెన్స్ హాలులో జరిగిన రెండవ ఏఎన్ఎం రాష్ట్ర ఆహ్వాన సంఘం సమావేశం ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాల అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా, ప్రజా వైద్య రంగంలో అత్యంత విలువైన శ్రమ చేస్తున్న సెకండ్ ఏఎన్ఎం పట్ల ప్రభుత్వాల వైఖరి మారడం లేదని ఎం నరసింహ చెప్పారు. "ప్రభుత్వాలు వీరితో విలువైన శ్రమను చేయిస్తూ గౌరవం పొందుతున్నాయి, కానీ వీరి జీతాలు మాత్రం పెరగడం లేదు," అని ఆయన విమర్శించారు. 10 సంవత్సరాలు, 15 సంవత్సరాలుగా పనిచేసే వీరికి రాష్ట్ర ప్రభుత్వం మొండి చేయి చూపడం బాధాకరమని, రాబోయే కాలంలో రెండవ ఏఎన్ఎం లను పర్మినెంట్ చేసే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని ఆయన తెలిపారు. రెండవ ఏఎన్ఎం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు రామాంజనేయులు మాట్లాడుతూ, "శ్రామిక మహిళల పట్ల రాష్ట్ర ప్రభుత్వం వైఖరి మారాలి. రెండవ శ్రమను గుర్తించి వారిని తక్షణమే పర్మినెంట్ చేయాలి," అని ఆయన డిమాండ్ చేశారు.నవంబర్ 17న జరిగే రెండవ ఏఎన్ఎం రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని రామాంజనేయులు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు, జిల్లా అధ్యక్షుడు కే రామస్వామి, దత్తు నాయక్, సామిడి శేఖర్ రెడ్డి, కే చందు యాదవ్, వడ్ల సత్యనారాయణ, పద్మ, జయమ్మ, అరుణ, మణెమ్మ, విజయలక్ష్మి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# ఎంబీబీఎస్ విద్యార్థుల చదువుకి బాసటగా ఉప్పల్ ఎమ్మెల్యే,

మల్లాపూర్ డివిజన్ కి చెందిన ముగ్గురు ఎంబీబీఎస్ విద్యార్థులకు చెక్కుల పంపిణీ
స్వయంగా ఎంబీబీఎస్ విద్యార్థి ఇంటికి వెళ్లి చెక్కును అందజేసిన ఉప్పల్ ఎమ్మెల్యే,



మేడ్చల్ జిల్లా ప్రతినిధి /ఉప్పల్ అక్టోబర్ 24( తెలంగాణ పత్రిక )మల్లాపూర్ డివిజన్ అశోక్ నగర్ కి కావ్య పట్నం మహేందర్ రెడ్డి మెడికల్ కాలేజీ ఎంబీబీఎస్ చదువుతుంది.అలాగే భవాని నగర్ కి చెందిన అఖిల ఆలేటి విశ్వ రేతన్ రెడ్డి ప్రభుత్వ మెడికల్ కాలేజీ యాదద్రి భువనగిరి వరంగల్ కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించడం జరిగింది.ఫీజు కట్టలేక ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న ఉప్పల్ శాసనసభ్యుడు బండారు లక్ష్మారెడ్డి తన స్వంత నిధులతో బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎంబీబీఎస్ కి అయ్యే ఫీజు ఇద్దరికీ 60 వేల చెక్కులను అలాగే ఒక్కరికీ 29 వేల ఇంటికి వెళ్లి అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని ఎవరైనా ఎంబీబీఎస్ సీటు సాధిస్తే ఫీజు మొత్తం తానే చెల్లిస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమం లో స్థానిక మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి టిఆర్ఎస్ పార్టీ నాయకులు కటార్ల భాస్కర్ , బొదాసు నరేష్ , లక్ష్మి నారాయణ ,శ్రీశైలం యాదవ్ , దయాకర్ రెడ్డి, వాసు , ధర్మారెడ్డి , ఉస్మాన్ కాలనీ వాసులు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సామాన్యుడికి ధడ పుట్టిస్తున్న కూరగాయల ధరలు..

## అంగట్లో బగ్గు మంటున్న నిత్యవసర సరుకులు



**కోడిమ్యాల అక్టోబర్ 24(తెలంగాణ పత్రిక)**కొడిమ్యాల మండల కేంద్రంలోని స్థానిక అంగడి బజార్ సంతలో సతమతమవుతున్న ప్రజలు అకాల వర్షాల వలన మార్కెట్లో కూరగాయల ధరలు ఆకాశన్నంటుతున్నాయి.దీంతో పేద,మధ్య తరగతి ప్రజలపై పెను భారం పడుతోంది. వారి స్తోమతలో కూరగాయలు కొనలేని పరిస్థితి నెలకొంది.మరోవైపు నిత్యావసర వస్తువుల ధరలు సైతం విపరీతంగా పెరగడంతో పేద ప్రజలు తీవ్ర ఇబ్బంది స్థితిలో ఉన్నారు.కూరగాయాల ధరలు పెరగడంతో జనాలు ఒక్కసారిగా అవాక్కవుతున్నారు.కొందరైతే కూరగాయాల కొనేందుకు ధైర్యం రాక ఉట్టిచేతులతో ఇంటి దారి పడుతున్నారు.ధరలు ఎప్పుడు తగ్గుతాయా? అని ఆశగా ఎదురుచూస్తున్నారు.వర్షాల వలన దిగుబడి తగ్గడమే ఇందుకు కారణంగా తెలుస్తోంది. ఈ క్రమంలో కూరగాయాల ధరలు ఏకంగా రూ.100కు చేరువలో ఉన్నాయి. ఇప్పటికే టమోటా రూ.60 పలుకుతోంది. జిల్లాలో గత వారం ఉల్లి కేజీ రూ.40 ఉండగా.. ఇప్పుడు రూ.50కి చేరింది. టమోటా గతవారం కేజీ రూ.40 నుంచి 50 మధ్యలో ఉండగా, కొన్ని ప్రాంతాల్లో రూ.70 పలుకుతుండగా..మరికొన్ని ప్రాంతాల్లో రూ.80 నుంచి 90 మధ్య పలుకుతోంది. దీపావళి పండుగ నాటికి అన్ని కూరగాయాలు రూ.100 చేరువ కావొచ్చని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. దీపావళి పండగ నాటికి మరింత రేట్లు పెరిగే అవకాశం ఉన్నట్టు తెలుస్తుంది.

# గూడూరు తహసిల్దార్ కార్యాలయంలో నిరసన



**పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం :- అక్టోబర్ 24. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):**– గూడూరు మండల స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో,నెల్లికుదురు తహసీల్దార్ పై, కార్యాలయ సిబ్బంది పై ఇసుక మాఫియా దళరులు దాడిచేసి, అసభ్య పదజాలాలతో దూసించిన వారిని, కఠినంగా శిక్షించి, వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని,గూడూరు తహసీల్దార్ కార్యాలయంలో, డిప్యూటీ తహసిల్దార్ ఘోలి కోమల ఆధ్వర్యంలో, నిరసన చేపట్టిన కార్యాలయ సిబ్బంది.

# సిరిసిల్ల టు సిద్దిపేట ఫోర్‌లేన్..!!

**సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, తెలంగాణ పత్రిక అక్టోబర్ 24:**? మూలమలుపులు లేకుండా కొత్తగా రోడ్డు నిర్మాణానికి డీపీఆర్ ? మానేరువాగుపై మరో వంతెన ? నేషనల్ హైవే 365 బీకి కొత్త రూపు ? రూ.1,100 కోట్లతో పనులు ? 150 అడుగులతో భూసేకరణ ? ఆందోళనలో భూయజమానులురాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల కేంద్రంలోని సిరిసిల్ల: ధార్మికక్షేత్రం వేములవాడ.. కార్మికక్షేత్రం సిరిసిల్ల నుంచి హైదరాబాద్ వెళ్లేందుకు కొత్త రహదారి రూపుదిద్దుకోనుంది. సిరిసిల్ల–సిద్దిపేట మధ్య 36 కిలోమీటర్ల డబుల్ రోడ్డుపై 25 ప్రదేశాల్లో ప్ర మాదకరమైన మలుపులున్నాయి. ఈ రోడ్డు కాకుండా కొత్తగా 150 అడుగుల(ఫీట్ల) వెడల్పుతో మరో జాతీయ రహదారి(ఎన్‌హెచ్) నిర్మాణానికి రూ.1,100కోట్లతో కేంద్రం అనుమతించగా.. అలైన్‌మెంట్ ఖరారైంది. సిద్దిపేట జిల్లా దుద్దెడ నుంచి రాజీవ్‌రహదారి కాకుండా కొత్తగా మరో రహదారిని 54 కిలోమీటర్ల మేర సిరిసిల్ల వరకు నిర్మించనున్నా రు. దీని కోసం డిటేయిల్డ్ ప్రాజెక్టు రిపోర్టు (డీపీఆర్) జాతీయ రహదారుల విభాగం సిద్ధం చేసింది. దుద్దెడ నుంచి సిరిసిల్ల వరకు సూర్యాపేట నుంచి సిరిసిల్ల వరకు 184 కిలోమీటర్ల 365బీ రోడ్డును కేంద్ర ప్రభుత్వం విస్తరిస్తోంది. ఇరుకుగా ఉన్న ఈ రోడ్డుపై అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. సిద్దిపేట జిల్లా దుద్దెడ నుంచి సిరిసిల్ల వరకు కొత్తగా నాలుగు వరుసలుగా 20 మీటర్ల వెడల్పుతో రోడ్డు వేయాలని నిర్ణయించింది. ఎన్‌హెచ్ 365బీలో భాగంగా 54 కిలోమీటర్ల గ్రీన్‌ఫీల్డ్ హైవేగా కొత్త రోడ్డు నిర్మించనున్నారు. దుద్దెడ నుంచి మ ర్పడగ, సిద్దిపేట అర్బన్ మండలం పరిధిలోని తడ్కపల్లి, ఎన్సాన్‌పల్లి, బూర్గుపల్లి, గుండావాలీఖర్దు, సిద్దిపేటరూరల్ మండల పరిధిలోని పుల్లూరు, చిన్నకోడూరు మండల పరిధిలోని రామంచ, గంగా పూర్, నారాయణరావుపేట మండలం పరిధిలోని మల్యాల, గుర్రాలగొంది, జక్కాపూర్, రాజన్నసిరిసిల్ల జిల్లా పరిధిలోని తంగళ్లపల్లి మండలం జిల్లెల్ల, రామచంద్రాపూర్, నేరెళ్ల, సారంపల్లి, బద్దెనపల్లి, మండెపల్లి, తంగళ్లపల్లి, సిరిసిల్లఅర్బన్ పరిధిలోని రగుడు కలెక్టరేట్ క్రాస్‌రోడ్డు వరకు కొత్తరోడ్డు నిర్మాణానికి ప్రతిపాదించారు. సిరిసిల్లమానేరు వాగుపై మరో కొత్త వంతెన నిర్మించనున్నారు. సంయుక్త సర్వేలకు ఆదేశాలు జాతీయ రహదారుల విభాగం భారత ప్రభుత్వ గెజిట్ నోటిఫికేషన్ ద్వారా సంయుక్త సర్వేలకు ఆదేశాలు జారీ అయ్యాయి. రాజన్నసిరిసిల్ల జిల్లా పరిధిలో విద్యుత్ పంపిణీ సేవలు అందించే 'సెస్' సంస్థ అధికారులు ప్రతిపాదిత రోడ్డులో ఉన్న విద్యుత్ లైన్ల షిఫ్టింగ్‌కు అయ్యే ఖర్చు అంచనాలను క్షేత్రస్థాయి సర్వే చేయాలని ఆదేశించారు. ఈ రోడ్డు నిర్మాణానికి డీపీఆర్ అందించే ధృవ కన్సల్టెన్సీ ఏజెన్సీతో కలిసి సంయుక్త సర్వేలు చేయాలని 'సెస్' మేనేజింగ్ డైరెక్టర్‌ను నేషనల్ హైవే విభాగం ఈఈ ఆదేశించారు. ఈమేరకు క్షేత్రస్థాయిలో సర్వేలు సాగుతున్నాయి. జిల్లాలో కొత్త రోడ్డు వణుకు సిరిసిల్ల, వేములవాడ పట్టణాలతోపాటు జిల్లా ప్రజలు సిద్దిపేట మీదుగా హైదరాబాద్‌కు వేగంగా వెళ్లేలా ఈ ఫోర్‌లేన్ జాతీయ రహదారి రూపుదిద్దుకోనుంది. మలుపులు లేని రహదారి 54 కిలోమీటర్ల రోడ్డు 150 అడుగుల వెడల్పుతో సమీప భవిష్యత్‌లో జిల్లా ప్రజలకు అందుబాటులోకి రానుంది. అయితే కొత్త రోడ్డు నిర్మాణానికి అవసరమైన భూసేకరణతో జిల్లాలో వణుకు మొదలైంది. ఇప్పటికే రైల్వేలైన్, జలాశయాలు, కొత్త రోడ్ల నిర్మాణాలకు భూములు కోల్పోయిన జిల్లా వాసులు మరోసారి జాతీయ రహదారి నిర్మాణానికి భారీ ఎత్తున భూములను ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో జిల్లెల్ల నుంచి జిల్లా కేంద్రం వరకు విలువైన వ్యవసాయ భూములు, బైపాస్‌రోడ్డు వెంబడి విలువైన స్థలాలు, భవనాలు రోడ్డు నిర్మాణంలో కోల్పోవాల్సి వస్తుంది. ఫలితంగా ఎవరి భూములు, ఎవరి స్థలాలు, ఎవరి భవనాలు జాతీయ రహదారి నిర్మాణంలో పోతాయనే వణుకు మొదలైంది. భూసేకరణలో భాగంగా ప్రభుత్వం ఇచ్చే పరిహారం మార్కెట్ విలువతో పోల్చితే చాలా తక్కువగా ఉండడంతో భూనిర్వాసితులు భారీగా నష్టపోయే అవకాశం ఉంది. వ్యవసాయ భూముల మధ్యలోనుంచి రోడ్డుపోతే.. అటూ.. ఇటూ రాకపోకలకు రైతులకు ఇబ్బందులు ఎదురవుతాయి. గూగుల్ ఎర్త్ సహకారంతో ఇప్పటికే రహదారి నిర్మాణానికి చేసిన ప్రతిపాదనల మ్యాప్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది. ఈ మ్యాప్ భూయజమానుల్లో భయాన్ని నింపుతుంది. ఈ ప్రాజెక్టు ఎప్పటిలోగా పూర్తవుతుందో తెలియదు కానీ.. జిల్లాలో జాతీయ రహదారి భూసేకరణ అంశం భూకంపం సృష్టిస్తుంది. 150 ఫీట్లతో భూసేకరణదుద్దెడ–సిరిసిల్ల రోడ్డు నిర్మాణానికి 150 ఫీట్లతో భూసేకరణ జరుగుతుంది. ఈమేరకు ప్రభుత్వం నుంచి అనుమతులు లభించాయి. ఇప్పటికే వంద ఫీట్ల రోడ్డు ఉన్న ప్రాంతాల్లో ఇరువైపులా 25 ఫీట్లతో విస్తరిస్తారు. కొత్తగా రోడ్డు నిర్మించేందుకు నేరుగా 150 ఫీట్లతో సేకరిస్తారు. ఇందుకు సంబంధించిన క్షేత్రస్థాయి సర్వేలతో కన్సల్టెన్సీ ఏజెన్సీ పూర్తి డీపీఆర్‌ను రూపొందిస్తుంది. – అన్నయ్య, డీఈఈ, నేషనల్ హైవే, సిద్దిపేట

## గోదావరి నదిలో కొట్టుకుపోయిన వ్యక్తిని రక్షించిన పోలీసులు



**తెలంగాణ పత్రిక, కన్నాయిగూడెం అక్టోబర్ 24:** –ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలోని తుపాకులగూడెం గ్రామానికి చెందిన ఓ వ్యక్తి మధ్యాహ్నం చేపల వేట కోసం గోదావరి నదికి వెళ్లి ప్రమాదవశాత్తు తెప్పతో పాటు నదిలో కొట్టుకుపోయాడు. వెంటనే తెలుసుకున్న కన్నాయిగూడెం పోలీసులు తుపాకులగూడెం సమ్మక్క సాగర్ బ్యారేజీ వద్ద నది ప్రవాహంలో ఆపదలో ఉన్న వ్యక్తిని కానిస్టేబుళ్లు ప్రవీణ్, సుధాకర్ రక్షించారు. ప్రమాదకర ప్రాంతాలకు ఎవరూ చేపల వేటకు వెళ్లవద్దని పోలీసులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కాకతీయ యూనివర్సిటి ఎంఎస్ఎఫ్ జిల్లా సభ్యులు



**తెలంగాణ పత్రిక అక్టోబర్ 24** వీపనగండ్ల మండలం మాన్య శ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాలమేరకు కాకతీయ యూనివర్సిటీ లో జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర విశ్వ విద్యాలయాల మాదిగ విద్యార్థుల సమావేశంకు వీపనగండ్ల మండల కేంద్రం నుంచి ఎంఎస్ఎఫ్ వనపర్తి జిల్లా కమిటీ సభ్యులు వరంగల్‌కు వెళ్లారు. ఈ సమావేశం ద్వారా అయిన మాదిగ జాతి విద్యార్థులు ఇంకా ఉన్నతమైన స్థాయికి చేరాలి అన్ని మా ఉదేశ్యం అన్ని కమిటీ సభ్యులు చెప్పుకొచ్చారు.

## ఆయిల్ ఫామ్ సాగు దిశగా రైతులను ప్రోత్సహించాలి

- డిసెంబర్ వరకు వేయ్యి ఎకరాలలో ఆయిల్ పామ్ ప్లాంటేషన్ పూర్తి చేయాలి
- ఆయిల్ ఫామ్ సాగుకు డ్రిప్ సౌకర్యం కల్పన వేగవంతం చేయాలి
- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష






**పెద్దపల్లి ప్రతినిధి,అక్టోబర్–24 (తెలంగాణ పత్రిక):**పెద్దపెల్లి జిల్లాలో కొత్తగా 1000 ఎకరాలలో ఆయిల్ ఫామ్ మొక్కల ప్లాంటేషన్ డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారంహౌజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఆయిల్ ఫామ్ మొక్కల గ్రౌండింగ్ పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మన జిల్లాలో ప్రస్తుత సంవత్సరం నూతనంగా 324 ఎకరాలలో ఆయిల్ ఫామ్ సాగు ప్లాంటేషన్ చేయడం జరిగిందని, మరో 350 ఎకరాలలో ప్లాంటేషన్ చేయడానికి సన్నద్ధంగా ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. డిసెంబర్ నాటికి పెద్దపెల్లి జిల్లాలో కొత్తగా 1000 ఎకరాలలో ఆయిల్ ఫామ్ సాగు మొక్కల ప్లాంటేషన్ పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.నిర్దేశించుకున్న లక్ష్యాల మేరకు ఆయిల్ ఫామ్ మొక్కల ప్లాంటేషన్ సాధన దిశగా వ్యవసాయ అధికారులు, ఉద్యానవన శాఖ అధికారులు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ తెలిపారు. ఆయిల్ ఫామ్ సాగుకు ముందుకు వచ్చిన రైతుల నుంచి మొక్కలకు, డ్రిప్ కోసం వెంటనే డీడీలు సేకరించాలని కలెక్టర్ తెలిపారు. డీడీలు సమర్పించిన రైతులకు మొక్కల సరఫరా, డ్రిప్ సౌకర్యం ఏర్పాటు వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డి.హెచ్.ఎస్.ఓ జగన్మోహన్ రెడ్డి, ఏడిఏ కాంతారావు, హార్టికల్చర్ అధికారులు జ్యోతి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నవంబర్ 1న కరీంనగర్ కు బీసీ కమిషన్ బృందం రాక

### జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ వెల్లడి

**సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, తెలంగాణ పత్రిక అక్టోబర్ 24 :**రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల వారీగా కల్పించాల్సిన అవసరమైన రిజర్వేషన్ల దామాషాను పేర్కొనే విషయంలో ఆసక్తి కలిగిన ఆయా రాజకీయ పార్టీలు, సంఘాలు, ప్రజల అభిప్రాయాలను తెలుసుకునేందుకు వీలుగా తెలంగాణ బీసీ కమిషన్ ప్రతినిధుల బృందం నవంబర్ 1న కరీంనగర్ కు విచ్చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రాజన్న సిరిసిల్ల, కరీంనగర్ ఉమ్మడి జిల్లాకు సంబంధించి నవంబర్ 1న కరీంనగర్ కలెక్టరేట్లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు కమిషన్ చైర్మన్ నిరంజన్ నేతృత్వంలో సభ్యులు రాపోలు జయప్రకాశ్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మి, బీ.సీ వెల్ఫేర్ కమిషనర్లతో కూడిన బృందం ప్రజాభిప్రాయ సేకరణ జరుపనుందని వెల్లడించారు.అభిప్రాయాలు , సలహాలు, సూచనలు,



తెలియజేయాలనుకునే వారు రాతపూర్వక సమర్పణలు, అభ్యర్థనలను నేరుగా ఎవరైనను సమర్పించవచ్చని సూచించారు. వారి అభ్యర్థనలతో పాటు నిర్దేశిత నమూనాలో వెరిఫికేషన్ అఫిడవిట్ ఆరు సెట్లను తెలుగు లేదా ఆంగ్ల భాషలో ఇవ్వాల్సి ఉంటుందని, వారి వాదనలకు మద్దతుగా వారి వద్ద ఉన్న సమాచారం, మెటీరియల్, సాక్ష్యాలను, సంబంధిత కేసుల వివరాలను పేర్కొంటూ, సమర్పణలు, అభ్యర్థనలు, సలహాలు, ఆక్షేపణలను కమిషన్ కు నివేదించవచ్చని జిల్లా కలెక్టర్ సూచించారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తిని పరామర్శించిన మాజీ మంత్రివర్యులు

### పువ్వాడ అజయ్ వ్యక్తిగత పిఏ రవి కిరణ్ పువ్వాడ అజయ్ అన్న టీం అన్న టీం!

**(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా అక్టోబర్ 24):**–ఖమ్మం ఖానాపురం హవేలి యుపిహెచ్ కాలనీ 4వ. డివిజన్ వాస్తవ్యులు డివిజన్ అధ్యక్షులు జోగుపర్తి ప్రభాకర్ గారి ఆరోగ్యం బాగోలేదని తెలిసి వారిని వారి ఇంటికి వెళ్లి యోగక్షేమాలు తెలుసుకొని పరామర్శించిన.. మాజీ రవాణా శాఖ మంత్రివర్యులు పువ్వాడ అజయ్ కుమార్ . వ్యక్తిగత పిఏ రవి కిరణ్ . మాజీ సోడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్ ,నాలుగో డివిజన్ కార్పొరేటర్ దండా జ్యోతి రెడ్డి . దేవపర్తిని కిషోర్ . కంచర్ల దయాకర్ , కార్యదర్శి వలి , ఎడెల్లి బిక్షం సుబ్బాచారి , కోడి రెక్కల ఫ్రాన్సిస్.%దీ=ూ%. నాయకులు తదితరులు పాల్గొన్నారు... జై పువ్వాడ.. టీం



## మా గోడు పట్టించుకునే వారు లేరా...

- డంపింగ్ యార్డ్ బాధితులు..





**హుజూరాబాద్ అక్టోబర్ 24 (తెలంగాణ పత్రిక)**జమ్మికుంట నిరుపేదలకు నివేషణ స్థలాలు అందించే లక్ష్యంతో 2006లో సంవత్సరంలో అప్పటి కాంగ్రెస్ గవర్నమెంట్ సర్వే నంబర్ 275, 276, 278 నెంబర్లలో నివేశన స్థలాలు కేటాయించారు. అదే భూమిని తిరిగి మున్సిపల్ శాఖ డంపింగ్ యార్డ్ కు కేటాయించారు. విషయం తెలుసుకున్న బాధితులు లబోదిబోమంటూ ఆరు నెలల నుంచి ప్రభుత్వ కార్యాలయాలు చెట్టు తిరుగుతూ తమ గోడును వెల్లపుచ్చుకుంటున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల పక్షాన నిలుస్తుంది అని మేము ఆశించాము కానీ మా నోటికాడి కూడును లాక్కొని ప్రయత్నం చేస్తున్నారు అని వారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. డంపింగ్ యార్డ్ తొలగించాలని మున్సిపల్ కమిషనర్ తో తీసుకెళ్లగా, మాకు ప్రభుత్వం కేటాయించింది మేము డంపింగ్ యాడికి వాడుకుంటామని స్పష్టం చేసినట్టు వారు తెలిపారు. పలువురు బాధిత మహిళలు మాట్లాడుతూ నిరుపేద మహిళలమైన మేము అప్పు సప్పు చేసుకొని ఇలాంటి నిర్మాణం చేపట్టామని మా ఇండ్ల ముందు డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేసి మమ్ములను ఇబ్బందులకు గురి చేస్తున్నారని కన్నీటి పర్యంతమయ్యారు. ప్రభుత్వ అధికారులు నివసించే స్థలంలో ఇలాగే చర్చ తీసుకోవచ్చు వేస్తే వారు భరిస్తారా అని ప్రశ్నించారు. అనంతరం మరో బాధితుడు నాగిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మాకు కేటాయించిన స్థలంలో 18 ఏళ్లుగా కనీస మాలిక వసతులు కల్పించకుండా మేము లక్షలాది రూపాయలు వెచ్చించి ఇల్లు కట్టుకుంటే మా స్థలాన్ని పందుల షెడ్డు కు కేటాయించడం దారుణమైన చర్యగా పేర్కొన్నారు. నిరుపేదలు పందుల కన్నా అధ్వానమా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బాధితుడు కడారి రాజు మాట్లాడుతూ ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి బీసీ ఫ్లాట్ల విషయంలో తక్షణ న్యాయం చేయకుంటే పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బాధితులు నాగిశెట్టి వెంకటేశ్వర్లు, కడారి రాజు,రాజ్ మహ్మద్ ఎర్రోజు సరిత, మెరుగు కృష్ణవేణి, గూడెపు రామ, కమల, రాజ్యలక్ష్మి స్వరూప లతోపాటు సుమారు వందమంది బాధితులు పాల్గొన్నారు.

## ఇక సెలవంటూ ముగిసిన కేసీ జైన్ అంతిమ యాత్ర

.బాధతప్త హృదయాలతో
కేసోరామ్ సిమెంట్ కార్మిక జనం





**పాలకుర్తి, అక్టోబర్ –24(తెలంగాణ పత్రిక ):–** బసంత్ నగర్ కేసోరామ్ సిమెంట్ కంపెనీ మాజి అధ్యక్షులు కేసీ జైన్ (82) అనారోగ్యంతో మృతి చెందాడు. అంత్య క్రియలు అయన స్వస్థలం హైదరాబాద్లో నిర్వహించారు.జైన్ కేసోరామ్ చరిత్రలో చెరగని ముద్ర అని అన్నారు.ఆయన చేపట్టిన కార్యక్రమాలను బసంత్ నగర్ కేసోరామ్ సిమెంట్ కార్మిక జనం బాదతప్తా హృదయాలతో తలుచుకున్నారు.

## ఉప్పల్ నియోజకవర్గం ఇన్చార్జి మదముల పరమేశ్వర్ రెడ్డిని కలిసిన శ్రీ మల్లికార్జున ఆలయ నూతన కమిటీ,

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్,అక్టోబర్ 24 ( తెలంగాణ పత్రిక)**శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం (రామంతాపూర్) కామిటి సభ్యులు ఈరోజు పరమేశ్వర్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది కమిటి సభ్యులు టెంపుల్ కు సంబంధించిన పోస్టులు రావడానికి గల కారణం ఉప్పల్ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి కి ప్రతేకంగా మాకమిటి తరుపున ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు, ఈకార్యక్రమంలో వల్లపు శ్రీకాంత్ యాదవ్, చెర్మన్ నామ్ రాజి రెడ్డి మెంబెర్స్ బొడ్డు బాలయ్య యాదవ్, లింగం, సతీష్ గౌడ్, ముత్యాల జంగయ్య మెంగా శోభ, శగా శ్రీధర్, అశోక్,బొడ్డు నరేష్ యాదవ్, పాల్గొన్నారు



## మునగ సాగుపై రైతులకు అవగాహన సదస్సు

- ఏ డి ఏ రవికుమార్

**అశ్వారావుపేట నియోజకవర్గ ప్రతినిధి, అక్టోబర్ 24, (తెలంగాణ పత్రిక)**దమ్మపేట మండల పరిధిలోని నాగుపల్లి గ్రామంలో రైతు వేదిక నందు అశ్వరావుపేట నియోజకవర్గం ఏ డి ఏ పి రవికుమార్, ఎంపీడీవో మాధవ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు రైతులకు మునగ సాగుపై అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం అయన మాట్లాడుతూ మునగ సాగుపై అధిక లాభాలు వస్తాయని ప్రతి ఒక్కరు అధిక సంఖ్యలో మునగ సాగు చేసి అత్యధిక లాభాలు పొందాలన్నారు. ఈ మధ్యకాలంలో చిన్నా, పెద్ద రక్తహీనతతో బాధపడుతున్నారని ఈ మునగ ఆకు వల్ల ఆరోగ్యపరంగా కూడా ఎంతో మేలు జరుగుతుందని రైతులకు తెలియజేశారు. అదేవిధంగా వెదురును బయో ఫెన్సింగ్ వాడుకోవాలని ఆయన ఈ సందర్భంగా రైతులకు సూచించారు.



## ఉచిత చేప పిల్లలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే జారె

**అశ్వారావుపేట నియోజకవర్గ, అక్టోబర్ 24, (తెలంగాణ పత్రిక)**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మత్స్యశాఖ ఆధ్వర్యంలో అశ్వారావుపేట మండలం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ప్రభుత్వం అందిస్తున్న ఉచిత చేపపిల్లల పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ పంపిణీ చేశారు. అశ్వారావుపేట మండలంలో గల గ్రామ పంచాయతీ మత్స్య సహకార సంఘాల పరిధిలో ఉండే 49 చెరువులకు గాను మొత్తం 3,00,000 బొచ్చె, రోహు, బంగారు తీగ, రకాల చేప పిల్లలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి యండి ఇంతియాజ్ అహ్మద్ ఖాన్, జిల్లా మత్స్య సహకార సంఘాల అధ్యక్షులు జోగా బుచ్చయ్య, మత్స్యశాఖ మండల ఇంచార్జ్ మిడియం మంగరాజు, సిబ్బంది కోటేశ్వరరావు, భార్గవ్, సూర్య ప్రకాష్, ఎంపిడిఓ, తహాశీల్దార్, మత్స సంఘాల అధ్యక్షులు, సంఘ సభ్యులు పంచాయతీ కార్యదర్శులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల భవిష్యత్తుపై మాదకద్రవ్యాల ప్రభావాన్ని నియంత్రించాలి

## - మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

నస్పూర్ కలెక్టరేట్, అక్టోబర్ 24, తెలంగాణ పత్రిక: పాఠశాలల, కళాశాలల విద్యార్థుల భవిష్యత్తుపై మాదకద్రవ్యాల ప్రభావాన్ని నియంత్రించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో మాదకద్రవ్యాల నియంత్రణ, ప్రజల్లో అవగాహన కార్యక్రమాలపై డి.సి.పి. భాస్కర్, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు హరికృష్ణ, బెల్లంపల్లి, జైపూర్ ఎ.సి.పి.లు రవికుమార్, వెంకటేశ్వర్, జిల్లా ఆబ్కారీ-మద్యనిషేధ శాఖ అధికారి నందగోపాల్ లతో కలిసి జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల ఉత్పత్తి, రవాణా, విక్రయం, వినియోగాలను నిరోధించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఇందులో భాగంగా పాఠశాలల స్థాయిలో ప్రహరీ క్లబ్స్ నిర్వహించడం జరుగుతుందని, ప్రతి 3వ బుధవారం పాఠశాలలు, కళాశాలల్లో ప్రత్యేక ఎగ్జిబిషన్ ఏర్పాటు బేస్ విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. మాదకద్రవ్యాలు, గంజాయి ఇతరత్రా మత్తుపదార్థాలు వినియోగించడం వల్ల కలిగే నష్టాలను అర్థమయ్యేలా ర్యాలీలు, వ్యాసరచన, చిత్రలేఖనం, క్లబ్‌ల ఏర్పాట్లు ఇతర వివిధ రకాల పద్ధతుల ద్వారా అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. పాఠశాలలలో ఒక ఫిర్యాదు బాక్స్ ఏర్పాటు చేయాలని, మానసిక వైద్య నిపుణులచే శిబిరాలు ఏర్పాటు చేసి విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. విద్యాసంస్థలకు 100 మీటర్ల వ్యాసార్థంలో ఎలాంటి పొగాకు ఉత్పత్తులు, మాదకద్రవ్యాల విక్రయాలు జరుగకుండా పర్యవేక్షించాలని, ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించినట్లయితే 77, 78 యాక్టు ప్రకారం క్రిమినల్ చర్యలు తీసుకోవాలని తెలిపారు. మాదకద్రవ్యాలు నియంత్రించడంలో ఉపాధ్యాయులు పాత్ర కీలకమైనదని, విద్యార్థుల అసాధారణ ప్రవర్తనను పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. వైద్య-ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో పునరావాస కేంద్రాల నిర్వహణ, అవగాహన శిబిరాలు, ప్రభుత్వ ఆసుపత్రులలో డ్రగ్స్ రిహాబిటేషన్ కేంద్రాన్ని నిర్వహించాలని తెలిపారు. వైద్యుల సూచన మేరకు మాత్రమే మందులు విక్రయించాలని, మత్తు మందుల విక్రయాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. జాతీయ ఆరోగ్య పథకం క్రింద ప్రత్యేక నంబర్ 14416 ఏర్పాటు చేయడం జరిగిందని, ఆరోగ్య సంబంధిత అంశాలపై సందేహాలు, సేవల కొరకు సంప్రదించవచ్చని, జిల్లాలో డి-అడిక్షన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో గంజాయి సాగు చేయకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని, వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా సంక్షేమశాఖ ఆధ్వర్యంలో పాఠశాలలు, కళాశాలలలో విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేకంగా సిబ్బందిని ఏర్పాటు చేయాలని, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఐ.3.పి. వారు నిర్వహించే సమావేశాలలో పోలీసు శాఖ వారిని భాగస్వామ్యం చేయాలని తెలిపారు. చట్ట విరుద్ధంగా మద్యం, గంజాయి, సిగరెట్లను విక్రయించే లైసెన్స్ లేని దుకాణాలను సీజ్ చేయాలని తెలిపారు. మాదక ద్రవ్యాల నియంత్రణలో అధికార యంత్రాంగం సమిష్టిగా పని చేయాలని తెలిపారు. డి.సి.పి. మాట్లాడుతూ జిల్లాలో నమోదైన మాదకద్రవ్యాల సంబంధిత కేసులలో 18-23 సం?ల వయస్సు గల వారు 344 మంది ఉన్నారని తెలిపారు. ఎక్కడైనా మత్తు పదార్థాల నిల్వ ఉన్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100, హెల్ప్‌లైన్ టోల్‌ఫ్రీ నం. 14446, 8712671111, రాష్ట్ర స్థాయిలో 8712656597 నంబర్లలో సమాచారం అందించి తగ్గుముఖం పట్టేలా సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ప్రధానంగా డడ్రగ్స్ ఉత్పత్తి, రవాణాను అరికట్టడంలో టాస్క్‌ఫోర్స్ బృందాల ద్వారా చెక్‌పోస్టల వద్ద విస్తృత





తనిఖీలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. స్వయం సహాయక సంఘాల సభ్యులను భాగస్వామ్యం చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించడం ద్వారా మాదక ద్రవ్యాల రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని, (డ్రగ్ ఇన్స్‌పెక్టర్ జిల్లాలోని మందుల దుకాణాలను ఆకస్మిక తనిఖీలు నిర్వహించి అనుమతులు లేని దుకాణాలపై చర్యలు తీసుకోవడంతో పాటు వైద్యుల సూచన లేకుండా మందులు విక్రయించకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి ఎస్. యాదయ్య, జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి హరీష్‌రాజ్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కల్పన, డ్రగ్స్ ఇన్స్‌పెక్టర్ చందన సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం సేకరణకు సిద్ధం కావాలి

## -జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి జిల్లా అక్టోబర్ 24. తెలంగాణ పత్రిక** ప్రతినిధిగురువారం రోజున కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో వానా కాలం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం ఏ గ్రేడ్ క్వింటాలుకు రూ. 2,320-00 , సాధారణ రకానికి రూ. 2300-00 , సన్నారకం వడ్లకు అదనంగా రూ.500/- చెల్లిస్తున్నదని తెలిపారు. సన్నరకం ధాన్యం గుర్తించడానికి సన్నరకం ధాన్యం నింపిన బస్తాలకు ఎర్రదారంతో కుట్టి ఎస్ అనే అక్షరం ముద్రించాలనీ ఆదేశించారు. దొడ్డురకం ధాన్యం బస్తాలకు ఆకుపచ్చ దారంతో కుట్టాలని సూచించారు. రెండింటినీ వేరు వేరు లారీల్లో నింపి మిల్లులకు తరలించాలని తెలిపారు. రైతులకు కొనుగోలు కేంద్రాల వద్ద త్రాగునీటి వసతి, ఎండ నుంచి రక్షణ కోసం టెంట్లు ఏర్పాటుచేయాలని తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి రైతులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ రాజేందర్, జిల్లా మార్కెటింగ్ అధికారి రమ్య, జిల్లా సహకార అధికారి రాం మోహన్, డి.పి.ఎం.రమేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రవాస భారతీయుడు బైరి రవికి సన్మానం



**కొడిమ్యాల: అక్టోబరు 24 ( తెలంగాణ పత్రిక )**కొడిమ్యాల పట్టణంలో గురువారం ప్రవాస భారతీయుడు బైరి రవి నీ (సింగాపూర్) వందే మాతరం ఫ్రెండ్ యూత్ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు.అనంతరం యూత్ సభ్యులుదుర్గాదేవి చిత్రపటా అందజేసారు.వందేమాతరం ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలకు దుర్గా దేవి విగ్రహాన్ని కొనివ్వడమే కాకుండా సామాజిక సేవ చేసిన సందర్భముగా సన్మానించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిరెడ్డి, వందే మాతరం ఫ్రెండ్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్, కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణి చేసిన ఎమ్మెల్యే





**పెద్దపల్లి ప్రతినిధి,అక్టోబర్-24 (తెలంగాణ పత్రిక)**:పెద్దపల్లి పట్టణంలోని ఆర్ కే గార్డెన్స్ లో గురువారం పెద్దపల్లి నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలకు చెందిన 301 మంది లబ్ధిదారులకు 80,58,000/- (ఎనబై లక్షల యాభై ఎనమిది వేల) విలువగల సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు.అనంతరం పెద్దపల్లి మండలం,పట్టణానికి చెందిన కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్ 115 మంది లబ్ధిదారులకు 1,15,13,340 /- ( ఒక కోటి పదిహేను లక్షల పదమూడు వేల ముడు వందల నలభై) రూపాయల విలువ గల చెక్కులను స్థానిక నాయకులతో కలిసి పంపిణి చేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ,పెద్దపల్లి నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలకు చెందిన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు, తాను శాసనసభ్యుడిగా గెలిచినప్పటినుండి 1800 పైగా చెక్కులను ఇవ్వడం జరిగిందని అన్నారు. కొత్తగా పెద్దపల్లి మండలం,పట్టణంలో 115 మందికి కల్యాణ లక్ష్మి, షాదిముబారక్ చెక్కులను పంపిణి చేయడం జరిగిందని అన్నారు.దాదాపు ఈ 10 మాసాలలో వివాహం అయిన 500 మంది ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్ చెక్కులను అందించడం జరిగిందని అన్నారు. సిఎం రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేసుకునే వారు పెద్దపల్లిలోని ఎమ్మెల్యే కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చునని అన్నారు.గత ప్రభుత్వంలో సీఎంఆర్ఎఫ్ లో అవినీతి జరిగిందనే ఉద్దేశంతో ఆన్లైన్ సిస్టంలో దరఖాస్తు చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, పెద్దపల్లి మార్కెట్ చైర్మన్, పట్టణ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మరియు వివిధ ప్రాంతాలకు చెందిన లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# బోనాల సమర్పణతో ముగిసిన నల్ల పోచమ్మ విగ్రహ ప్రతిష్ట ఉత్సవాలు





**తొగుట, అక్టోబర్ 24, (తెలంగాణ పత్రిక):**దుబ్బాక నియోజకవర్గం తొగుట మండల పరిధిలోని లింగాపూర్ గ్రామంలో ఈ నెల 21 నుండి ప్రారంభమైన నల్ల పోచమ్మ విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాలు గురువారం బోనాల సమర్పణతో ఘనంగా ముగిశాయి. బుధవారం మాధవానంద సరస్వతీ స్వామి చేతుల మీదుగా వేద పండితులతో కలిసి ఉదయం 7:30 లకు ఆవాహిత దేవత పూజ, గర్త సంస్కారం, 11:37 లకు పునర్వసు నక్షత్రయుక్త సుముహూర్తములో యంత్ర ప్రతిష్టతో పాటు నల్ల పోచమ్మ విగ్రహాన్ని ప్రతిష్టించారు. అనంతరం ప్రాణ ప్రతిష్ట, బలి, పూర్ణాహుతి, కలశోద్వాసన, ఆశీర్వచనం, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలను ఆయన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెదక్ పార్లమెంట్ సభ్యులు మాదవనేని రఘునందన్ రావు ప్రత్యేక పూజలు చేశారు. నాలుగు రోజుల పాటు జరిగిన దేవతా ప్రతిష్ట కార్యక్రమాలతో గ్రామం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఈ కార్య క్రమాలలో గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని విజయవంతం చేయడం పట్ల లింగాపూర్ గ్రామ భక్త బృందం హర్షం ప్రకటించి కృతజ్ఞతలు తెలిపింది.

# డిఎస్ ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సెక్రటరీ ఫోరమ్ అధ్యక్షుడికి సన్మానం

**హుజూర్ నగర్. అక్టోబర్ 24( తెలంగాణ పత్రిక ప్రతినిధి):**తెలంగాణ పంచాయతీ సెక్రటరీ జిల్లా ఫోరం అనుబంధం సూర్యాపేట జిల్లా అధ్యక్షులుగా హుజూర్ నగర్ పట్టణానికి చెందిన పిడమార్తి ఇంద్రబాబు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా హుజూర్ నగర్ టోన్ హాల్ నందు డిఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్మన్ దగ్గుపాటి బాబురావు తన మిత్ర బృందంతో ఇంద్ర బాబు కు శాలువాతో పూల బొకేతో ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా దగ్గుపాటి బాబురావు మాట్లాడుతూ... చిన్ననాటి మిత్రుడు జిల్లా అధ్యక్షులుగా ఎన్నికవ్వడం చాలా సంతోషంగా ఉందని,ఇంద్ర బాబు మంచి మనసు, మృదు స్వబావి, తోటి వారు ఆపదలో ఉంటే ఆదుకునే వ్యక్తి, సేవ గుణం కలవాడు ఇటువంటి మంచి మనసున్న మా ఇంద్ర బాబు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుతున్నట్లు తెలిపారు.ఈ సన్మాన కార్యక్రమంలో



బుల్లెద్దు అరుణ్, పాశం నరసింహారావు, ఇట్టి మల్ల వినోద్, కామల్ల రాజా,నూక తొట్టి ప్రమోద్, తాళ్ల ప్రసాద్ ,లచ్చి మల్ల హరీష్, ఉ ఒడేటి కిషోర్, కోల్లపూడి ఇస్సాక్ , చుట్ట గొల్ల నాగేందర్,శ్రీధర్, శ్రీనివాస్,విజయ్ సారధి , తదితరులు పాల్గొనడం జరిగింది.

# రక్తదానం ప్రాణదానంతో సమానం





**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 24 (తెలంగాణ పత్రిక):-** రక్తదానం చెయ్యడమంటే ప్రాణదానం చేయ్యాడంతో సమానమని జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు తెలిపారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా గురువారం జిల్లాలోని చెన్నూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చెన్నూరు సర్కిల్ పరిధిలోని చెన్నూరు, కోటపల్లి, వేమనపల్లి మండలాల పోలీసుల ఆధ్వర్యంలో, అదేవిధంగా జైపూర్ ఎస్టిపిపి లో శ్రీరాంపూర్ సర్కిల్ పరిధిలోని శ్రీరాంపూర్, జైపూర్, భీమారం పోలీసులు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు నిర్వహించగా, ఈ కార్యక్రమాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై, రక్తదాన శిబిరాలను ప్రారంభించి, అనంతరం రక్తదాతలకు ప్రశంస పత్రాలు అందించి, అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రక్తదానం మహాదానమని, రక్త దానంతో ఒక వ్యక్తి ప్రాణాలు నిలబెట్టగలమని తెలిపారు. ఆరోగ్యవంతుడైన వ్యక్తి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేస్తే అతని ఆరోగ్యానికి సైతం ఎంతో శ్రేయస్కరమని తెలిపారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాల సందర్భంగా భారీ సంఖ్యలో రక్తదానం చేసిన వారికి ఆయన అభినందనలు తెలిపారు. రక్తదానమే కాకుండా అవయవ దానం వలన సైతం చాలామంది ప్రాణాలను కాపాడే అవకాశ ఉంటుందని, తప్పనిసరిగా అవయవదాయాన్ని సైతం మనం ఆదరించాలని కోరారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరాలలో పాల్గొని, రక్తదానం చేసిన రక్త దాతలను, పాల్గొన్న పోలీస్ సిబ్బందిని సిపి ఎం శ్రీనివాస్ ఐపిఎస్ ఐజి అభినందించారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు సిఐ రవీందర్, శ్రీరాంపూర్ సిఐ వేణు గోపాల్, జైపూర్ ఎస్ఐ శ్రీధర్, చెన్నూరు, కోటపల్లి, వేమనపల్లి, శ్రీరాంపూర్, భీమారం, జైపూర్ మండలాల ఎస్ఐ లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# హకీమ్ కు ఘనంగా సన్మానించిన ఎమ్మార్పీఎస్ నాయకులు

**తెలంగాణ పత్రిక కోటగిరి అక్టోబర్ 24.** పోతంగల్ మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయ ఆవరణలో సామాజిక సేవ కార్యకర్త హకీమ్ కోటగిరి పోతంగల్ మండలాలతోపాటు బాన్సువాడ నియోజకవర్గంలోని పలు మండలాలలో ఎన్నో సామాజిక సేవలు చేసిన ఘనత హకీమ్ కే దక్కిందని కొనియాడారు. పేద కుటుంబాలకు, ఆర్థిక సాయం అందజేసి కుటుంబాలను ఆదుకున్నారని అన్నారు .గ్రామాలలోని కాలనీలోని బోర్లు వేసి మోటర్లు అందజేశారని అన్నారు. ఆయన సేవలకు ఆకర్షితుడై బాన్సువాడ నియోజకవర్గం ఎంఆర్పిఎస్ నాయకుడు పోచిరాం పోతంగల్ మండల ఎమ్మార్పీఎస్ నూతన కార్యవర్గ సభ్యులందరూ సామాజిక సేవ కార్యకర్త కు ఎంఏ. హకీమ్ కు ఘనంగా సన్మానించినారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు షేరు సజ్జాద్, మండల ఎంఆర్పిఎస్ అధ్యక్షులు వీరయ్య, ఉప అధ్యక్షులు



ఎర్రెల గణేష్, సుంకిని లాలు, ఎర్రోళ్ల యాదవ్, ఎంఆర్పిఎస్ ప్రధాన కార్యదర్శి మేత్రి సంగయ్య మండల ప్రధాన కోశాధికారి జెండా గంగారం ఎంఎస్ఎఫ్ మండల అధ్యక్షులు హరిదాస్ వివిధ గ్రామాలైన ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా సమావేశంలో పాల్గొన్న కోఆర్డినేటర్లు

**చిగురుమామిడి,అక్టోబర్24(తెలంగాణ పత్రిక):**హైదరాబాద్ లోని గాంధీభవన్ లో గురువారం జరిగిన సోషల్ మీడియా సమావేశంలో హుస్నాబాద్ నియోజకవర్గంలోని 7మండలాల సోషల్ మీడియా కో-ఆర్డినేటర్స్ హాజరైనట్టు బోయిని వేణుగోపాల్ చెప్పారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను గడపగడపకు తీసుకెళ్లడంలో సోషల్ మీడియా కన్వీనర్లు సైనికుల్లా పనిచేయాలని తెలిపినట్లు చెప్పారు.కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు చేస్తున్న కుట్రలను సోషల్ మీడియా కన్వీనర్లు తిప్పి కొట్టాలని,కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని ఏమోషన్లు వారు తెలిపినట్లు పేర్కొన్నారు.హైదరాబాద్ కు వెళ్లే దారిలో శ్రీకొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవస్థానానికి వెళ్లి దర్శనం చేసుకుని రవాణా శాఖ,బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ పైన హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలపైన కొమురవెల్లి మల్లన్న స్వామి ఆశీర్వాదాలు ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు బోయిని వేణుగోపాల్ తెలిపారు.ఈ కార్యక్రమంలో చిగురుమామిడి మండలం సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ బోయిని వేణుగోపాల్,అక్కన్నపేట సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ పంగ రాకేష్, సైదాపూర్




మండలం సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ అజయ్ కుమార్ గౌడ్ తాళ్లపల్లి, భీమదేవరపల్లి మండల సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ కన్నబోయిన రమేష్, అనుముల నాగరాజ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన సీడ్స్ అందుబాటులో ఉంచాలి..

## ఏడిఏ శ్రీనివాసరావు.

## చిన్ననాగారంలో క్షేత్రస్థాయిలో పంటల పరిశీలన



(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి అక్టోబర్ 24: రబీ సాగు కోసం కర్షకులకు నాణ్యమైన విత్తనాలను అందుబాటులో ఉంచాలని మానుకోట డివిజన్ వ్యవసాయ



సంచాలకులు అజ్మీర శ్రీనివాసరావు ఫర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ డీలర్లకు షాపులకు సూచించారు. మండల కేంద్రం ఇనుగుర్తి లోని షాపులను గురువారం ఆయన విజిట్ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూరికార్డులు సరిగా నిర్వహించాలని, రైతులు ఖరీదు చేసిన ప్రతి ప్రోడక్ట్ కు బిల్లు ఇవ్వాలన్నారు. అంతకుముందు చిన్ననాగారంలో పత్తి,వరి,మిర్చి, పసుపు పంటల నమోదు వెరిఫికేషన్ సందర్శించారు. క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించి రైతులకు పలు సలహాలు సూచనలు చేశారు.కార్యక్రమంలో ఎంఎఒ భూక్య మహేందర్,ఎఇఒ వి.భాస్కర్ ,రైతులు పాల్గొన్నారు.

# త్వరలో రాష్ట్రంలో నూతనంగా ఐదు క్యాన్సర్ కేంద్రాల ఏర్పాటు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

**డయాబెటిస్ ,క్యాన్సర్ ,బిపి గుండె సంబంధిత వ్యాధులపై గ్రామీణ ప్రాంత ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలిహైవే ప్రమాదాల తక్షణ వైద్య సేవల కోసం 74 ట్రామా కేర్ సెంటర్ల ఏర్పాటు త్వరలో మొబైల్ స్క్రీనింగ్ యూనిట్ల ఏర్పాటుతెలంగాణ లో ఉన్న ప్రతి పౌరునికి ఉచిత నాణ్యమైన వైద్యమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యంసమాజం లోని పౌరుల భవిష్యత్తు వైద్య విద్యార్థుల చేతుల్లో ఉంది వైద్య వృత్తి , సేవలో తృప్తి ఉంటుంది90 శాతం వైద్యం స్థానిక ప్రాంతంలోనే జరగాలి, నగరాలకు వైద్యం కోసం వెళ్లకూడదు220 పడకల ఆసుపత్రి భవన నిర్మాణం, నర్సింగ్ కళాశాల, పారామెడికల్ కళాశాలను వచ్చే విద్యా సంవత్సరం నుంచి మొదలుపెడదాం-వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ**

**వైద్య వృత్తి కి న్యాయం చేయాలినిరంతరం విద్యా కొనసాగుతూ... టెక్నాలజీతో పోటీపడాలి వైద్య సేవలో ఏలాంటి లోటుపాట్లు జరగనివ్వద్దుఫ్రెండ్లీ డాక్టర్ గా ఉంటూ.. రోగులకు సేవలు అందించాలి ఆత్మస్థైర్యం తో ముందుకెళ్లి తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలి ఝ-దేవాదాయ ధర్మాదాయ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ**



**మెదక్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 24: తెలంగాణ పత్రిక** మెదక్ పట్టణంలోని పిల్లి కొట్యాల్ లో ఉన్న ప్రభుత్వ వైద్య కళాశాల లోని ఎంబీబీఎస్ మొదటి సంవత్సరం తరగతుల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రులు దామోదర్ రాజనర్సింహ, దేవాదాయ ,ధర్మాదాయ పర్యాటక శాఖ మంత్రి కొండ సురేఖ ఎంపీ రఘునందన్ రావు, మెదక్ ఎమ్మెల్యే మదనపల్లి రోహిత్ రావ్, ఎమ్మెల్సీ షేరి సుభాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు వైద్య కళాశాల ప్రిన్సిపల్ రవీందర్ లు ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ తెలంగాణలో ఉన్న ప్రతి ఒక్క పౌరునికి ఉచిత నాణ్యమైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, త్వరలో రాష్ట్రంలో నూతనంగా 5 క్యాన్సర్ కేంద్రాల ఏర్పాటు చేయాలనేది ప్రభుత్వ లక్ష్యమన్నారు. డయాబెటిస్ క్యాన్సర్ బిపి గుండె సంబంధిత వ్యాధుల సమస్యలపై గ్రామీణ ప్రాంతంలో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. త్వరలో మొబైల్ స్క్రీనింగ్ సెంటర్ల యూనిట్ను ఏర్పాటు చేయాలన్నారు. హైవే ప్రమాదాల తక్షణ వైద్య సేవల కోసం 74 ట్రామా కేర్ సెంటర్ల ఏర్పాటు చేయాలన్నారు. సమాజంలోని పౌరుల భవిష్యత్తు వైద్య విద్యార్థుల చేతుల్లో ఉందని, వైద్య వృత్తి లో రోగులకు సేవలు అందించడం తృప్తి గా ఉంటుందన్నారు. 90 శాతం వైద్యం స్థానిక ప్రాంతాల్లో జరగాలని, నగరాలకు వైద్యం కోసం రోగులు వెళ్లకుండా శ్రద్ధ వహించాలన్నారు. 220 పడకల ఆసుపత్రి భవన నిర్మాణం, నర్సింగ్ కళాశాల, పారామెడికల్ కళాశాల, అన్ని రకాల మౌలిక వసతులను వచ్చే విద్యా సంవత్సరం వరకు ప్రారంభించుకోవాలన్నారు. ధర్మాదాయ దేవాదాయ పర్యావరణ శాఖామంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ విద్యార్థులు వైద్య వృత్తికి న్యాయం చేయాలని, వైద్యవృత్తి చదువుతూనే టెక్నాలజీతో పోటీపడాలన్నారు. వైద్య సేవలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా సేవ చేయాలని యువ డాక్టర్లకు పిలుపునిచ్చారు. ఫ్రెండ్లీ డాక్టర్ గా ఉ ంటూ రోగులకు ఉత్తమ సేవలు అందించినప్పుడే వృత్తికి న్యాయం చేసిన వారు అవుతరాన్నారు. ఆత్మస్థైర్యంతో ముందుకెళ్లి తల్లిదండ్రులకు గురువులకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని విద్యార్థుల సూచించారు. ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనేక మెడికల్ కళాశాలలను మంజూరు చేసిందని, పేద ప్రజలకు న్యాయం చేసి మంచి వైద్యం అందించాలన్నారు. దేశవ్యాప్తంగా ఒక లక్ష ఏడు వేల ఎంబిబిఎస్ సీట్లు అందుబాటులో ఉన్నయాన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో మెదక్ ప్రభుత్వ వైద్య కళాశాలకు అన్ని రకాల మౌలిక వసతులు కల్పించాలని ,ఇరవై ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించాలని, సభాముఖంగా మంత్రివర్యులకు వివరించారు. ఎమ్మెల్యే వైనంపల్లి రోహిత్ రావ్ మాట్లాడుతూ మెదక్ ప్రజల చిరకాల కోరిక ప్రభుత్వ వైద్య కళాశాల ఏర్పాటు చేయడం తనకు ఎంతో సంతోషాన్ని కలిగించిందని, స్వతహాగా నేను వైద్యుడిని అని, మెదక్ జిల్లా ప్రజల కష్టనష్టాలు తెలిసిన వాడిగా మీ కష్టాల్లో పాలుపంచుకుంటానని, ప్రజల కష్టాలు తీరుస్తానని, నేను మాటల్లో కాదు చేతల్లో పనిచేస్తూ ప్రజల బాగోగుల కోసం పని చేస్తానని తెలియజేశారు. ఎమ్మెల్సీ సుభాష్ రెడ్డి మాట్లాడుతూ మెదక్ వెనకబడిన ప్రాంతానికి మెడికల్ కాలేజీ రావడం జిల్లా ప్రజల అదృష్టంగా భావిస్తున్నామన్నారు. వైద్య కళాశాల వల్ల హైదరాబాద్ లాంటి నగరాలకు వైద్యం కోసం వెళ్లకుండా వైద్యం అందుబాటులో రావడం గొప్ప విషయం అన్నారు. ఎంబిబిఎస్ తరగతుల లో పూర్తిస్థాయిలో విద్యార్థులకు సీట్లు దక్కడం అందులో విద్యార్థినిలు ఎక్కువ సంఖ్యలో ఉండడం వల్ల ఈ ప్రాంత ప్రజలకు ఓపికతో సేవ చేసే విద్యార్థులు దొరికారన్నారు. రాజకీయాలు అతీతంగా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవాలని, నర్సింగ్ కళాశాల మంజూరు చేయాలని ,పూర్తిస్థాయి భవన నిర్మాణం ఏర్పాటు చేయాలని కోరారు .జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ తరగతుల ప్రారంభోత్సవం చేయడం సంతోషకరమని ఈ ప్రాంత ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలని, విద్యార్థులు ఉన్నతమైన శిఖరాలను అధిరోహించలని, మెడికల్ కళాశాల కోసం చాలామంది కష్టపడ్డారని వారి కష్టానికి ఫలితం దక్కిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ప్రజా ప్రతినిధులు అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకి విగ్రహ ప్రతిష్ట కోసం భూమి పూజా చేసిన ముదిరాజ్ సంఘం నాయకులు




**మెదక్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 24: తెలంగాణ పత్రిక** మండల కేంద్రమైన అల్లాదుర్గం లోని ఐబి చౌరస్తా చామన్ వద్ద వాల్మీకి విగ్రహ ప్రతిష్ట కోసం గురువారం భూమి పూజ చేసిన ముదిరాజ్ జెండాను ఎగురవేసిన ముదిరాజ్ సంఘం నాయకులు మండలంలోని అన్ని గ్రామాల ముదిరాజ్ సంఘం నాయకులు అల్లాదుర్గం ఐబి చౌరస్తా చమాన్ వద్దకు చేరుకొని ముదిరాజులందరూ ముదిరాజ్ జెండాను ఎగురవేసి అక్కడ భూమి పూజ చేశారు. ఈసందర్భంగా మాజీ సర్పంచ్ ఎం బేతయ్య, మాజీ ఎంపీటీసీ కే దశరథులు మాట్లాడుతూ ముదిరాజులు ప్రతి గ్రామంలో ఐక్యతతో ఉన్నప్పుడే తమ హక్కులను సాధించుకుంటామని వారు అన్నారు. ముదిరాజులు ఆర్థికంగా అన్ని రంగాలలో వెనుకబడి ఉన్నారని అందరూ కలిసికట్టుగా ఉన్నప్పుడే ఏదైనా సాధించుకోవచ్చునని పేర్కొన్నారు. ముదిరాజులు డి గ్రూపులో ఉన్నందున ప్రభుత్వ పరంగా సరిగా అభివృద్ధి చెందలేకపోతున్నామని విచారం వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు ముదిరాజులను రాజకీయంగా వాడుకుంటున్నారే తప్ప ముదిరాజుల ఆర్థిక స్థితిగతులను తెలుసుకొని ముదిరాజులను డి గ్రూప్ నుండి ఏ గ్రూపులోకి మార్చాలని వారు ప్రభుత్వానికి కోరారు. ముదిరాజులు పోరాటాలు చేస్తున్నప్పటికీని ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. అందువల్ల ముదిరాజులు రాజకీయంగా చైతన్య వంతులై పోరాటాలు సాగిస్తే తప్ప తమ హక్కును సాధించుకోలేమన్నారు. ముదిరాజులు అక్షరాస్యతలో వెనుకంజలో ఉన్నారని అందువల్ల ప్రతి ఒక్కరు చదువుకోవాలని అలాంటప్పుడే ముదిరాజులు చైతన్యవంతులై తమ పోరాటాలకు ముందుంటారని ఆశాభవం వ్యక్తం చేశారు. అన్ని కుల సంఘాలకు న్యాయం జరుగుతుంటే ముదిరాజ్ కుల సంఘాలకు రిజర్వేషన్లు కానీ రాజకీయంగా కానీ సరిగా పట్టించుకోవడంలేదని వారు ఆరోపించారు ఇప్పటికైనా ప్రభుత్వం ముదిరాజుల సమస్యలను గుర్తించి ముదిరాజులను డీ గ్రూప్ నుండి ఏ గ్రూపులోకి మార్చేలా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అల్లాదుర్గం ఐబి చౌరస్తా వద్ద త్వరలోనే ముదిరాజు సంఘాల నాయకత్వంలో వాల్మీకి విగ్రహం ఏర్పాటు చేయనున్నట్లు వారు తెలిపారు . ఈ కార్యక్రమంలో అల్లాదుర్గం ముదిరాజులతోపాటు మండలంలోని అన్ని గ్రామాల ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## మైనర్ బాలిక చికిత్స పొందుతు మృతి
# ఆత్మహత్యకు దొంగతనమా మరి ఏదైనా కారణమా





**తెలంగాణ పత్రిక అక్టోబర్ 24** గద్వాల టౌన్ దొంగతనం మోపడంతో అవమాన భారంగా భావించి ఆత్మహత్య చేసుకున్న మైనర్ బాలిక రాజేశ్వరి గురువారం చికిత్స పొందుతూ మృతి చెందింది మృతికి కారణమైన యజమాని బండ్ల రాజశేఖర్ రెడ్డిని వెంటనే అరెస్టు చేయాలని బిజెపి పార్టీ డిమాండ్ చేస్తున్నది. గద్వాల పట్టణంలోని డికె. బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా మహిళ మోర్చా అధ్యక్షురాలు టి.క్రిష్ణ వేణి మాట్లాడుతూ రెండు నెలల క్రితం ఇంట్లో దొంగతనం జరిగితే 11వ తేదీన ఫిర్యాదు చేయడంపై అనుమానాలు ఉన్నాయి పోలీస్ స్టేషన్'కు మైనర్ బాలికను పిలిపించే విచారణ చేయడంతో అవమానంగా భావించి మైనర్ బాలిక పురుగుల మందు సేవించింది. ఆత్మ హత్య ప్రేరణకు కారణమైన బండ్ల రాజశేఖర్ రెడ్డి పై హత్యా నేరం సెక్షన్ ను వెంటనే అమలు చేయాలని పద్మావతి డిమాండ్ చేశారు, ఇంట్లో బంగారం దొంగతనం జరిగితే గద్వాల పోలీసులకు ఫిర్యాదు చేయాల్సిన బండ్ల రాజశేఖర్ రెడ్డి మల్దకల్ పోలీసులకు ఎలా ఫిర్యాదు చేస్తాడని బిజెపి పార్టీ ప్రశ్నిస్తుంది, దొంగతనం ఒకచోట జరిగితే మరోచోట ఫిర్యాదును ఎలా స్వీకరిస్తారని పోలీసులను కృష్ణవేణి ప్రశ్నిస్తుంది, ఇంతకు దొంగతనం జరిగిందా మరేదైనా కారణం ఉండొచ్చా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. చికిత్స అందించే క్రమంలో అమ్మాయి విషయంలో అనేక విషయాలు బయటకు వస్తున్నట్లు తెలుస్తోంది. వీటిని తప్పించుకునే క్రమంలో బాధిత కుటుంబాన్ని పరిహారం పేరుతో మచ్చిక చేసే ప్రయత్నాలు చేసినట్టు తెలుస్తుంది. చేసిన నేరం చాలా పెద్దది దీనిని పరిహారంతో అడ్డుకోలేరని నిందితులకు సరైన శిక్ష విధించాలని, తప్పించుకు పారిపోయిన సీడ్ ఆర్గనైజర్ యజమాని అయిన బండ్ల రాజశేఖర్ రెడ్డిని పోలీసులు వెంటనే అరెస్టు చేయాలి అన్ని రజక జయశ్రీ, డిమాండ్ చేశారు. పోలీసులు బాధిత కుటుంబానికి అండగా నిలిచి న్యాయం చేయాలని బిజెపి పార్టీ కోరుతుంది ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు పద్మావతి కౌన్సిలర్ రజక జయశ్రీ, మహిళా మోర్చా నాయకురాలు భారతి,వెంకటమ్మ,చంద్ర కళ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు అమరవీరుల వారోత్సవాల సందర్భంగా రక్తదానం

**- పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివి...**
**- పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం...**
**- పట్టణ సీఐ వరగంటి రవి..**





**హుజురాబాద్ అక్టోబర్ 24 (తెలంగాణ పత్రిక)**కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా పట్టణ సీఐ వరగంటి రవి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్త దాన శిబిరానికి పోలీస్ శాఖ, జర్నలిస్టులు, స్థానిక ప్రజల నుండి విశేష స్పందన లభించింది. పట్టణ పోలీస్ స్టేషన్లో ఉదయం ఏర్పాటు చేసిన ఈ రక్తదాన శిబిరాన్ని పట్టణ సీఐ వరగంటి రవి ప్రారంభించారు. అనంతరం వారు వారి పోలీస్ సిబ్బందితో కలిసి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారం కోసం, శాంతి పరిరక్షణలో భాగంగా నిరంతరం పోలీసులు ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధి నిర్వహణ చేస్తుంటారని అన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసులు ఎంతోమంది ఉన్నారని గుర్తు చేశారు. వారి సేవలను పోలీసుశాఖ , ప్రజలు ఎన్నటికీ మర్చిపోరని అన్నారు. ఈ రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, జర్నలిస్టులు, నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి శుక్రవారం
# రోటరీ 3150 గవర్నర్ రో.శరత్ చౌదరి పర్యటన



**నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక )** అక్టోబర్ 24రోటరీ జిల్లా 3150 (తెలంగాణ ఆంధ్ర రీజియన్ ప్రాంతాల 100 క్లబ్బులన కు సంబంధించిన) గవర్నర్ రో.శరత్ చౌదరి తన అధికారిక ప్రభుత్వ ఆసుపత్రి పర్యటన శుక్రవారం భాగంగా రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ నకు విచ్చేసి ఉదయం 12 గంటల ప్రాంతంలో స్థానిక జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రోటరీ గ్లోబల్ గ్రాంట్ సహకారంతో ఏర్పాటుచేసిన 28.30 లక్షల వెల గల నూతన డిజిటల్ రేడియోగ్రఫీ వ్యవస్థ ప్రారంభిస్తారు. అనంతరం పత్రిక పాత్రికేయులతో చర్చ గోష్టి ఏర్పాటు చేసినట్లు రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ అధ్యక్షులు బిరెల్లి.విజయరావ్ ఒక ప్రకటన ద్వారా తెలిపారు. నాలుగు గంటల 30 నిమిషాలకు స్థానిక జీజీ కాలశాల వద్ద నూతనంగా రోటరీ స్కిల్ సెంటర్ ఏర్పాటు చేసి మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తారని, సాయంత్రం ఏడు గంటల 30 నిమిషాలకు నాల్కల్ రోడ్డు నందుగల రోటరీ సర్వీస్ ట్రస్టులో పబ్లిక్ మీటింగ్ కార్యక్రమం ఏర్పాటు చేశారని పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ముఖ్య అతిథులుగా మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్,డిఎంహెచ్వో , ఆస్పత్రి ఏడి, హెచ్ఓడీలు,తదితర అధికారులు పాల్గొంటారని తెలపారు.

## తెలంగాణ యూనివర్సిటీ మెయిన్ క్యాంపస్ ను ఆకస్మీకంగా తనిఖీ చేసిన వైసీ ఛాన్స్ లర్



**నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) అక్టోబర్ 24** తెలంగాణ విశ్వవిద్యాలయం మెయిన్ క్యాంపస్ ను నూతనంగా ఇటివల బాధ్యతలు స్వీకరించిన వైస్ ఛాన్సర్ ఆచార్య. టి. యాదగిరిరావు సందర్శించినారు. తెయు రిజిస్ట్రార్ యాదిగిరితో కలిసి విసీ గురువారం మధ్యహ్నం అన్ని విభాగాలలో తరగతి గదులలో బోధనా జరుగుచున్న తీరును పర్యవేక్షించినారు. విద్యార్థుల హాజరు శాతం మెరుగుపరుచుకోవాలని విభాగాధిపతులకు సూచించారు. అధ్యాపకులందరూ సమయపాలన పాటించాలని అనుమతితో మాత్రమే సెలవులను వాడుకోవాలని తెలిపారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని వైస్ -ఛాన్సర్ టి. యాదగిరిరావు పేర్కొన్నారు. ఈ తనిఖీలో వైస్ -ఛాన్సర్ వెంట కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సిహెచ్ ఆరతి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ మావురపు సత్యనారాయణ రెడ్డి వివిధ విభాగాధిపతులు ఉన్నారు.

## తెలంగాణా గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ కు ఘన
# స్వాగతం పలికిన కలెక్టర్ జితేష్ పటేల్

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి అక్టోబర్ 24 (తెలంగాణ పత్రిక)**భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని బూర్గంపాడు మండలం సారపాక ఐటీసీ గెస్ట్ హౌస్ లో గవర్నర్ కు స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఐటీడీఏ పీవో బి రాహుల్ ఎస్పీ రోహిత్ రాజ్ పినపాక శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లు. అనంతరం గవర్నర్ కు గౌరవ వందనం సమర్పించిన పోలీసుఅధికారులు. శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానం ఈవో రమాదేవి మరియు అర్చక స్వాములు భద్రాచలం పర్యటనకు వచ్చిన గవర్నర్కు సాంప్రదాయపరంగా పూజలు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వచనాలు అందించారు .అనంతరం జిల్లా కలెక్టర్ ఎస్పీ ఐటీడీఏ పీవో పినపాక శాసనసభ్యులు మరియు దేవస్థానం ఈవో ఇతర అధికారులు స్వచ్ఛంద సంస్థ సభ్యులు గవర్నర్కు సన్మానించారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం అదనపు కలెక్టర్ వేణుగోపాల్ భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు మరియు ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల
# శ్రీనివాస్ ను సన్మానించిన అక్కి శ్రీనివాస్ గౌడ్



**తెలంగాణ పత్రిక అక్టోబర్ 24** పెబ్బేరు టౌన్ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ద్వారా బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి, వనపర్తి ఇన్చార్జిగా నియమించిన ఎస్. రామన్ గౌడు గురువారం హైదరాబాదులోని రవీంద్రభారతిలో వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ శుభాకాంక్షలు తెలుపుతూ సన్మానించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులు బస్వరాజ్ గౌడ్, వెంకటయ్య గౌడ్, విష్ణు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించాలి

**- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**నస్పూర్ కలెక్టరేట్, అక్టోబర్ 24, తెలంగాణ పత్రిక:** జిల్లాలో ప్రత్యామ్నాయ, వాణిజ్య పంటల సాగు దిశగా రైతులను ప్రోత్సహించి ఆర్థికంగా అభివృద్ధి చెందేలా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా వ్యవసాయ అధికారి కల్పన, జిల్లా ఉద్యానవన -పట్టుపరిశ్రమ శాఖ అధికారి అనిత, మ్యాట్రిక్స్ ఆయిల్‌పామ్ పరిశ్రమ ముఖ్య కార్యనిర్వహణ అధికారి ఉదయ్‌కుమార్‌లతో కలిసి మండల వ్యవసాయ అధికారులు, విస్తరణాధికారులు, ఉద్యానవన అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ప్రతి సారి సాగు చేసే వరిధాన్యం, పత్తి సాగుతో పాటు ప్రత్యామ్నాయ, వాణిజ్య, ఉద్యానవన, కూరగాయల పంటలు సాగు చేసి అధిక దిగుబడి పొంది ఆర్థికంగా అభివృద్ధి చెందేలా అవగాహన కల్పించాలని తెలిపారు. ఫార్మ్ ప్రొడ్యూస్ ఆర్గనైజేషన్‌లు ఏర్పాటు చేసే విధంగా మండల వ్యవసాయ అధికారులు చర్యలు తీసుకోవాలని, జిల్లాలోని ఆయా ప్రాంతాలలో అధిక దిగుబడి వచ్చే పంటలు సాగు చేసి వచ్చిన పంటను ఈ ఆర్గనైజేషన్ల ద్వారా ప్రాసెస్ చేసి రైతులు లబ్ది పొందేలా చూడాలని తెలిపారు. ప్రభుత్వం సన్నరకం వడ్లకు 500 రూపాయల బోనస్ ఇస్తున్నందున అధిక విస్తీర్ణంలో సాగు చేసేలా రైతులను ప్రోత్సహించాలని తెలిపారు. క్లస్టర్ల వారిగా వ్యవసాయ సాగు విస్తీర్ణం, పంట రకాల వివరాలతో నివేదిక అందించాలని, ఆయా ప్రాంతాలలో రైతులకు ఉపయోగపడేలా సాగు జరిగే ప్రత్యామ్నాయ పంటల వివరాలు అందించాలని, నివేదిక ఆధారంగా లక్ష్యాలు నిర్ధేశించడం జరుగుతుందని తెలిపారు. వరిధాన్యం పంట కోత సమయంలో పాటించవలసిన నిబంధనలను రైతులకు తెలియజేయాలని, జిల్లాలో కొనసాగుతున్న డిజిటల్ సర్వే సమయంలో రైతులకు పంట సాగు, పంట మార్పిడిపై అవగాహన కల్పించాలని తెలిపారు. పామాయిల్ పంట సాగుకు 1 వేయి 800 ఎకరాల సాగు విస్తీర్ణాన్ని లక్ష్యంగా నిర్ధేశించగా ఇప్పటి వరకు 289 ఎకరాలు పూర్తి అయిందని, 100 శాతం జరిగేలా చర్యలు తీసుకోవాలని, ఎకరానికి 57 మొక్కల చొప్పున 1 లక్ష పామాయిల్ మొక్కల లక్ష్యం సాధించేలా చర్యలు తీసుకోవాలని, పామాయిల్ పంట సాగుపై రైతులకు అపోహలు, అనుమానాలు ఉన్నట్లయితే చెన్నూర్‌లోని పైలట్ ప్రాజెక్టు ద్వారా నివృత్తి చేయాలని తెలిపారు. జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం క్రింద ఉద్యానవన





పంటలకు గుంతలు, మొక్కలు నాటడం మొదలగు పనులకు నిధులు మంజూరు అవుతున్నందున రైతులు సద్వినియోగం చేసుకునేలా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి పైప్ లైన్ పనులు ప్రారంభించిన ప్రత్యేక అధికారి

**- ఎండి నిజాముద్దీన్**



హుజురాబాద్ అక్టోబర్ 24 (తెలంగాణ పత్రిక)వీణవంక మండలంలోని బొంతుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని పల్లెమీద పైప్ లైన్ పనికి జడ్పీ నిధులు మూడు లక్షలు మంజూరు అవగా, బొంతుపల్లి ఎం పి టీ సి చదువు స్వరూప -నర్సింహా రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ ప్రత్యేక అధికారి ఎం డి నిజముద్దీన్ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఉప సర్పంచ్ చదువు జితేందర్ రెడ్డి మాట్లడుతూ,జడ్ పి నుండి నిధులు మంజూరు చేంచి నందుకు ప్రస్తుత శాసనసభ్యులు, అప్పటి ప్రభుత్వవిప్ అయిన పాడి కౌశిక్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో కార్యదర్శి కె.రజిత,తాజా మాజీ ఉప సర్పంచ్ బావు సంపత్,మాజీ సర్పంచ్ రాజ్ కుమార్ పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

**ధాన్యం కొనుగోలు ప్రక్రియ సమర్థవంతంగా అధికారులు నిర్వహించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మాత్యులు దామోదర్ రాజనర్సింహ**

**మెదక్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 24: తెలంగాణ పత్రిక** గురువారం మెదక్ జిల్లా పిల్లి కొట్యల్ లో వైద్య కళాశాల ఎంబీబీఎస్ ప్రారంభోత్సవం అనంతరం వైద్యం వ్యవసాయం, జిల్లా గ్రామీణ అభివృద్ధి, మార్కెటింగ్ సంబంధిత అధికారులతో మంత్రివర్యులు సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ జిల్లా సమర్థవంతమైన పాలన లక్ష్యంగా ప్రజలకు అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందాలని వ్యవసాయపరంగా రైతు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని ధాన్యం కొనుగోలు కేంద్రాలు సమర్థవంతంగా నిర్వహించి రైతులకు సకాలంలో డబ్బులు జమ చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఎన్ని నిర్వహిస్తున్నారు కొనుగోలు సక్రమంగా నడుస్తుందా రవాణా విషయంలో తీసుకుంటున్న చర్యలు క్షేత్రస్థాయిలో ఏమైనా ఇబ్బందులు వస్తున్నాయా అనే విషయాలను జిల్లా పౌరసరఫరాల శాఖ ద్వారా సమగ్ర నివేదికలు అడిగి తెలుసుకుని క్షేత్రస్థాయిలో లోటుపాట్లను సరిదిద్దుకొని పని చేయాలన్నారు. రుణమాఫీ కి



సంబంధించి ఎంతమంది రైతులు లబ్ధి పొందారు, ఇంకా ఎవరెవరికి రుణమాఫీ చేయాల్సి ఉంది, బ్యాంకులతో ఏమైనా సమస్య ఉన్నదా , అనే విషయాలపై సమగ్ర నివేదిక తయారు చేయాలని, జిల్లా వ్యవసాయ అధికారి గోవిందుని ఆదేశించారు, మార్కెటింగ్ శాఖ ద్వారా పత్తి కొనుగోలు సక్రమంగా నడుస్తుందా అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. వైద్య ఆరోగ్య శాఖ ద్వారాజిల్లా జనసాంద్రత ఆధారంగా కొత్త ఆరోగ్య ఉప కేంద్రాలు ప్రతిపాదనలు పెట్టాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఆదేశించారు. ఈ సమీక్షలో జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు కొండా సురేఖ, స్థానిక శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు, ఎమ్మెల్సీ షేరి సుభాష్ రెడ్డి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ,అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెబ్బేరు ఎస్సీ కాలనిలో బస్సు స్టాప్ దగ్గర బస్సు ఆపడం లేదు

**తెలంగాణ పత్రిక అక్టోబర్ 24**పెబ్బేరు టౌన్ అంబేద్కర్ నగర్ కాలానికి చెందిన ఒక మహిళ (బాలింత) అనారోగ్య కారణంతో వనపర్తి హాస్పిటల్‌కు వెళ్ళవలసి ఉంది. ఆ కాలనీ దగ్గరే బస్ స్టాప్ ఉన్నందు వలన దాదాపు ఆ మహిళ బస్ కోసం గంటసేపు వేచి ఉన్నా కూడా వచ్చిన ఏ బస్సు అక్కడ ఆపడం లేదు. అసహనానికి గురి ఐనా ఆ మహిళ యొక్క కుటుంబ సభ్యులు తర్వాత వచ్చిన బస్సు డ్రైవర్లతో వాదనకు దిగారు. దనంతరం కాలనీ వాసులందరూ వనపర్తి బస్ డిపో దగ్గరికి వెళ్లి డిపో ఇంచార్జ్ గారికి కాంప్లేట్ ఇవ్వడం జరిగింది. మరియు ఇలాంటి సమస్యలు మరలా ఎవరికి పునరావృతం కాకుండా పెబ్బేరు నుంచి వనపర్తి వెళ్లే ప్రతి ఒక్క బస్సు అంబేద్కర్ నగర్ బస్టాప్ దగ్గర ఆగే విధంగా చర్యలు తీసుకోవాలని డిపో ఇన్చార్జి వారిని కోరడమైనది.



# రాష్ట్ర జాతీయ స్థాయిలో రాణించి జిల్లాకు మంచిపేరు తీసుకురావాలి

**- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**నస్పూర్ కలెక్టరేట్, అక్టోబర్ 24, తెలంగాణ పత్రిక:** జిల్లా క్రీడాకారులు రాష్ట్ర జాతీయ స్థాయిలో రాణించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ చాంబర్‌లో జిల్లా యువజన క్రీడా అధికారి కె.రాజ్‌వీరుతో కలిసి ఖేలో ఇండియా కోచింగ్ సెంటర్ క్రీడాకారులకు క్రీడా పరికరాలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా క్రీడాకారులు రాష్ట్ర జాతీయ స్థాయి పోటీలలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి పతకాలు సాధించి మంచిర్యాల జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. ప్రభుత్వం క్రీడా రంగాన్ని ప్రోత్సహిస్తూ అనేక కార్యక్రమాలు చేపడుతుందని, ఇందులో భాగంగా ఖేలో ఇండియా నిధులు నుండి 2 లక్షల 36 వేల 948 రూపాయల విలువ గల



క్రీడా పరికరాలను కోచింగ్ సెంటర్‌కు అందించడం జరిగిందని తెలిపారు. ఈ క్రీడా పరికరాలను ఖేలో ఇండియా సెంటర్‌లో శిక్షణ పొందుతున్న క్రీడాకారులు సద్వినియోగం చేసుకొని క్రీడలలో నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోచ్ సిహెచ్. రాజేష్, బాక్సింగ్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు వరం సీఎంఆర్ఎఫ్

**తంగళ్ళపల్లి తెలంగాణ పత్రిక అక్టోబర్ 24** తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల, చిన్న లింగపూర్ గ్రామాల్లో గురువారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షలు జలగం ప్రవీణ్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా సంక్షేమం కోసం అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ నిరుపేదలకు అండగా ప్రత్యేకంగా భరోసాగా సీఎం రిలీఫ్ ఫండ్ నిలుస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తుందన్నారు. తమ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేరుస్తుందని రాష్ట్రంలో అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు తీసుకొచ్చిందని ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను దశలవారీగా తీరుస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చిందంటే తప్పకుండా నెరవేరుస్తుందని అలాగే రైతుల పక్షాన కాంగ్రెస్ ఎప్పుడు అండగా ఉంటుందని మాట ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అర్హులైన రైతులందరికీ రుణమాఫీ,రైతుబంధు వర్తిస్తుందని ఈ విషయంలో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా చాలామంది



పేదలకు ప్రజలకు న్యాయమైన వైద్యం అందుతుందని ఈ సందర్భంగా తెలియజేస్తూ ప్రభుత్వం ఏర్పడిన 10 నెలలు అయిందని ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను తప్పకుండా నెరవేరుస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయమార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్,డైరెక్టర్లు గ్రామ శాఖ అధ్యక్షులు మండల కమిటీ నాయకులు సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అన్న పై తమ్ముడు కర్రతో దాడి

**తలకు తీవ్ర గాయం కుటుంబ కలహాలు కారణం**

**నర్సంపేట అక్టోబర్ 24( తెలంగాణ పత్రిక ప్రతినిధి )** నర్సంపేట మండలంలోని ఇటుకాలపల్లి గ్రామానికి చెందిన బుర్ర వెంకటేశ్వర్లు,శ్యామ్ సుందర్ అన్నదమ్ములు. వీరి ఇరువురి మధ్య గత కొన్ని సంవత్సరాలుగా గొడవలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో గురువారం ఉదయం పెన్షన్ డబ్బుల కోసం ద్విచక్ర వాహనంపై వెళ్తున్న వెంకటేశ్వర్లను అతని ఇంటి దగ్గరలో తమ్ముడు అడ్డుకున్నారు. కర్రతో తలపై దాడి చేశాడు. ఈ ఘటనలో వెంకటేశ్వర్లు తలపై తీవ్ర గాయం అయింది. స్పందించిన స్థానికులు హుటాహుటిన వెంకటేశ్వర్లును ఆటోలో నర్సంపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. తీవ్ర గాయాలపాలైన వెంకటేశ్వర్లును ప్రాథమిక చికిత్స అందించి వరంగల్ లోని ఎంజీఎం ఆస్పత్రికి రిఫర్ చేశారు. ప్రస్తుతం బాధితుడు హన్మకొండలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. పరిస్థితి సీరియస్ గా ఉన్నట్లు సమాచారం. బాధితుడి కుమారుడు శ్రవణ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై అరుణ్ తెలిపారు.

# లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ గా మంగీలాల్ నాయక్ నియామకం





**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి అక్టోబర్ 24 (తెలంగాణ పత్రిక)**హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో లంబాడీ హక్కుల పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఏర్పాటు చేయడం జరిగింది లంబాడి హక్కుల పోరాట సమితి జాతీయ వ్యవస్థపాక అధ్యక్షులు బెల్లయ్య నాయక్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మడావత్ రాంబాల్ నాయక్ చేతుల మీదుగా లంబాడి హక్కుల పోరాట సమితి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కన్వీనర్ గా చుంచుపల్లి తండాకు చెందిన భూక్య మంగలాల్ నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ సందర్భంగా భూక్యా మంగిలాల్ నాయక్ మాట్లాడుతూ అర్హులైన గిరిజనులందరికి పోడు పట్టాలు పంపిణీ చెయ్యాలి గిరిజన హక్కుల సాధన కోసం కృషి చేస్తానని అన్నారు లంబాడి హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ తేజావత్ బెల్లయ్య నాయక్ జాతీయ ప్రధాన కార్యదర్శి గుగులోత్ హరినాయక్ కోటియ్య నాయక్ జాతీయ ప్రధాన కార్యదర్శి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాంబాల్ నాయక్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సక్రు నాయక్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశోక్ నాయక్ కీ కృతజ్ఞతలు తెలిపారు

# సమాచార హక్కు చట్టం బోర్డు ఏర్పాటు చేయాలి

**కౌన్సిల్ ఫర్ సిటిజన్ సభ్యులు**

కామారెడ్డి జిల్లా అక్టోబర్ 24. తెలంగాణ పత్రిక ప్రతినిధికౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టం 2005 (19 వ ఆవిర్భావ) దినోత్సవము సందర్భముగా కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గురువారము నాడు సమాచార హక్కు చట్టం బోర్డులు ప్రతి ప్రభుత్వ కార్యాలయాలలో నెలకోల్పాలని సీసీఆర్ కామారెడ్డి జిల్లా సభ్యులు అడిషనల్ కలెక్టర్ కి మరియు పోలీసు ప్రధాన కార్యాలయంలో ప్రతి పోలీస్ స్టేషన్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అడ్వకేట్ ముత్యాల అశోక్ కుమార్ మాట్లాడుతూ సమాజంలో అవినీతిపరులకు కఠిన శిక్షలు పడాలని పేర్కొన్నారు. కార్యక్రమం అనంతరము సీసీఆర్



నూతన సభ్యులకు జాయినింగ్ లెటర్లు అందించారు. ఈ కార్యక్రమంలో కరీముద్దీన్, శ్రావణ్ కుమార్, సయ్యద్ మేహరాజ్, ముజీబ్, యూసుఫ్, భాస్కర్, మునీర్ మలోత్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్(టి పి టి ఎఫ్) డిమాండ్స్

మేడిపల్లి, భీమారం. అక్టోబర్ 24 (తెలంగాణ పత్రిక) : మేడిపల్లి మండలంలోని పోరుమల్ల, కట్లకుంట, మేడిపల్లి, కొండాపూర్, దమ్మన్నపేట, కల్వకోట పాఠశాలలను టి పి టి ఎఫ్ ఆధ్వర్యంలో సందర్శించి, సమస్యలను సేకరించడంతోపాటు సభ్యత్వ నమోదు చేశారు. ఈ సందర్భంగా టి పి టి ఎఫ్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు బోగ రమేష్ మాట్లాడుతూ, ప్రాథమిక పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించటానికి ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుని నియమించాలని, పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, అభివృద్ధి పనుల కొరకు బడ్జెట్లో కనీసం 15% నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు లేని ఎస్జీటీ ఉపాధ్యాయులకు ఓటు హక్కు కల్పించాలని ఉద్యోగ, ఉపాధ్యాయ చరిత్రలో ఇప్పటివరకు ఐదు డిఏలు పెండింగ్ లో ఉన్న సందర్భం లేదని, ఐదు డిఏలను వెంటనే మంజూరు చేయాలని,



వీటితోపాటు నెలల తరబడి పెండింగ్లో ఉంటున్న జిపిఎఫ్, టిఎస్జిఎల్ఐ, మెడికల్ రీయంబర్స్మెంట్ తదితర బిల్లులన్నింటిని క్రమమైన పద్ధతిలో జాప్యం లేకుండా మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఇట్టి కార్యక్రమంలో టి పి టి ఎఫ్ నాయకులు గండి రాజయ్య, తిరుకోవెల నారాయణ, జిడిగి మనోహర్, చిలుక రవీందర్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఏటూరు నాగారం మండల కేంద్రము లో కొమురం భీమ్ విగ్రహాన్ని ఆవిష్కరించిన

**రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క**

**తెలంగాణ పత్రిక అక్టోబర్ 24,(ములుగు జిల్లాప్రతినిధి)** ఏటూరు నాగారం మండల



కేంద్రంలో ఆదివాసీ తుడుం దెబ్బ ఆధ్వర్యములో వై జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన ఆదివాసీ ల ఆత్మ గౌరవ ప్రతీక కొముురం భీమ్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్కఈ సందర్భంగా మాట్లాడుతూ ఆదివాసీలకు ఆత్మగౌరవం, అస్తిత్వాన్ని కల్పించిన పోరాట యోధుడు కొముురం భీం అని మంత్రి సీతక్క అన్నారు. కొముురం భీం లేక పోతే మన ఉనికి ఉండేది కాదన్నారు. కొముురం భీం పోరాటంతో నేహక్కులుసా ధించబడ్డాయన్నారు. ఆయన పోరాట స్ఫూర్తితోనే సాగిన ఉద్యమం వల్ల తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని చెప్పారునిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా



గొరిల్లా పోరాటం చేసిన గొప్ప యోధుడు కొమరం భీమ్ అని అడవిని జీవనోపాధిగా చేసుకొన్న కొమరం భీమ్ నిజాంలను ఎదురించాడని తెలిపారు. నిజాం సైనికులకు వ్యతిరేకంగా ఆయుధాలతో పోరాటం చేశాడన్నారు. పశువుల కాపర్లపై విధించిన సుంకానికి వ్యతిరేకంగాఉద్యమించాడని..జంగల్ జామీన్(భూవి ం,అడవి,నీరు మాదే) అనే నినాదంతో ఉద్యమించి వీరమరణం పొందాడని కొనియాడారు. కొమరం భీమ్ ఆదివాసీ ఆత్మగౌరవ ప్రతీక అని మంత్రి సీతక్క అన్నారు ఐటీడీఏ ను బలోపేతం చేస్తామని త్వరలోనే పలక మండలి సమావేశం నిర్వహిస్తామని మంత్రి సీతక్క అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే లతో పాటు మాజీ ప్రజా ప్రతినిధులు మరియు తుడుం దెబ్బ రాష్ట్ర జిల్లా మండల నాయకులు మరియు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,